మన సమగ్ర
ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

రాజన్న సిరిసిల్ల	ఆదివారం	08.11.2026	సంపుటి : 01	సంచిక : 309	పేజీలు : 12	వెల : 2/-
RAJANNA SIRICILLA	SUNDAY	08.11.2026	Volume : 01	Issue :309	Pages : 12	Cost : 2/-

Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
(కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత)
Ph: 9440032006



పాఠకులకు ప్రకటనకర్తలు
శ్రేయోభిలాషులకు
దీపావళి
శుభాకాంక్షలు
పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయం
సెలవు కావున సోమవారం పత్రిక వెలబడదు.
తిరిగి పునర్ దర్శనం మంగళవారం

పాలమూరు అభివృద్ధికి అడ్డుపడింది కేసీఆర్ పాలనే!



● జైలు భయంతోనే కాళేశ్వరంపై సీబీఐ విచారణలో జాప్యం ● అందుకే మోడీ ముందు కేసీఆర్ మోకరిల్లారు ● హైదరాబాద్ నుంచి లగచర్లకు బారులు తీరేలా తీర్చిదిద్దుతా ● విద్య, వైద్యం, ఉపాధి కోసం కొడంగల్ బాట పట్టాలి: కొడంగల్ పర్యటనలో సీఎం రేవంత్‌రెడ్డి ● హకీంపేటలో మంత్రులతో కలిసి రైతు మేళా ప్రారంభం

రంగారెడ్డి,నవంబర్ 7 : ప్రాణహితచేవెళ్ల సాగునీటి ప్రాజెక్టుకు నాటి కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా కల్పిస్తామని చెప్పినా, కేసీఆర్ తన నియంతృత్వ ధోరణితో ప్రాజెక్టు పేరు, ఊరు మార్చి కాళేశ్వరం నిర్మించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కమీషన్ల కోసం కక్కుర్తి పడ్డారని, పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఆ ప్రాజెక్టు నుంచి చుక్కనీరు కూడా అందించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగకుండా కేసీఆర్ ఢిల్లీలో ప్రధాని మోడీ ముందు మోకరిల్లి జాప్యం చేయిస్తున్నారని ఆరోపించారు. మేడిగడ్డ పేరెత్తితే మామ, అల్లుడికి వణుకు పుడుతోందని వ్యాఖ్యానించారు. మిగతా2లో...

కొడంగల్ ఎత్తిపోతల టెండర్లలో భారీ దోపిడీ!

● మంత్రి పొంగులేటి కంపెనీకి అనుచిత లబ్ధి చేకూర్చేలా టెండర్ల ప్రక్రియ
● రూ.1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెరిగిన ప్రాజెక్టు వ్యయం
● చుక్కనీరు అందకముందే ఐదు రెట్లు పెరిగిన అంచనా వ్యయం: కేటీఆర్



హైదరాబాద్,నవంబర్ 7 : కొడంగల్‌నారాయణపేటమక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి చెందిన కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. ఈ వ్యవహారంపై ఆయన శనివారం సామాజిక మాధ్యమం వేదికగా స్పందించారు. కొడంగల్‌నారాయణపేటమక్తల్ ఎత్తిపోతల పథకానికి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం టెండర్లు పిలవగా, మంత్రి పొంగులేటికి చెందిన సొంత కంపెనీ కూడా వాటిలో పాల్గొన్నదని ఆరోపించారు. నామమాత్రపు కంపెనీలతో టెండర్ల ప్రక్రియటెండర్లలో పాల్గొన్న మిగతా కంపెనీలన్నీ కేవలం కాగితాలపైనే ఉన్న నామమాత్రపు సంస్థలుగా ఉన్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. చివరకు ఒక్క కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి విజయం మిగతా2లో...

బీజేపీ విధానాలతో దేశానికి తీవ్ర నష్టం

ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలు బలహీనపడ్డాయి
'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకంపై సోనియాగాంధీ ఇంటర్వ్యూ



న్యూఢిల్లీ,నవంబర్ 7 : బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాలన వల్ల దేశ సామాజిక స్వరూపం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ వ్యవస్థలకు తీవ్ర నష్టం జరిగిందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ అన్నారు. తన జీవిత కథ ఆధారంగా రాసిన 'బిలాంగింగ్: ఏ జర్నీ ఆఫ్ లవ్' పుస్తకం సందర్భంగా 'ది హిందూ'కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలను వెల్లడించారు. గత 12 ఏళ్లలో మిగతా2లో...

నేడు, రేపు కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తరు వర్షాలు

పలు జిల్లాల్లో ఉరుములు,
మెరుపులతో కూడిన వర్ష సూచన





4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు

నేడు కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి
చేతుల మీదుగా పంపిణీ ప్రారంభం



హైదరాబాద్,నవంబర్ 7 : దీపావళి పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మరో 4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు మంజూరు చేయనుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్కతో కలిసి ఆదివారం కొడంగల్‌లో నూతన పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిక చేసిన లబ్ధిదారులకు సీఎం స్వయంగా మిగతా2లో...

దేశ ప్రజలకు ప్రధాని మోదీ దీపావళి శుభాకాంక్షలు

సైనికులతో కలిసి పండుగ జరుపుకుంటా...



తెలుగు రాష్ట్రాల ప్రజలకు సీఎంల దీపావళి శుభాకాంక్షలు

- ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి: చంద్రబాబు, రేవంత్‌రెడ్డి



దీపావళి పండుగపై ధరల భారం!

నెయ్యి, వెన్న నుంచి డ్రైఫ్రూట్స్ వరకు
భారీగా పెరిగిన ధరలు
70 శాతం వరకు పెరిగిన పిస్తా ధరలు.. 15 శాతం
పెరిగిన మిఠాయిల తయారీ వ్యయం



సిద్దిపేట అభివృద్ధి పనులపై హరీశ్‌రావు నిలదీత

- వెటర్నరీ కళాశాల తరలింపుపై ఆగ్రహం..
నిలిచిపోయిన ప్రాజెక్టులపై ప్రభుత్వానికి ప్రశ్నలు



సిద్దిపేట,నవంబర్ 7 : సిద్దిపేట జిల్లాలో గత ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. శేఖర్‌రావుపేటలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన అనంతరం ప్రభుత్వ తీరుపై ప్రశ్నలు సంధించారు. కొడంగల్‌లో అభివృద్ధి పనులపై ప్రస్తావనగత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొడంగల్‌లో రెండు 50 పడకల ఆస్పత్రులు, ఫైర్‌స్టేషన్, తండాలకు మిగతా2లో...

పాలమూరు అభివృద్ధికి అడ్డుపడింది కేసీఆర్ పాలనే!

(మొదటి పేజీ తరువాయి)

వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం హకీంపేటలో శనివారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు మేళాలో సీఎం రేవంత్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, శ్రీహరితో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణ వస్తే పాలమూరు అభివృద్ధి చెందుతుందని ఆశించి 2009లో కేసీఆర్‌ను ఈ ప్రాంతం నుంచి పార్లమెంట్‌కు పంపించారని గుర్తుచేశారు. కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, మక్తల్‌కొడంగల్‌నారాయణపేట ఎత్తిపోతల ప్రాజెక్టులు పూర్తవుతాయని ప్రజలు ఆశించారని తెలిపారు. కానీ కేసీఆర్ పదేండ్ల పాలనలో పాలమూరు జిల్లాలో ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని విమర్శించారు. ఈ ప్రాంతానికి రైల్వే లైన్, సిమెంట్ ఫ్యాక్టరీలు, సాగు, తాగునీటి సౌకర్యాలను కూడా కల్పించలేదన్నారు. తమ ప్రభుత్వంలో మక్తల్‌నారాయణపేట ఎత్తిపోతల పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు.గతంలో రైతులకు ఎకరానికి రూ.2 లక్షల పరిహారం కూడా ఇవ్వలేదని, మంత్రి శ్రీహరి రైతులకు ఎకరానికి రూ.20 లక్షల పరిహారం ఇప్పించారని పేర్కొన్నారు. కొడంగల్‌ను విద్య, పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, హైదరాబాద్ విమానాశ్రయం నుంచి లగచర్ల ఇండస్ట్రియల్ పార్క్ వరకు అభివృద్ధి విస్తరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. తాండూరు కంది పప్పును ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసేలా ప్రాంతాన్ని అభివృద్ధి చేసి స్థానిక రైతుల పిల్లలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లే ప్రస్తుతం కరువు పరిస్థితుల్లో రైతులకు సాగునీరు అందించలేకపోతున్నామని సీఎం అన్నారు. మేడిగడ్డ కూలిపోవడానికి గత ప్రభుత్వ పెద్దల కమీషన్ల కక్కుర్తే కారణమని ఆరోపించారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా ప్రస్తుతం లక్షలాది ఎకరాలకు నీరందుతోందని తెలిపారు. ఎల్‌నినో, గోదావరి, కాళేశ్వరం జలాలపై చర్చించేందుకు రెండు రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని స్పీకర్‌ను కోరినట్లు చెప్పారు. కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల వ్యవహారాలపై వాస్తవాలు వెల్లడిస్తామని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఆరుతడి పంటలు సాగు చేయాలని సూచించారు. ఎల్‌నినో కరువును అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సంక్రాంతి తర్వాత ప్రజాబలం కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామానికి వచ్చి ప్రజలను కలుస్తానని సీఎం తెలిపారు.

కొడంగల్ ఎత్తిపోతల టెండర్లలో భారీ దోపిడీ!

(మొదటి పేజీ తరువాయి)

సాధించేలా ఈ వ్యవహారం సాగిందని విమర్శించారు. టెండర్ల ప్రక్రియలో పారదర్శకతకు తావులేకుండా, తమకు అనుకూలమైన కంపెనీలకే పనులు దక్కేలా వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.**ఐదేళ్లలో కాదు.. ఐదు రెట్లు పెరిగిన అంచనా వ్యయం** ఈ ఎత్తిపోతల పథకం అంచనా వ్యయం భారీగా పెరగడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని తెలిపారు. అంటే దాదాపు ఐదు రెట్లు పెరిగిందని పేర్కొన్నారు. ఇంత భారీగా ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నప్పటికీ ఇప్పటివరకు ప్రాజెక్టు ద్వారా ఒక్క చుక్క నీరు కూడా అందలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆరోపించారు. **తాగునీటి కోసం ప్రజల అవస్థలు** తెలంగాణలో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొందని కేటీఆర్ అన్నారు. ఒకవైపు ప్రజలు కనీస అవసరాల కోసం ఇబ్బందులు పడుతుంటే, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రజల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రాజెక్టుల అంచనా వ్యయాలను పెంచి, కాంట్రాక్టుల ద్వారా లబ్ధి పొందేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. **రాహుల్‌గాంధీ స్పందించాలి** కొడంగల్ ఎత్తిపోతల పథకం టెండర్ల వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో జరుగుతున్న ఈ వ్యవహారాన్ని వివరిం చేందుకు క్రోనీ క్యాపిటలిజం, బహిరంగ దోపిడీ, క్లెప్టోక్రసీ వంటి పదాలు కూడా సరిపోవడం లేదని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ఇలాంటి దోపిడీకి సరిపో యే కొత్త పదాన్ని రాహుల్ గాంధీ సూచించాలని ఎద్దేవా చేశారు. ప్రాజెక్టుల పేరుతో ప్రజాధనాన్ని ఖర్చు చేస్తూ, టెండర్లలోనూ అనుకూలమైన సంస్థలకే లబ్ధి చేకూర్చే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు.

తెలుగు రాష్ట్రాల ప్రజలకు సీఎంల దీపావళి శుభాకాంక్షలు

అమరావతి, హైదరాబాద్,నవంబర్ 7 :

తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ ప్రతి ఇంటా సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆకాంక్షించారు. **ప్రతి దీపం సమాజానికి వెలుగునివ్వాలి: చంద్రబాబు** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని చంద్రబాబు పేర్కొ న్నారు. ప్రతి కుటుంబంలో సుఖశాంతులు వెల్లివిరి యాలని, ప్రజల జీవితాల్లో కొత్త ఆశలు చిగురించాలని ఆకాంక్షించారు. మనం వెలిగించే ప్రతి దీపం ఇంటికే కాకుండా సమాజానికీ వెలుగునివ్వాలని, ఇతరుల జీవితాల్లో సంతోషం నింపడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఐకమత్యం, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని కోరారు.**ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు: రేవంత్‌రెడ్డి** దీపావళి వెలుగులు ప్రతి ఇంటా ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నింపాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షించారు. ప్రజాప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం, రాష్ట్ర సమగ్రాభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు. చెడుపై మంచి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. పర్యావరణానికి హాని కలగకుండా, ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలతో పండుగ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు.**పవన్ కల్యాణ్, కేసీఆర్ శుభాకాంక్షలు** ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ప్రజలకు దీపావళి శు భాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరికీ ఆయురారో గ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. బాణాసంచా కాల్చే సమయంలో జాగ్రత్తలు పాటిస్తూ పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు.

దీపావళి పండుగపై ధరల భారం!

న్యూఢిల్లీ,నవంబర్ 7 : ఈ ఏడాది దీపావళి పండుగ సంబరాలు సామాన్యుల జేబులకు చిల్లులు పెట్టనున్నాయి. పండుగ మిఠాయిల తయారీకి అవసరమైన నెయ్యి, వెన్న, పాల ఉత్పత్తులతో పాటు డ్రైఫ్రూట్స్ ధరలు భారీగా పెరిగాయి. గత దీపావళితో పోలిస్తే కొన్ని రకాల పిస్తా ధరలు ఏకంగా 70 శాతం వరకు పెరిగాయి. మిఠాయిలు, బహుమతి ప్యాకెట్ల తయారీ వ్యయాలు కనీసం 15 శాతం పెరగడంతో పండుగ ఖర్చులు మరింత భారంగా మారాయి.**పాల ఉత్పత్తుల ధరల పెంపు** పండుగ సమయంలో డిమాండ్ పెరగడం, సరఫరా పరిమితుల కారణంగా అమూల్, నందిని, ఆవిన్ వంటి డెయిరీ సంస్థలు పలు ఉత్పత్తుల ధరలను పెంచాయి. అమూల్ కిలో నెయ్యి ధర రూ.630 నుంచి రూ.680కి చేరింది. 500 గ్రాముల నెయ్యి ప్యాక్ ధర రూ.325 నుంచి రూ.345కి పెరిగింది. 100 గ్రాముల వెన్న ప్యాక్ రూ.63 నుంచి రూ.66కు, 500 గ్రాముల ప్యాక్ రూ.310 నుంచి రూ.325కు చేరింది. ఆన్‌లైన్ మార్కెట్‌లో లీటరు నెయ్యి ధర రూ.700 నుంచి రూ.740 వరకు పలుకుతోంది.**ఆకాశాన్నంటుతున్న డ్రైఫ్రూట్స్ ధరలు** డ్రైఫ్రూట్స్ ధరలు కూడా సామాన్యులకు భారంగా మారాయి. గత దీపావళితో పోలిస్తే పిస్తా ధరలు 60 నుంచి 70 శాతం, బాదం ధరలు 20 నుంచి 40 శాతం పెరిగాయి. మిఠాయిల తయారీలో ఉపయోగించే పెషావరి పిస్తా కిలో ధర రూ.4,000కు చేరింది. పొట్టు తీయని పిస్తా హోల్‌సేల్ ధర ఏడాదిలో 74 శాతం పెరిగి కిలో రూ.1,650కు చేరింది. జీడిపప్పు ధరలు 5 నుంచి 8 శాతం, కిస్‌మిస్ 2 నుంచి 5 శాతం, ఖర్జూరం 5 నుంచి 10 శాతం, అంజీర్ 5 నుంచి 15 శాతం పెరిగాయి. అమెరికాఇరాన్ ఘర్షణల కారణంగా ఇరాన్, ఆఫ్ఘనిస్థాన్ నుంచి దిగుమతులకు ఎదురవుతున్న సరఫరా సమస్యలు ధరల పెరుగుదలకు కారణమని దిగుమతిదారులు చెబుతున్నారు. **కార్పొరేట్ బహుమతుల బడ్జెట్‌కు కోత** ముడిసరుకులు, ప్యాకేజింగ్ ఖర్చులు పెరగడంతో మిఠాయిలు, ప్రీమియం గిఫ్ట్ హ్యాంపర్ల ధరలు కనీసం 15 శాతం పెరిగాయి. దీంతో పలు కంపెనీలు ఉద్యోగులు, ఖాతాదారులు, వ్యాపార భాగస్వాములకు ఇచ్చే దీపావళి కానుకల జాబితాను తగ్గిస్తున్నాయి. పెద్ద బహుమతి ప్యాకెట్లకు బదులుగా చిన్న ప్యాకెట్లను ఎంపిక చేసుకుంటున్నాయి.**పెరుగుతున్న ద్రవ్యోల్బణం** సెప్టెంబర్‌లో ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతానికి చేరగా, మొత్తం రిటైల్ ద్రవ్యోల్బణం 5.54 శాతానికి పెరిగింది. చక్కెర, మిఠాయిల ధరల ద్రవ్యోల్బణం ఆగస్టులో 10.9 శాతం ఉండగా, సెప్టెంబర్‌లో 13.8 శాతానికి చేరింది.
చక్కెర ధరల పెరుగుదల కూడా 24.3 శాతం నుంచి 29.8 శాతానికి ఎగబాకింది. ఈ పరిణామాలతో పండుగ కొనుగోళ్లు సామాన్య కుటుంబాల బడ్జెట్‌పై మరింత భారంగా మారనున్నాయి.

నదుల అనుసంధానంతోనే నల్లగొండ నీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం!

గోదావరి, కృష్ణా జలాలను అనుసంధానించాలి

డిండి ప్రాజెక్టుపై ప్రభుత్వ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదు: కల్వకుంట్ల కవిత

నల్లగొండ,నవంబర్ 7 జిల్లాలో దశాబ్దాలుగా కొనసాగుతున్న సాగునీటి, తాగునీటి సమస్యలతో పాటు ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలంటే గోదావరి, కృష్ణా నదుల అనుసంధానమే మార్గమని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. శనివారం డిండి



రిజర్వాయర్ వద్ద నిర్వహించిన ప్రజెంటేషన్‌లో ఆమె మాట్లాడారు. ఏదుల నుంచి డిండి ఎత్తిపోతల పథకానికి నీటిని తరలిస్తామన్న ప్రభుత్వ ప్రతిపాదన ఆచరణ సాధ్యం కాదని కవిత విమర్శించారు. ఈ నిర్ణయం వల్ల ఇప్పటికే ఉన్న పాలమూరురంగారెడ్డి, కల్వకుర్తి ఎత్తిపోతల పథకాలకూ ఇబ్బందులు ఎదురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. శ్రీశైలం నుంచి పాలమూరురంగారెడ్డి ప్రాజెక్టుకే అవసరమైన నీటిని తీసుకురాలేని పరిస్థితుల్లో డిండికి ఎలా తరలిస్తారని ప్రశ్నించారు. గోదావరి జలాలను వినియో గించుకునేలా కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా ఉన్న బస్వాపూర్ రిజర్వాయర్, అనుబంధ పనులను పూర్తి చేయాలని ఆమె సూచించారు. గత ప్రభుత్వ హయా ంలో సాగునీటి రంగంలో జరిగిన తప్పులకు తాను కూడా బాధ్యత వహిస్తానని అంగీకరించిన కవిత, ప్రస్తుత ప్రభుత్వం కూడా కీలక ప్రాజెక్టులను ముం దుకు తీసుకెళ్లడంలో విఫలమైందని విమర్శించా రు. కరువు పరిస్థితులతో నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.25 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

బీజేపీ విధానాలతో దేశానికి తీవ్ర నష్టం

(మొదటి పేజీ తరువాయి)

దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలు దెబ్బతిన్నాయని, ప్రభుత్వం మారిన తర్వాత కూడా వాటిని తిరిగి గాడిలో పెట్టేందుకు చాలా సమయం పడుతుందని అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు లభించడం లేదని, ఎన్నికల సంఘం, ప్రధాన మీడియాపై అధికార పార్టీ ప్రభావం ఉందని విమర్శించారు.తన రాజకీయ ప్రయాణం, రాజీవ్‌గాంధీ, ఇందిరాగాంధీల నుంచి నేర్చుకున్న విలువలు, 1975-77 అత్యవసర పరిస్థితి, 2004లో ప్రధానమంత్రి పదవిని తిరస్కరించడం వంటి అంశాలను ఇంటర్వ్యూలో ప్రస్తావించారు. ప్రజల్లో అసహనం పెరుగుతోందని, ప్రజాస్వామ్య విలువల పునరుద్ధరణపై తాను ఆశాభావంతో ఉన్నానని సోనియాగాంధీ పేర్కొన్నారు.

నేడు, రేపు కోస్తాంధ్ర, రాయలసీమలో మోస్తరు వర్షాలు

కోస్తాంధ్ర, నవంబర్ 7 :

రాయలసీమ ప్రాంతాల్లో నేడు, రేపు అక్కడక్కడా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 3040 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.అల్లూరి సీతారామరాజు, పోలవరం, అనకాపల్లి, కాకినాడ, కృష్ణా, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్ష సూచన ఉన్నట్లు విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

రష్యాతో ట్రంప్ రహస్య చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

ఉందని ట్రంప్ వెల్లడించారు. అయితే చర్చల వివరాలను మాత్రం బయటపెట్టలేదు.రష్యాతో సంబంధాలను మెరుగుపరుచుకోవడం ద్వారా చైనారష్యా బంధాన్ని బలహీనపరచడంతో పాటు ఇంధన రంగంలో ఆర్థిక ప్రయోజనాలు పొందాలని అమెరికా భావిస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. రష్యా నుంచి డీజిల్ దిగుమతులపై కూడా చర్చలు జరిగినట్లు కథనం పేర్కొంది.మరోవైపు, ఈ ఒప్పందం ఉక్రెయిన్ భద్రత, ప్రయోజనాలపై ఎలాంటి ప్రభావం చూపుతుందోనని అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ట్రంప్‌పుతిన్ ప్రతినిధుల చర్చలు అంతర్జాతీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్లు

(మొదటి పేజీ తరువాయి)

పింఛన్ల మంజూరు పత్రాలను అందజేయనున్నారు.**మూడు వర్గాలకు పింఛన్లు** కొత్తగా మంజూరు చేసిన పింఛన్లలో వితంతువులు, ఒంటరి మహిళలకు 3 లక్షలు, దివ్యాంగులకు లక్ష, కల్లుగీత, చేనేత కార్మికులకు 50 వేల పింఛన్లు కేటాయించారు. మొత్తం 4.50 లక్షల మంది అర్హులకు లబ్ధి చేకూరనుంది. **అన్ని జిల్లాల్లో పంపిణీ** కొడంగల్‌లో కార్యక్రమం ప్రారంభమైన అనంతరం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు పంపిణీ చేయనున్నారు. కొత్తగా పింఛన్లు మంజూరైన వారందరికీ నవంబర్ నెల నుంచే పింఛను మొత్తాన్ని అందించనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది.

దేశ ప్రజలకు ప్రధాని మోదీ దీపావళి శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,నవంబర్ 7 (పి.సి.డబ్ల్యూ న్యూస్):

దీపావళి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాలు సుఖసంతోషాలు, ప్రశాంతత, విజయాలతో వెలిగిపోవాలని ఆకాంక్షించారు. చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఎక్స్‌లో వీడియోను విడుదల చేశారు. గత కొన్నేళ్లుగా సైనికులతో కలిసి దీపావళి జరుపుకుంటున్న మోదీ.. ఈ ఏడాది కూడా ఆ సంప్రదాయాన్ని కొనసాగిస్తానని వెల్లడించారు.

సిద్దిపేట అభివృద్ధి పనులపై హరీశ్‌రావు నిలదీత

(మొదటి పేజీ తరువాయి)

రహదారులు, 24 గంటల విద్యుత్ సౌకర్యం కల్పించామని హరీశ్‌రావు తెలిపారు. చెరువుల అభివృద్ధితో పాటు ప్రతి మండలంలో గోదాములు నిర్మించామని పేర్కొన్నారు. అలాంటప్పుడు సిద్దిపేటలో చేపట్టిన అభివృద్ధి పనులను ఎందుకు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు.**నిలిచిపోయిన ప్రాజెక్టులపై ప్రశ్నలు** రంగనాయకసాగర్ కాలువల పనులు గతంలోనే 90 శాతం పూర్తయ్యాయని, మిగిలిన పనులను మూడేళ్లయినా పూర్తి చేయలేదని హరీశ్‌రావు ఆరోపించారు. వెయ్యి పడకల ఆస్పత్రి, నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులు కూడా నిలిచిపోయాయని విమర్శించారు. సిద్దిపేటకు మంజూరైన వెటర్నరీ కళాశాలను కొడంగల్‌కు తరలించడం వెనుక కారణమేంటని ప్రభుత్వాన్ని నిలదీశారు.**రైతులకు ఇచ్చిన హామీలేవీ?** మూడు పంటలకు రైతుబంధు ఇవ్వలేదని హరీశ్‌రావు ఆరోపించారు. గతంలో వ్యవసాయ బావుల వద్ద 24 గంటల విద్యుత్ సరఫరా ఉండేదని, ప్రస్తుతం 7 నుంచి 8 గంటలకే ఎందుకు పరిమితమవుతోందని ప్రశ్నించారు. విద్యుత్ అంతరాయాలతో రైతుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయని అన్నారు.మూడేళ్లుగా ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేశానని ముఖ్యమంత్రి చెబుతున్నారని, ఆ కష్టం ప్రజల కోసమా? కమీషన్ల కోసమా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు. సిద్దిపేటలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను వెంటనే పూర్తి చేయాలని, రైతుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం!

ఏడాదిన్నరలో 10,456 గ్రామాల్లో భూముల రీసర్వే పూర్తి

ప్రతి భూమికి పట్టాతో పాటు మ్యాప్.. ప్రత్యేక భూధార్ నంబర్: మంత్రి పొంగులేటి



హైదరాబాద్,నవంబర్ 7 : రాష్ట్రంలో భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి చట్టాన్ని తీసుకొచ్చామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో భూ దోపిడీ జరిగిందని ఆరోపించారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామలో ఎంపీడీవో కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన, నూతన తహసీల్దార్ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా భూముల సమగ్ర రీసర్వే చేపట్టేందుకు ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు. ఏడాదిన్నరలో 10,456 గ్రామాల్లో రీసర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. ప్రతి భూమికి పట్టాతోపాటు మ్యాప్ అందజేస్తామని, ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని తెలిపారు.దీంతో భూముల వివరాల్లో పారదర్శకత పెరిగి, భూ సమస్యల పరిష్కారానికి మార్గం సుగమమవుతుందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతికి పాల్పడటంతో పాటు రాష్ట్రంపై రూ.8.25 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని విమర్శించారు. గత ప్రభుత్వ అప్పులకు ప్రతినెలా రూ.6,500 కోట్లు చెల్లిస్తున్నామని మంత్రి తెలిపారు.

శ్రీపాద మార్గ ఫోర్ వే లైన్ భూసేకరణ.

మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంథని మండలం మల్లెపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామసభలో అంగుళూరుకు సంబంధించి శ్రీపాద మార్గం ఫోర్ వే లైన్ భూసేకరణ గురించి రైతులకు వివరించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్ ఎమ్మార్వో ఆర్ఐ జిపి ఓ సతీష్ భూ సర్వే రాజశేఖర్ ఉప సర్పంచ్ రాజమల్లు వార్డు సభ్యులు గువ్వల ప్రశాంత్ కొవ్వూరు శైలజ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

మఠంపల్లి మోడల్ స్కూల్‌లో హిందీ ఉపాధ్యాయుల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం.



హుజూర్‌నగర్ నవంబర్ 7 (ప్రజావాణి) సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గం మఠంపల్లి తెలంగాణ మోడల్ స్కూల్‌లో గంటల ప్రాతిపదికన పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ బి. శంకర్ నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. విభాగం: హిందీ ఉపాధ్యాయులు (6 నుండి 10వ తరగతి వరకు బోధించుటకు) దరఖాస్తు విధానం: ఆసక్తి మరియు అర్హత గల అభ్యర్థులు తమ బయోడేటా మరియు సంబంధిత ధృవపత్రాలతో నేరుగా పాఠశాల కార్యాలయంలో దరఖాస్తులను సమర్పించాలి. చివరి తేదీ: ఈ నెల 10వ తేదీ (మంగళవారం) సంప్రదించవలసిన నంబర్: మరిన్ని వివరాలకు 9704232375 నంబర్‌ను సంప్రదించగలరు. జారీ చేసిన వారు: బి. శంకర్ నాయక్,ప్రిన్సిపల్, తెలంగాణ మోడల్ స్కూల్,మఠంపల్లి.

ప్రజల గొంతుకగా నిలిచే సీనియర్ జర్నలిస్టు మునిపల్లి నరేష్ యాదవ్‌కు బండి రమేష్ దీపావళి శుభాకాంక్షలు!

- పాత్రికేయుల సేవలు ప్రశంసనీయం.. ప్రజాస్వామ్య పరిరక్షణలో మీడియా పాత్ర అమూల్యం



కూకట్‌పల్లి, నవంబర్ 7 (ప్రజావాణి):ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, ప్రజల గొంతుకగా నిలుస్తున్న సీనియర్ జర్నలిస్టు మునిపల్లి నరేష్ యాదవ్‌కు కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలకు తెలియజేస్తూ, ప్రజా సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్తున్న పాత్రికేయుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు మీడియా నాలుగో స్తంభమని, ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, నిష్పక్షపాతంగా వార్తలను ప్రజల్లోకి తీసుకెళ్లే సీనియర్ జర్నలిస్టుల కృషి అభినందనీయమన్నారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.సీనియర్ జర్నలిస్టు మునిపల్లి నరేష్ యాదవ్‌కు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేయడం పట్ల పాత్రికేయ వర్గాల్లో హర్షం వ్యక్తమవుతోంది. ప్రజల పక్షాన నిలుస్తూ సమాజానికి సేవలందిస్తున్న జర్నలిస్టులను రాజకీయ నాయకులు గుర్తించి గౌరవించడం ప్రజాస్వామ్య విలువలకు మరింత బలాన్నిస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

ఎంపీటీసీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే ప్రజా పాలనకు నిదర్శనం: మంత్రి సవిత

- కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు మరోసారి పట్టం కట్టారు
- ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి
- విజయం సాధించిన కూటమి అభ్యర్థులకు మంత్రి సవిత అభినందనలు





అనంత పురం బ్యూరో నవంబర్ 07 ప్రజా వాణి పెనుకొండ నియోజకవర్గ పరిధిలో ఎంపీటీసీ ఎన్నికల్లో విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థులందరూ ఎన్నికల రిటర్నింగ్ అధికారుల నుంచి విజయ ధ్రువీకరణ పత్రాలు అందుకున్న అనంతరం పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి సవితమ్మ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు కూడా పెద్ద సంఖ్యలో పార్టీ కార్యాలయానికి చేరుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు. విజయం సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంత్రి సవితమ్మ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజలు మరోసారి మద్దతు తెలిపారని అన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులే ఈ విజయాలకు ప్రధాన కారణమని పేర్కొన్నారు.ప్రజలు తెలుగుదేశం పార్టీపై, కూటమి ప్రభుత్వంపై ఉంచిన నమ్మకానికి ఈ ఎన్నికల ఫలితాలు నిదర్శనమని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కష్టపడి పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని అభిప్రాయపడ్డారు.ఎన్నికల్లో విజయం సాధించిన ఎంపీటీసీ అభ్యర్థులందరూ ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేయాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో ప్రజల మధ్య ఉంటూ కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి సవిత ఆకాంక్షించారు.

పాత నేరస్థులపై పోలీసుల ప్రత్యేక నిఘా..

- రాత్రివేళ ఆకస్మిక తనిఖీలు!
- జిల్లా వ్యాప్తంగా పాత నేరస్థుల ఇళ్ల వద్ద పోలీసుల తనిఖీలు.
- ప్రస్తుత కార్యకలాపాలు, కదలికలపై ఆరా.. కౌన్సెలింగ్.
- తిరిగి నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు: ఎస్పీ మహేష్ బి. గితే.





సిరిసిల్ల, ప్రజావాణి రాజన్న సిరిసిల్ల జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణే లక్ష్యంగా పాత నేరస్థులపై జిల్లా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రి వేళల్లో పాత నేరస్థుల నివాసాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో భాగంగా పాత నేరస్థులు ప్రస్తుతం ఎక్కడ నివసిస్తున్నారు,ఏం చేస్తున్నారు, వారి కార్యకలాపాలు ఎలా ఉన్నాయి, ఎవరెవరితో సంబంధాలు కలిగి ఉన్నారనే వివరాలను పోలీసులు సేకరించారు. తిరిగి నేరాలకు పాల్పడకుండా ముందస్తు చర్యల్లో భాగంగా వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ.. గతంలో నేరాలకు పాల్పడిన వ్యక్తుల కదలికలపై పోలీసుల నిఘా నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఎవరైనా తిరిగి నేరాలకు పాల్పడినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించినా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
జిల్లాలో నేరాల నియంత్రణకు నిరంతర పెట్రోలింగ్‌తో పాటు ఆకస్మిక తనిఖీలు చేపడుతున్నామని, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించేందుకు పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని ఎస్పీ స్పష్టం చేశారు.

ఎమ్మెల్యే అభివృద్ధికి ఆకర్షితులై పెద్దఎత్తున చేరికలు



ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నవంబర్ 07 (ప్రజావాణి న్యూస్): నియోజకవర్గం లోని యాచారం మండలం మాల్ గ్రామ సర్పంచ్, బెల్లి అశోక్, ఉపసర్పంచ్ కొండాపురం మల్లమ్మతో పాటు వివిధ పార్టీలకు చేరిన 50మంది కార్యకర్తలు హస్తం పార్టీలో చేరారు. గురువారం సాయంత్రం ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి గారు కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. మల్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, ప్రజలకు అందుతున్న సంక్షేమ ఫలాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని సర్పంచ్ అశోక్ తెలిపారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్న మల్‌రెడ్డి రంగారెడ్డి గారికి మద్దతుగా నిలవాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. మాల్ అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కలిసికట్టుగా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతీ కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ యాచారం మండల అధ్యక్షులు శ్రీశైలం, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ జడ్పీటీసీ మహిపాల్, నాయకులు పొలమోని రామకృష్ణ, పాశం జయప్రకాశ్, లిక్కి రాజారెడ్డి, మాజీ సర్పంచ్ పద్మాజహంగీర్, మురళి, గిరి, గాలయ్య, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

బెజ్జంకి మోడల్ స్కూల్‌ను ప్రక్షాళన చేయాలి

- వరుస ఘటనలపై బగ్గుమంటున్న విద్యార్థి సంఘాలు
- ఉన్నతస్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకులు బొమ్మిడి సాయి కృష్ణ



బెజ్జంకి, నవంబర్ 7 (ప్రజావాణి)సిద్ధిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని మోడల్ స్కూల్‌లో వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలపై విద్యార్థి సంఘాలుబగ్గుమంటున్నాయి. ఇటీవల పాఠశాలలో విద్యార్థినీలు గన్నేరు పువ్వులు తిన్న ఘటన అత్యంత బాధాకరమని ఎస్ఎఫ్ఐ సీనియర్ నాయకుడు బొమ్మిడి సాయి కృష్ణ అన్నారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సమగ్రంగా,ఉన్నతస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మోడల్ స్కూల్‌లో జరుగుతున్న వరుస ఘటనలకు సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని ఆరోపించారు.పాఠశాల సిబ్బంది మధ్య నెలకొన్న విభేదాలు, పరస్పర కక్ష సాధింపు చర్యలు విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని విమర్శించారు.పాఠశాలలో నెలకొన్న పరిస్థితులపై పూర్తిస్థాయి విచారణ జరిపి విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు.వరుస ఘటనలు జరుగుతున్నప్పటికీ తగిన చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు తక్షణమే జోక్యం చేసుకుని ప్రభుత్వ విద్యా వ్యవస్థపై ప్రజల్లో విశ్వాసం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ బెజ్జంకి మండల కమిటీ డిమాండ్ చేసింది.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌లో స్వామీజీ పర్యటనకు ఘన ఏర్పాట్లు

- మండప నిర్మాణానికి ప్రత్యేక పూజలు
- ఈ నెల 16న ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకు కార్యక్రమం
- స్వామీజీ రాకపై భక్తుల్లో ఉత్సాహం
- గడపగడపకు వెళ్లి ప్రచారం చేస్తున్న కమిటీ సభ్యులు



కాగజ్‌నగర్, (ప్రజావాణి): అనంత శ్రీ విభూషిత్ జగద్గురువు రామానందాచార్య శ్రీ నరేంద్రాచార్యజీ స్వామీజీ ఈ నెల 16వ తేదీ సోమవారం కాగజ్‌నగర్ పట్టణానికి విచ్చేయనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. పట్టణంలోని ఎస్పీఎం క్రీడామైదానంలో స్వామీజీ కార్యక్రమం నిర్వహించనుండగా, శనివారం మండప నిర్మాణ పనుల ప్రారంభానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్మాణ పనులను ప్రారంభించారు. స్వామీజీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు భక్తులకు దర్శనం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొననున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాకు స్వామీజీ ప్రత్యేకంగా విచ్చేస్తుండటంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యేలా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. స్వామీజీ పర్యటన విశేషాలను ప్రజలకు తెలియజేస్తూ పట్టణంతో పాటు పరిసర ప్రాంతాల్లో గడపగడపకు వెళ్లి ప్రచారం చేస్తున్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామీజీ ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరుతున్నారు.

పేదల వైద్యానికి భరోసా.. 130 కుటుంబాలకు రూ.31.59 లక్షల సీఎంఆర్ఎఫ్ ఆర్థిక సాయం అందజేత!

- ఆపదలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోంది -- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లి, నవంబర్ 7 (ప్రజావాణి)పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా మంజూరైన రూ.31,59,000 ఆర్థిక సహాయాన్ని 130 మంది బాధిత కుటుంబాలకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అందజేశారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో అత్యవసర వైద్య చికిత్సల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న అర్హులైన బాధిత కుటుంబాలకు మంజూరైన చెక్కులను తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాసరావు, ఉప్పలపాటి శ్రీకాంత్‌లతో కలిసి గాంధీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ.. 130 మంది బాధిత కుటుంబాలకు రూ.31.59 లక్షల ఆర్థిక సహాయం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరమని, ఆపద సమయంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సకు అవసరమైన ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఆర్థిక భరోసా కల్పిస్తోందన్నారు.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అర్హులైన వారికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా నిరంతరం కృషి చేస్తామని గాంధీ స్పష్టం చేశారు.వైద్య చికిత్సకు ఆర్థిక సహాయం అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్, కోనేరు ప్రసాద్, మరేళ్ల శ్రీనివాస్, పోతుల రాజేందర్, ఎండీ ఇబ్రహీం, యెల్లం నాయుడు, కావూరి అనిల్, మంజుల, లక్ష్మీ అఫ్రఖ్, సల్లావుద్దీన్, యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

గంగాపురిలో కోతుల బెడద నివారణకు మున్సిపాలిటీ ప్రత్యేక చర్యలు

- ప్రజల భద్రతే ప్రథమ ప్రాధాన్యత: 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు



మంథని నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 07, ప్రజావాణి:మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి ప్రాంతంలో కోతుల బెడద నివారణకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపట్టారు. కొంతకాలంగా కోతుల వల్ల స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని, ఎలుగుబంటి వేషధారణతో కోతులను తరిమే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల స్రవంతి రమేష్ బాబు పాల్గొన్నారు. కోతుల బెడద కారణంగా ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు ప్రమాదాలకు గురికాకుండా ప్రజల భద్రత కోసం ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్‌కు కౌన్సిలర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యలను గుర్తించి, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల భద్రతే తమ ప్రథమ ప్రాధాన్యతని స్పష్టం చేశారు.

దీపావళి టపాసుల విక్రయాల వద్ద భద్రతా చర్యలు తప్పనిసరి

- తాత్కాలిక లైసెన్సులు పొందిన వారే విక్రయాలు చేపట్టాలి.
- అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి.
- హుజూర్‌నగర్ ఎస్సై చలికంటి నరేష్..



హుజూర్‌నగర్ నవంబర్ 7 (ప్రజావాణి) దీపావళి పండుగను పురస్కరించుకుని పట్టణంలో టపాసుల విక్రయాలు నిర్వహించే వ్యాపారులు పోలీసుల సూచనలు, భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని హుజూర్‌నగర్ ఎస్సై చలికంటి నరేష్ సూచించారు. దీపావళి సందర్భంగా తాత్కాలిక అనుమతులు పొందిన విక్రయదారులు మాత్రమే టపాసుల స్టాళ్లను ఏర్పాటు చేసి విక్రయాలు చేపట్టాలని స్పష్టం చేశారు. అనుమతులు లేకుండా ఎవరూ టపాసుల విక్రయాలు నిర్వహించరాదని సూచించారు. టపాసుల విక్రయ కేంద్రాల వద్ద అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వ్యాపారులు మరింత అప్రమత్తంగా ఉండాలని ఎస్సై తెలిపారు. స్టాళ్ల వద్ద ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా టపాసుల విక్రయ కేంద్రాల పరిసరాల్లో అగ్నిప్రమాదాలకు కారణమయ్యే పరిస్థితులు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.దీపావళి పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో ప్రజలు టపాసుల కొనుగోలుకు వచ్చే అవకాశం ఉన్నందున విక్రయదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. స్టాళ్ల నిర్వహణలో భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. పండుగ వేళ చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

టపాసుల విక్రయదారులు తాత్కాలిక లైసెన్సులకు సంబంధించిన నిబంధనలను పాటిస్తూ వ్యాపారాలు నిర్వహించాలని ఎస్సై చలికంటి నరేష్ కోరారు. ఏదైనా అనుకోని ప్రమాదం సంభవించినా, అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, ఇందుకోసం 112, 100 నంబర్‌కు డయల్ చేయాలని సూచించారు.

ప్రజలు, వ్యాపారులు పోలీసుల సూచనలను పాటిస్తూ దీపావళి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు. పండుగ సంబరాల సమయంలో భద్రత విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయవద్దని ఆయన స్పష్టం చేశారు.

వెంకటేశ్వర మోటార్ బైక్ హబ్ ఆధ్వర్యంలో ఘనంగా లక్కీ డ్రా.. విజేతలకు బహుమతుల ప్రదానం



హసన్‌పర్తి, (మన ప్రజావాణి):దసరా, దీపావళి పండుగలను పురస్కరించుకొని వెంకటేశ్వర మోటార్ బైక్ హబ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. ఈ లక్కీ డ్రాలో ముగ్గురు విజేతలను ఎంపిక చేశారు.లక్కీ డ్రాలో మొదటి బహుమతిని ఎటూరునాగారానికి చెందిన కోర్నబెల్లి గణేష్ గెలుచుకోగా, రెండవ బహుమతిని హసన్‌పర్తికి చెందిన ఆరెపల్లి సృజన కైవసం చేసుకున్నారు. మూడవ బహుమతి బి. విజయకు దక్కింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొర్రె కిరణ్ కుమార్, మాజీ కార్పొరేటర్ శివకుమార్, 66వ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపిశెట్టి శ్రీధర్, పిట్టల కుమారస్వామి, కందుకూరి చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విజేతలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పండుగల సందర్భంగా వినియోగదారుల కోసం లక్కీ డ్రా నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

సున్నం చెరువు అభివృద్ధి పనులు వేగవంతం.. కబ్జాలకు చెక్ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం!

- వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, భద్రతతో సర్వాంగ సుందరంగా చెరువు అభివృద్ధి -- బండి రమేష్



కూకట్‌పల్లి, నవంబర్ 7 (ప్రజావాణి):కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని సున్నం చెరువు అభివృద్ధి పనులను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ శనివారం పరిశీలించారు. గాయత్రి నగర్ డివిజన్ అధ్యక్షుడు మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులను అడిగి పనుల పురోగతిని తెలుసుకున్నారు.

గతంలో చెరువులో సగానికి పైగా ఆక్రమణలు జరగడంతో పాటు నిర్మాణాలు చేపట్టారని, వాటిని తొలగించి చెరువు పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ పరిధిలోని చెరువుల పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ సున్నం చెరువును సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నట్లు పేర్కొన్నారు. పనులు పూర్తయిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా చెరువును ప్రజలకు అంకితం చేయనున్నట్లు వెల్లడించారు.ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ.. సున్నం చెరువు అభివృద్ధి ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాకింగ్ ట్రాక్, భద్రతా ఏర్పాట్లు, పచ్చదనం తదితర అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా చెరువుల ఆక్రమణలను తొలగించి వాటిని పునరుద్ధరించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటోందన్నారు. భవిష్యత్తులో హైదరాబాద్ చెరువులపై ఆక్రమణలకు తావులేకుండా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు.అదేవిధంగా గాయత్రి నగర్ నుంచి వంద అడుగుల రహదారికి అనుసంధాన రోడ్డు ఏర్పాటు చేయాలన్న స్థానికుల విజ్ఞప్తిని సానుకూలంగా స్పందించి, స్థానిక రహదారి అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పారెడ్డి, డివిజన్ అధ్యక్షులు వాజిద్ పాషా, క్రాంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల సత్యం, కనకయ్య, నరసింహ, రంగమోహన్, బర్మతలి, ప్రకాష్ ముదిరాజ్, నజీర్, లడ్డు, అద్వాని అనిల్, రమణ, రవి, పిడికిటి గోపాల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

మియాపూర్ అభివృద్ధికి రూ.11.59 కోట్ల నిధులు.. 15 కాలనీల్లో పనులకు శ్రీకారం!

- సీసీ రోడ్లు, వరద నీటి కాల్వలు, పార్కులు, స్మశాన వాటిక అభివృద్ధికి శంకుస్థాపన చేసిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



మియాపూర్, నవంబర్ 7 ప్రజావాణి):శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో మరో కీలక ముందడుగు పడింది. మియాపూర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా రూ.11 కోట్ల 59 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ శనివారం శంకుస్థాపన చేశారు. తాజా మాజీ కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్, రాగం నాగేందర్ యాదవ్‌లతో కలిసి ఆయన ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ కాలనీ, వీడియో కాలనీ, ప్రగతి ఎన్‌క్లేవ్, సత్యలక్ష్మి నగర్, అరబిందో కాలనీ, జయప్రకాష్ నారాయణ్ నగర్, అల్లూరి సీతారామరాజు నగర్, నాగార్జున, వీఎన్‌పీ, శ్రీదేవి ఎన్‌క్లేవ్, మేఘన ఎన్‌క్లేవ్, ప్రశాంత్ నగర్, కృష్ణసాయి ఎన్‌క్లేవ్, హెచ్‌ఎంటీ స్వర్ణపురి తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మోడల్ రోడ్లు, వరద నీటి కాల్వలు, పార్కుల అభివృద్ధి, స్మశాన వాటికలో మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులు వెచ్చించనున్నారు.

ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, కాలనీల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఎన్నో రోజులుగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న రహదారులు, డ్రైనేజీ, పార్కుల సమస్యలకు ఈ అభివృద్ధి పనులతో పరిష్కారం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడా రాజీపడకూడదని అధికారులకు సూచించారు. పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు.వరద నీటి కాల్వల నిర్మాణంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, వర్షపు నీరు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రవహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. పార్కులను ఆహ్లాదకరమైన వాతావరణంతో తీర్చిదిద్ది, వృద్ధులు విశ్రాంతి తీసుకునేందుకు, చిన్నారులు ఆటలాడుకునేందుకు అనువుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

అదేవిధంగా మక్తా మహబూబ్‌పేట్ గ్రామంలోని స్మశాన వాటికలో ప్రహరీ గోడ, దహన వాటిక, స్నానపు గదులు, విశ్రాంతి గదులు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందించడంతో పాటు అన్ని కాలనీల్లో మౌలిక వసతులను మెరుగుపరచడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు.

మంజూరైన అభివృద్ధి పనుల వివరాలు

ఎఫ్‌సీఐ, వీడియో కాలనీల్లో సీసీ రోడ్ల నిర్మాణం -- రూ.52 లక్షలు.ప్రగతి ఎన్‌క్లేవ్‌లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం -- రూ.63 లక్షలు.



సత్యలక్ష్మి నగర్‌లో రాజధర్బార్ నుంచి గుర్నాథం చెరువు వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణం -- రూ.63 లక్షలు.

బొల్లారం ప్రధాన రహదారి నుంచి అరబిందో కాలనీ మీదుగా గుర్నాథం చెరువు వరకు ఆర్‌సీసీ బాక్స్ డ్రైన్ -- రూ.1.62 కోట్లు.బొల్లారం ప్రధాన రహదారి నుంచి జయప్రకాష్ నారాయణ్ నగర్ మీదుగా విశ్వనాథ గార్డెన్ వరకు మోడల్ రోడ్డు -- రూ.1.66 కోట్లు.అల్లూరి సీతారామరాజు నగర్‌లో సీసీ రోడ్లు -- రూ.75 లక్షలు.నాగార్జున, వీఎన్‌పీ, శ్రీదేవి ఎన్‌క్లేవ్‌లలో సీసీ రోడ్లు -- రూ.1.28 కోట్లు.నాగార్జున, మేఘన ఎన్‌క్లేవ్‌లలో పార్కుల అభివృద్ధి, మక్తా మహబూబ్‌పేట్ స్మశాన వాటిక ప్రహరీ గోడ -- రూ.1.29 కోట్లు.

ప్రశాంత్ నగర్‌లో సీసీ రోడ్లు -- రూ.1.26 కోట్లు.

ప్రశాంత్ నగర్, ఎఫ్‌సీఐ కాలనీల్లో పార్కుల అభివృద్ధి -- రూ.80 లక్షలు.కృష్ణసాయి ఎన్‌క్లేవ్‌లో సీసీ రోడ్డు -- రూ.41 లక్షలు.

హెచ్‌ఎంటీ స్వర్ణపురి కాలనీలో 3, 7, 8, 10 రోడ్లలో సీసీ రోడ్ల నిర్మాణం -- రూ.71 లక్షలు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, మహిళలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖానాపూర్ గ్రామ అభివృద్ధి పనులపై అధికారుల పరిశీలన

- వీఓ భవన నిర్మాణానికి స్థల పరిశీలన
- ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి: ఎంపీడీవో



మంథని నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 7, ప్రజావాణి: ఖానాపూర్ గ్రామంలో ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీఓ, టీఏ, గ్రామపంచాయతీ కార్యదర్శి శనివారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య నూతనంగా మంజూరైన వీఓ భవన నిర్మాణం కోసం గ్రామపంచాయతీకి సంబంధించిన స్థలాన్ని ఎంపీడీవోకు చూపించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఎంపీడీవో పరిశీలించారు.గ్రామంలో వృథాగా పోతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటితో పాటు వృథా నీటిని భూగర్భ జలాల పెంపునకు వినియోగించుకోవాలని కోరారు.



అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్‌తో సమావేశమై గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ భాగస్వాములై సహకరించాలని ఎంపీడీవో కోరారు.

గ్రామ ప్రజల సహకారంతో ఖానాపూర్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యమని సర్పంచ్ సంగెం అరుణ గట్టయ్య తెలిపారు.

దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 108 దేవాలయాలకు పూజా సామాగ్రి పంపిణీ





అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్, నవంబర్ 07:కార్తీక మాసం సందర్భంగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని ఎస్సీ, ఎస్టీ గ్రామాల్లో ఉన్న దేవాలయాలకు పూజా సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.ట్రస్ట్ ఫౌండర్ ఊటుకూరి వెంకట్ ఆధ్వర్యంలో దాతల సహాయ సహకారాలతో రెండు తెలుగు రాష్ట్రాల్లో పూజలకు నోచుకోని హిందూ దేవాలయాలను గుర్తించి, మొత్తం 2,000 దేవాలయాలకు జిల్లాల వారీగా పూజా సామాగ్రిని అందజేయాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ట్రస్ట్ ఇన్‌చార్జ్ గిద్దా కొండయ్యకు 108 దేవాలయాలకు సరిపడా పూజా సామాగ్రిని అందజేశారు. దీనిలో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలంలో ఆయా దేవాలయాలకు ఈ సామాగ్రిని గిద్దా కొండయ్య పంపిణీ చేస్తున్నారు .ఈ పూజా సామాగ్రితో కార్తీక మాసం నెల రోజుల పాటు గ్రామాల్లోని దేవాలయాల్లో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని గిద్దా కొండయ్య తెలిపారు.ఈ సేవా కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు, ట్రస్ట్ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ం

అంబేడ్కర్ భవన్‌లో 5వ వర్షవాస వేడుకలు

- అంబేడ్కర్ భవన్‌లో బౌద్ధ సమాజ్ ఆధ్వర్యంలో వేడుకలు
- బౌద్ధ ధర్మ ప్రాముఖ్యతపై వివరించిన నాయకులు
- అంబేడ్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు
- అనంతరం బౌద్ధ భక్తులకు అన్నదానం



సిర్పూర్(టి): మండల కేంద్రంలోని అంబేడ్కర్ భవన్‌లో బౌద్ధ సమాజ్ సిర్పూర్(టి) మండల కమిటీ ఆధ్వర్యంలో 5వ వర్షవాస సమాప్తి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బౌద్ధ ధర్మ సంప్రదాయాల ప్రకారం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. బౌద్ధ ధర్మ ప్రాముఖ్యత, గౌతమ బుద్ధుడి బోధనలు, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను నాయకులు వివరించారు. సమాజంలో సమానత్వం, సోదరభావం, అహింస, విద్య, సామాజిక చైతన్యం పెంపొందించడంలో బౌద్ధ ధర్మం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం బౌద్ధ ధమ్మ భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బౌద్ధ శ్రామణేరులు, ఉపాసకులు, బౌద్ధ బాంధవులు, అంబేడ్కర్ అభిమానులు, సిర్పూర్(టి) నియోజకవర్గ బౌద్ధ సంఘం, అంబేడ్కర్ సంఘం నాయకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ సివిల్ సప్లై గోదాంలో తూనికల అక్రమాల ఆరోపణలు!

- రేషన్ బియ్యంలో కిలోల కోత.. బాధ్యత ఎవరిది
- 50 కిలోల రేషన్ బస్తాలో 43--45 కిలోలే వస్తున్నాయంటూ డీలర్ల ఆవేదన
- గోదాం ఇన్‌చార్జిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్



ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం నవంబర్ 07మిర్యాలగూడ: మిర్యాలగూడ సివిల్ సప్లై గోదాంలో రేషన్ బియ్యం తూనికల్లో అక్రమాలు జరుగుతున్నాయంటూ స్థానిక రేషన్ డీలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గోదాం నుంచి సరఫరా అవుతున్న 50 కిలోల బియ్యం బస్తాల్లో వాస్తవానికి 43 నుంచి 45 కిలోలు మాత్రమే ఉంటున్నాయని, తక్కువ బరువుతో బస్తాలు రావడం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని డీలర్లు ఆరోపిస్తున్నారు

ఈ వ్యవహారంపై గోదాం ఇన్‌చార్జి వెంకటేశ్వర్లును వివరణ కోరేందుకు జర్నలిస్టులు ప్రయత్నించగా, ఆయన సరైన సమాధానం ఇవ్వకుండా అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిపారు. అనంతరం డీఎంకు ఫోన్ చేసి సమాచారం అందించినప్పటికీ, సమస్యపై స్పష్టమైన వివరణ ఇవ్వలేదని జర్నలిస్టులు పేర్కొన్నారు.

50 కిలోలు ఉండాల్సిన బస్తాల్లో 43, 45 కిలోలు మాత్రమే ఎందుకు వస్తున్నాయి? తూనికల్లో వ్యత్యాసానికి కారణం ఏమిటి? ఈ లోటుకు బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి.

ఈ విషయంపై వివరణ కోరిన మీడియా ప్రతినిధులకు కూడా సమాధానం చెప్పకపోవడంపై పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ ఆరోపణలపై అధికారులు తక్షణమే స్పందించి, గోదాంలోని తూనిక యంత్రాలను పరిశీలించి, బియ్యం బస్తాలను అధికారుల సమక్షంలో తూకం వేయించాలని డీలర్లు కోరుతున్నారు.

ఇప్పటికైనా ఆర్డీవో, సంబంధిత సివిల్ సప్లై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలి. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు రేషన్ డీలర్లకు, ప్రజలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

రైతు భరోసా ఒక డ్రామా.. కాంగ్రెస్ సృష్టించిన కృత్రిమ కరువు!

● యాసంగి రైతు భరోసాపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి: గుగులోతు నీలా హేమ్లా నాయక్



గరిడేపల్లి, నవంబర్ 7 (ప్రజావాణి):తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో రైతు భరోసా పథకం ఒక డ్రామాగా మారిందని హుజూర్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, గిరిజన నాయకుడు గుగులోతు నీలా హేమ్లా నాయక్ తీవ్రంగా విమర్శించారు. యాసంగి పంటకు సంబంధించి రైతు భరోసా నిధులు ఇస్తారో లేదో ప్రభుత్వం తక్షణమే స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితుల నేపథ్యంలో రైతులకు అందించే సహాయంపై సమగ్ర ప్రకటన చేయాలని కోరారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ పాలనలో గర్వంగా బతికిన రైతన్న నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సహాయం కోసం ఎదురుచూసే దుస్థితికి చేరుకున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. నీటి కొరత, విద్యుత్ కోతల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పత్తి, వరి, మొక్కజొన్న, కందులు తదితర పంటలు ఎండిపోయాయని తెలిపారు.

పంటలు ఎండిపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, యాసంగి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేసి రైతులకు న్యాయం చేయాలని గుగులోతు నీలా హేమ్లా నాయక్ డిమాండ్ చేశారు.

మంథని కాంగ్రెస్‌లో ముదురుతున్న రాజకీయ వార్!

■ మంత్రి శ్రీధర్‌బాబును లక్ష్యంగా చేసుకుని పావులు కదుపుతున్నారా?

■ సొంతింటిలో చిచ్చు పెట్టి చలికాచుకోవడం రాజకీయ వివేకమేనా?

■ ప్రత్యర్థులతో చీకటి ఒప్పందాల వెనుక అసలు వ్యూహం ఏమిటి?

■ వారసత్వ రాజకీయాలకు ప్రజలే చెక్ పెట్టనున్నారా?



మంథని నియోజకవర్గ ప్రతినిధి, నవంబర్ 7, ప్రజావాణి:
మంథని కాంగ్రెస్‌లో అంతర్గత రాజకీయ పోరు రోజురోజుకూ కొత్త మలుపులు తిరుగుతోంది. అధికార పార్టీలోనే ఆధిపత్య పోరు తెరపైకి వస్తుండటంతో రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ సాగుతోంది. రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా వ్యవహరిస్తున్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును రాజకీయంగా ఇరుకున పెట్టేందుకు కొందరు నేతలు పావులు కదుపుతున్నారనే ప్రచారం స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది. సొంత పార్టీ నేతకు అండగా నిలవాల్సిన సమయంలో ప్రత్యర్థులతో చేతులు కలపడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు కాంగ్రెస్ శ్రేణుల్లో వ్యక్తమవుతున్నాయి.

అమాత్యుల మధ్య ఆధిపత్య పోరు.. మధ్యలో యువ ఎంపీ!

మంథని నియోజకవర్గంలో 1999లో అనూహ్య పరిణామాల మధ్య రాజకీయ అరంగేట్రం చేసిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి, రెండుసార్లు మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. వివాదాలకు దూరంగా ఉంటూ, పార్టీ శ్రేణులు, ప్రజలతో మమేకమవుతూ తనకంటూ ప్రత్యేక రాజకీయ గుర్తింపును సంపాదించుకున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వంలో కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరిస్తున్న ఆయన రాజకీయ ప్రస్థానాన్ని దెబ్బతీయాలనే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న ఆరోపణలు రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి.

మరోవైపు వారసత్వ రాజకీయాల ద్వారా తెరపైకి వచ్చిన నేతలు తమ రాజకీయ ఆధిపత్యాన్ని విస్తరించుకునే ప్రయత్నాల్లో భాగంగా మంత్రి శ్రీధర్‌బాబును లక్ష్యంగా చేసుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సొంత నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాల్సిన నేతలు, ఇతర నియోజకవర్గాల్లో రాజకీయ చిచ్చు రేపేందుకు ప్రయత్నించడం వివేకవంతమైన రాజకీయమా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

కాంగ్రెస్ కంచుకోటను కూల్చడం అంత సులభమా?

మంథని కాంగ్రెస్‌కు దశాబ్దాలుగా బలమైన రాజకీయ పునాది ఉంది. పార్టీని నమ్ముకుని ఏళ్ల తరబడి పనిచేసిన కార్యకర్తలు, నాయకుల అండతో శ్రీధర్‌బాబు తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. అలాంటి నేతను రాజకీయంగా బలహీనపరిచేందుకు కుట్రలు పన్నుతున్నారనే ప్రచారం పార్టీ శ్రేణుల్లో అసంతృప్తిని రగిలిస్తోంది.రాజకీయంగా పంతాలకు పోయి ప్రత్యర్థి నేతలతో రహస్య మంతనాలు జరిపితే తాత్కాలికంగా ప్రయోజనం కలిగినా, దీర్ఘకాలంలో సొంత రాజకీయ భవిష్యత్తుకే ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సొంతింటిలో చిచ్చు పెట్టి చలికాచుకోవాలనే ఆలోచన చివరకు ఇంటినే బూడిద చేసే ప్రమాదం ఉందనే హెచ్చరికలు వినిపిస్తున్నాయి.

ఎంపీ వ్యవహారశైలిపై కాంగ్రెస్‌లో అసంతృప్తి!

పార్లమెంటు ఎన్నికల్లో మంత్రి శ్రీధర్‌బాబు సహకారంతో యువ ఎంపీ విజయం సాధించారనే వాదనలు రాజకీయ వర్గాల్లో వినిపిస్తున్నాయి. అయితే, ఎన్నికల అనంతరం ఎంపీ వ్యవహారశైలి పార్టీ నేతల మధ్య విభేదాలకు కారణమవుతోందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.మంథని మండలంలోని ఓ పాఠశాలలో విద్యార్థులకు పాఠశాల బ్యాగుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులపై పార్టీ సస్పెన్షన్ చర్యలు తీసుకోవడం, అనంతరం మంత్రి శ్రీధర్‌బాబుకు బహిరంగ లేఖ రాయడం రాజకీయ వివాదానికి మరింత ఆజ్యం పోసినట్లు అయింది.

ఆ లేఖలో నియంతృత్వ ధోరణి, అణగారిన వర్గాలను అణచివేయడం వంటి తీవ్ర పదజాలాన్ని ఉపయోగించడం కాంగ్రెస్ వర్గాల్లో చర్చనీయాంశమైంది. పార్టీ అంతర్గత సమస్యలను బహిరంగ వేదికలపైకి తీసుకురావడం వల్ల పార్టీ ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం ఉందని సీనియర్ నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

సీనియర్లను కాదని.. రాజకీయ ఎదుగుదలకు గండికొట్టుకుంటున్నారా?



రాజకీయాల్లోకి కొత్తగా వచ్చిన నాయకులు సీనియర్ల అనుభవం, సలహాలు, సూచనలను తీసుకుంటూ ముందుకు సాగాల్సి ఉంటుంది. అయితే, రాజకీయ అరంగేట్రం చేసిన కొద్ది కాలంలోనే వివాదాలకు కేంద్రబిందువుగా మారడం, సొంత పార్టీ నాయకులతో విభేదాలు పెంచుకోవడం రాజకీయ ఎదుగుదలకు ప్రతిబంధకంగా మారుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.వారసత్వ రాజకీయాల అండతో పదవులు దక్కించుకోవడం ఒక ఎత్తయితే, ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకోవడం మరో ఎత్తు. ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల అమలు, పార్టీ శ్రేణులతో సమన్వయం వంటి అంశాలే నాయకుడి రాజకీయ భవిష్యత్తును నిర్ణయిస్తాయి. ఈ నేపథ్యంలో ఆధిపత్య పోరుకు ప్రాధాన్యం ఇవ్వడం ఎంతవరకు సమంజసమనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

అధిష్టానం జోక్యం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందా?

మంథని కాంగ్రెస్‌లో నెలకొన్న రాజకీయ పరిణామాలు రాష్ట్రస్థాయిలోనూ ప్రాధాన్యం సంతరించుకుంటున్నాయి. పార్టీకి బలమైన నాయకత్వాన్ని అందిస్తున్న శ్రీధర్‌బాబు వంటి నేతలను రాజకీయంగా బలహీనపరిచే ప్రయత్నాలు జరిగితే పార్టీకి నష్టం వాటిల్లే అవకాశం ఉందని కాంగ్రెస్ అభిమానులు భావిస్తున్నారు. అధికార పార్టీలోనే ఆధిపత్య పోరు కొనసాగితే ప్రతిపక్షాలకు రాజకీయంగా లబ్ధి చేకూరే పరిస్థితులు ఏర్పడవచ్చు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్టానం జోక్యం చేసుకుని అంతర్గత విభేదాలకు తెరదించి, పార్టీ ఐక్యతను కాపాడాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

మంథని కాంగ్రెస్‌లో సాగుతున్న ఈ రాజకీయ చదరంగంలో చివరకు పైచేయి ఎవరిది? మంత్రి శ్రీధర్‌బాబు తన రాజకీయ ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంటారా? లేక వారసత్వ రాజకీయాల కొత్త వ్యూహాలు మంథని రాజకీయ ముఖచిత్రాన్ని మార్చనున్నాయా? అన్నది వేచి చూడాల్సిందే.

మౌలానా ఆజాద్ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకం

● విద్యాభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం.. ప్రతి ఒక్కరూ విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలి: సర్పంచ్ కోనేరు భూమన్న



నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, సారంగాపూర్ నవంబర్ 7:-దేశ తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి ఉత్సవాలను శనివారం సారంగాపూర్ గ్రామంలోని అంబేద్కర్ చౌక్‌లో కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోనేరు భూమన్న ముఖ్య అతిథిగా పాల్గొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ కోనేరు భూమన్న మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ దేశ స్వాతంత్ర్య పోరాటంలోనే కాకుండా స్వతంత్ర భారతదేశ విద్యారంగ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా విద్యావ్యవస్థ పటిష్టతకు, ఉన్నత విద్య, సాంకేతిక విద్యాభివృద్ధికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్య ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమని విశ్వసించిన మహనీయుడు ఆజాద్ అని అన్నారు. మతం, కులం, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్య అందాలన్నది ఆయన ఆశయమని, ఆ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి సమాజానికి, దేశానికి సేవలందించాలని పిలుపునిచ్చారు. మహనీయుల జయంతి వేడుకలు కేవలం నివాళులకే పరిమితం కాకుండా వారి ఆశయాలను ఆచరణలో పెట్టినప్పుడే నిజమైన నివాళి అవుతుందని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కలాం గుణం ఎడ్యుకేషనల్ అండ్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

జానకినగర్ కాళికాదేవి ఆలయంలో వైభవంగా హోమాలు..



చిలుకూరు, నవంబర్ 7 (ప్రజావాణి): చిలుకూరు మండలం జానకినగర్ గ్రామంలోని శ్రీ కాళికాదేవి అమ్మవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా శనివారం ఆలయంలో ప్రత్యేక హోమ కార్యక్రమాన్ని అర్చకులు వజ్రాల సతీష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆలయ అర్చకులు దేవకృష్ణ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు బట్టు వెంకటేశ్వర్లు,బట్టు. శ్రీనివాస్,రమణ,రమేష్,కరంచంద్,రత్నావత్ తిరుమల్,డుంగ్రోతు లాలు, అభిషేక్,కేవల్ పంత్,సక్రు,గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ముందస్తు దీపావళి వేడుకలు





తంగళ్లపల్లి: శ్రీ సరస్వతి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఈరోజు ముందస్తు దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్ విద్యార్థులను ఉద్దేశించి దీపావళి పండుగ విశిష్టతను వివరించారు.దీపావళి అంటే దీపాల వరుస అని, ఇది హిందువుల ముఖ్యమైన పండుగ అని తెలిపారు. దీపావళి పండుగ సందర్భంగా ఇళ్లను శుభ్రం చేసి, మామిడి ఆకులు, పూలతో అలంకరించుకుంటారని పేర్కొన్నారు. శ్రీరాముడు రావణాసురుడిని సంహరించి లంక నుంచి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా అయోధ్య ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారని పురాణ చరిత్ర చెబుతోందన్నారు.చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని వివరించారు. ఈ పర్వదినాన లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థిస్తారని తెలిపారు.దీపావళి పండుగ ముఖ్య ఉద్దేశం చీకటిని పారద్రోలి వెలుగులను నింపడం, అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానాన్ని పెంపొందించుకోవడమని విద్యార్థులకు సూచించారు.పండుగ సందర్భంగా బాణసంచా కాల్చేటప్పుడు విద్యార్థులు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని, పెద్దల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్ సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్‌తో పాటు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం కల్పించాలి

● పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలతో ఉద్యోగ భద్రత కల్పించాలి

● డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మెకు జేఏసీ సమ్మె నోటీసు



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, నవంబర్ 7 ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించడంతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించి ఉద్యోగ భద్రత కల్పించాలని తెలంగాణ ఆశా వర్కర్స్ రాష్ట్ర యూనియన్ సమన్వయ సాధన కమిటీ బి ఆర్ టి యు సి ఐ టి యు -ఏ ఐ టి యు సి నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే డిసెంబర్ 15, 2026 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని హెచ్చరిస్తూ శనివారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)కు సమ్మె నోటీసు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 27,130 మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. వీరిలో ఎక్కువ మంది నిరుపేద, బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలేనని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సుమారు వెయ్యి మంది జనాభాకు, పట్టణ ప్రాంతాల్లో 2 వేల నుంచి 5 వేల మంది జనాభాకు వైద్య సేవలు అందిస్తున్నారని వివరించారు.

ముఖ్యంగా కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజలకు నిరంతర సేవలందించారని గుర్తుచేశారు. తల్లి, బిడ్డల ఆరోగ్య సంరక్షణ, గర్భిణులకు సేవలు, చిన్నారుల టీకాలు, దీర్ఘకాలిక వ్యాధుల నివారణ, క్షయ వ్యాధి నియంత్రణ వంటి అనేక కీలక కార్యక్రమాల్లో ఆశా వర్కర్లు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) సైతం ఆశా కార్యకర్తల సేవలను గుర్తించిందని పేర్కొన్నారు.ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సబ్‌సెంటర్ డ్యూటీలు, ఏఎన్‌సీ ట్యాబ్‌లు, పీఎన్‌సీ, హెచ్‌బీఎన్‌సీ, హెచ్‌బీవైసీ విజిట్లు, ఎన్‌సీడీ ఆన్‌లైన్ పనులు, ఆఫ్‌లైన్ సర్వేలు, క్షయ వ్యాధిగ్రస్తుల సపోర్ట్ డబ్బాలు పంపిణీ, ఎగ్జామ్, ఎలక్షన్ డ్యూటీలు తదితర పనులను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇంతటి బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పటికీ తగిన వేతనాలు, ఉద్యోగ భద్రత, కనీస సౌకర్యాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం ఆశా వర్కర్లకు నెలకు రూ.9,750 మాత్రమే పారితోషికం అందుతోందని, గత ఐదేళ్లుగా పారితోషికాలు పెంచకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నప్పటికీ వారి ఆదాయం మాత్రం పెరగడం లేదన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లకు నెలకు రూ.18 వేల ఫిక్స్‌డ్ వేతనం చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. తక్షణమే తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరారు. లేనిపక్షంలో డిసెంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె చేపడతామని జేఏసీ నాయకులు స్పష్టం చేశారు.

ఆయుష్ ఉద్యోగాల ప్రొవిజినల్ మెరిట్ జాబితా విడుదల

● అభ్యర్థులు జిల్లా వెబ్‌సైట్‌లో జాబితాలను పరిశీలించుకోవాలి

● అభ్యంతరాలకు మూడు రోజుల గడువు.. కలెక్టర్ కోయ శ్రీహర్ష



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, నవంబర్ 7 పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ పరిధిలో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో భర్తీ చేయనున్న వివిధ ఉద్యోగాలకు సంబంధించిన ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను విడుదల చేసినట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శనివారం ఈ మేరకు విడుదల చేసిన ప్రకటనలో అభ్యర్థులు జిల్లా అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించి మెరిట్ జాబితాలను పరిశీలించుకోవాలని సూచించారు.

జిల్లాలో ఆయుష్ వైద్యాధికారుల మూడు పోస్టులు, ఫార్మసిస్ట్ ఒక పోస్టు, సైకో సోషల్ కౌన్సిలర్ ఒక పోస్టు, యోగా ప్రొఫెషనల్ ఒక పోస్టు కలిపి మొత్తం ఆరు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పోస్టులకు మొత్తం 149 దరఖాస్తులు అందాయని వివరించారు. వీటిలో ఆయుష్ వైద్యాధికారుల పోస్టులకు 115, ఫార్మసిస్ట్ పోస్టుకు 18, సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టుకు 6, యోగా ప్రొఫెషనల్ పోస్టుకు 10 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హత ప్రమాణాల ఆధారంగా అభ్యర్థుల దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, పోస్టుల వారీగా ప్రొవిజినల్ మెరిట్ జాబితాలను రూపొందించి విడుదల చేసినట్లు వెల్లడించారు. ఈ జాబితాలను పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ peddapalli.telangana.gov.inలో పొందుపరిచినట్లు తెలిపారు. అభ్యర్థులు వెబ్‌సైట్‌ను సందర్శించి తమ వివరాలను పరిశీలించుకోవాలని సూచించారు.

మెరిట్ జాబితాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే సంబంధిత డ్రువీకరణ పత్రాలు, తగిన ఆధారాలతో మూడు పని దినాల్లోగా, నవంబర్ 9, 10, 11 తేదీల్లో సమర్పించాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత గడువు ముగిసిన అనంతరం అందిన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోబోమని స్పష్టం చేశారు.

నియామక ప్రక్రియకు సంబంధించి మరిన్ని వివరాలు, సందేహాల నివృత్తి కోసం జిల్లా ఆయుష్ నోడల్ అధికారి డాక్టర్ జి.ఎన్. అరుణను 9281172473 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కలెక్టర్ కోరారు.గమనిక: మొత్తం ఆరు పోస్టులకు 149 దరఖాస్తులు వచ్చినట్లు వార్తలో స్పష్టంగా పొందుపరిచాను.

నా భూమి నాకు ఇప్పించి న్యాయం చేయండి

● బాధిత రైతు నర్సింహా చారి వేడుకోలు



మద్దూరు నవంబర్7, ప్రజా వాణి,మండలంలోని జాలపల్లి గ్రామంలో తన భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుని కబ్జా చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకొని తన భూమి తనకు ఇప్పించాలని కోరుతూ బాధిత రైతు వలబోజు నరసింహ చారి శనివారం మీడియాతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశాడు. వివరాల్లోకి వెళితే.. మండలంలోని జాలపల్లి గ్రామ శివారులో గల 1-06 ఎకరం ఆరు గుంటల వ్యవసాయ భూమిని చేరుపల్లి ధర్మారెడ్డి అనే రియాల్టర్ నన్ను నమ్మబలికి ఆక్రమించుకోవాలని చూస్తూ దౌర్జన్యంగా కడీలు నాటి నన్ను నా కుటుంబాన్ని భయాందోళనకు గురి చేస్తూ భూమిలోకి ప్రవేశించకూడదని బెదిరింపులకు పాల్పడుతూ తన కుటుంబాన్ని మానసికంగా వేధిస్తున్నాడంటూ బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. తన తండ్రి వారసత్వంగా వస్తున్న తన వాటకు వచ్చే పట్టా భూమిని తన ప్రమేయం లేకుండా అన్యాయంగా రిజిస్ట్రేషన్ చేసుకుని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని బాధితుడు కన్నీటి పర్యంతమయ్యాడు.ఇప్పటికైనా రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని వేడుకున్నాడు.

దీపావళికి పటాకుల దుకాణాలపై పోలీసుల ఆంక్షలు...

- యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్.
- యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు.
- జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 07

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలందరికీ ముందుగా దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్. జిల్లాతో పాటు జిల్లాలోని 16 మండల కేంద్రాలలో దీపావళి పండుగ సమీపిస్తున్న వేళ పటాకుల వ్యాపారులకు పోలీసులు కఠిన హెచ్చ రికలు జారీ చేసారు. మండలాల తోపాటు గ్రామంలో పటాకుల దుకాణాలు పెట్టాలనుకునే ప్రతి ఒక్కరూ ముందుగా మీ మీ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అనుమతి లేకుండా పటాకుల దుకాణాలు పెడితే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.అలాగే గ్రామం లోపల ఎక్కడా కూడా పటాకుల దుకాణాలు పెట్టడానికి వీలులేదని , మీ గ్రామం బయట గ్రౌండ్ లోనే షాపులు ఏర్పాటు చేసు కోవాలని ఆదేశించారు గ్రామం లోపల షాపులు పెడితే మంటలు , ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని , ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని వివరించారు. పటాకులు నిల్వ , అమ్మకాల్లో భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని , నిర్లక్ష్యం చేస్తే సహించేది లే దన్నారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారి తీస్తుందని , వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రౌండ్ లో షాపులు ఏర్పాటు చేస్తే ప్రజలకు , ముఖ్యంగా పిల్లలకు , వృద్ధులకు భద్రత ఉంటుందని తెలిపారు. అనుమతులు తీసుకోకుండా షాపులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేసి , షాపులు సీజ్ చేస్తామని హెచ్చ రించారు. వ్యాపారులు ముందుగా మీ మీ స్థానిక పోలీస్ స్టేషన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని , నిబంధనలు ఉల్లంఘిస్తే ఇబ్బందులు తప్పవన్నారు దీపావళి పండుగను ప్రశాంతంగా , సురక్షితంగా జరుపుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. పోలీసుల సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని , భద్రతలో రాజీ వద్దని స్పష్టం చేశారు. పండుగ వేళ ప్రజల భద్రత కోసం పోలీసులు ప్రత్యేక నిఘా పెడతామని తెలిపారు.సురక్షిత దీపావళి.. సంతోష దీపావళి..అదే లక్ష్యమని జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ పేర్కొన్నారు.

చీకటిపై వెలుగు..చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి

- ఆలేరు నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు.
- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 07దీపావళి భారతీయ సంస్కృతి , సంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచే అతి ముఖ్యమైన పండుగ. అమావాస్య చీకట్లను దీపాల వెలుగు లతో పారద్రోలుతూ ప్రజలు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. చెడుపై మంచి , అజ్ఞానం పై జ్ఞానం , చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా భావిస్తారు. దీపావళి సందర్భంగా ఇళ్లను శుభ్రపరిచి , రంగవల్లులతో అలంకరించి , దీపాలను వెలిగిస్తారు. లక్ష్మీదేవిని పూజిస్తూ కుటుంబ సభ్యులు , బంధుమిత్రు లతో ఆనందాన్ని పంచు కుంటారు. చిన్నారులు బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసు కుంటారు. అయితే పర్యావరణ పరిరక్షణ , కాలుష్య నియంత్రణను దృష్టిలో ఉంచుకొని పర్యా వరణహిత దీపావళిని జరుపుకోవాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. అయితే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు , శాంతి , సమృద్ధిని నింపాలని ఆకాంక్షిద్దాం. మన హృదయాల్లో ప్రేమాను రాగాల దీపాలను వెలి గిస్తూ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిద్దాం. దీపావళి సందేశం ఒక్కటే..ప్రతి ఇంటా వెలుగు , ప్రతి మనసులో ఆనందం , ప్రతి జీవితంలో అభ్యున్నతిని పొందాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ఆకాంక్షించారు.

భూముల అమ్మకాలపై ఎమ్మెల్యే కృష్ణారావు ఆరోపణలకు బండి రమేష్ కౌంటర్!

- అభివృద్ధి, సంక్షేమంపై బహిరంగ చర్చకు సిద్ధం.. దమ్ముంటే ఆరోపణలపై నిలబడాలని సవాల్





కూకట్‌పల్లి, నవంబర్ 7 (ప్రజావాణి):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ భూములను అమ్ముకుంటోందంటూ కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేసిన ఆరోపణలను టీపీసీసీ ఉపాధ్యక్షుడు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ తీవ్రంగా ఖండించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రభుత్వ భూముల అంశంపైనా బహిరంగ చర్చకు తాను సిద్ధమని సవాల్ విసిరారు.శుక్రవారం ఎమ్మెల్యే కృష్ణారావు చేసిన ఆరోపణలపై శనివారం హేమదుర్గ భవన్‌లోని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బండి రమేష్ మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై విమర్శలు చేసేటప్పుడు బాధ్యతాయుతంగా మాట్లాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోందని తెలిపారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రంపై సుమారు రూ.8.5 లక్షల కోట్ల అప్పుల భారం మోపిందని రమేష్ ఆరోపించారు. చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాల విషయంలో కృష్ణారావు, ఆయన అనుచరుల పాత్రపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు అభివృద్ధికి రూ.2 వేల కోట్లు ఖర్చు చేశామని ఎమ్మెల్యే చెప్పడాన్ని ప్రశ్నించిన రమేష్, ఆ అంశంపై ఆధారాలతో సహా బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించారు. కేపీహెచ్‌బీ కాలనీలో కనీసం ఒక పాఠశాల, ఒక ఆసుపత్రి నిర్మించలేకపోయిన గత ప్రభుత్వ పాలనపై విమర్శలు చేశారు. పాఠశాల నిర్మాణం కోసం తీసుకొచ్చిన స్టీల్‌ను సైతం బీఆర్ఎస్ నాయకులు అమ్ముకున్నారని ఆరోపించారు.మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన కృష్ణారావు తన 12 ఏళ్ల పాలనలో కూకట్‌పల్లికి గుర్తుండిపోయేలా చేసిన అభివృద్ధి పనులేమిటో ప్రజలకు వివరించాలని రమేష్ ప్రశ్నించారు. ముఖ్యంగా పేద ప్రజల కోసం ఎన్ని ఇళ్లు నిర్మించారో వెల్లడించాలని సవాల్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఐటీ, పారిశ్రామిక, ఉత్పాదక రంగాల్లో తెలంగాణ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో కరువు పరిస్థితులు ఏర్పడుతున్న నేపథ్యంలో, వాటిని కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆపాదిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో తాగునీరు, సాగునీటి సమస్యలు తలెత్తకుండా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.

పేదల సొంతింటి కలను నెరవేర్చే దిశగా హౌసింగ్ బోర్డు పరిధిలో 11 ఎకరాల స్థలాన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం కేటాయించిందని వెల్లడించారు. ఇప్పటికే 400 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, రెండో విడతలో మరో 3 వేల ఇళ్ల నిర్మాణాన్ని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు.

తాను, ప్రభుత్వ అధికారులు నియోజకవర్గంలోని ప్రతి డివిజన్‌లో పర్యటిస్తూ అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్నామని బండి రమేష్ పేర్కొన్నారు. రాజకీయ విమర్శల కంటే ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యత ఇస్తున్నామని, పేద ప్రజల సంక్షేమం, నియోజకవర్గ సమగ్ర అభివృద్ధే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఒడిశా నుంచి ముంబైకి గంజాయి అక్రమ రవాణా.. ఘట్‌కేసర్‌లో పోలీసుల మెరుపుదాడి!

- 60 కిలోల గంజాయి స్వాధీనం.. రూ.30 లక్షల విలువైన సరుకు పట్టివేత.. ఇద్దరు అరెస్ట్





ఘట్‌కేసర్, నవంబర్ 7: మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై మల్కాజిగిరి పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఎస్ఓటీ ఎల్‌బీనగర్ జోన్, పోచారం ఐటీ కారిడార్ పోలీసులు సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో భారీగా గంజాయి పట్టుబడింది. ఒడిశా నుంచి హైదరాబాద్ మీదుగా ముంబైకి తరలిస్తున్న సుమారు 60 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. పట్టుబడిన గంజాయి విలువ సుమారు రూ.30 లక్షలు ఉంటుందని పోలీసులు వెల్లడించారు.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్ఓటీ ఎల్‌బీనగర్ జోన్ బృందం, పోచారం ఐటీ కారిడార్ పోలీసులతో కలిసి ఘట్‌కేసర్ మండలం అన్నోజిగూడ గ్రామ శివారులోని మసాలా కంపెనీ సమీపంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో నవంబర్ 7న ఉదయం సుమారు 11.30 గంటలకు మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ నంబర్ కలిగిన మారుతి సుజుకి ఎస్ఎక్స్4 కారును అడ్డుకుని తనిఖీ చేయగా, వెనుక సీటు వెనుక భాగంలో దాచిన 60 ప్యాకెట్ల గంజాయి బయటపడింది.

ఈ ఘటనలో హైదరాబాద్‌లోని బండ్లగూడ, చాంద్రాయణగుట్ట ప్రాంతాలకు చెందిన మహమ్మద్ అమెర్ (28), మహమ్మద్ ఇమ్రాన్ ఉద్దీన్ అలియాస్ ఇమ్రాన్ అలియాస్ జిడ్డి (35)లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 60 కిలోల గంజాయి, అక్రమ రవాణాకు ఉపయోగించిన మారుతి సుజుకి ఎస్ఎక్స్4 కారు, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

విచారణలో ఒడిశాకు చెందిన పూర్ణచంద్ర మొహపాత్ర అలియాస్ హ్యాపీ గంజాయిని సరఫరా చేయగా, ముంబైలోని ధారావికి చెందిన యాస్మిన్ చంద్ సయ్యద్ అలియాస్ చంద్ భాయ్‌కు అందజేయడానికి తరలిస్తున్నట్లు నిందితులు వెల్లడించినట్లు పోలీసులు తెలిపారు. కిలో గంజాయిని సుమారు రూ.7 వేల చొప్పున కొనుగోలు చేసి, రూ.15 వేల వరకు విక్రయించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు విచారణలో వెల్లడైంది. గతంలోనూ ఇదే సరఫరాదారు నుంచి రెండుసార్లు గంజాయి తీసుకున్నట్లు పోలీసులు గుర్తించారు.

ఈ కేసులో ప్రధాన సరఫరాదారు పూర్ణచంద్ర మొహపాత్ర, గంజాయి స్వీకరించాల్సిన యాస్మిన్ చంద్ సయ్యద్ పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. అరెస్టయిన మహమ్మద్ అమెర్‌పై గతంలో ఐదు కేసులు నమోదవగా, రెండుసార్లు పీడీ యాక్ట్ కింద నిర్బంధించినట్లు పోలీసుల రికార్డులు వెల్లడిస్తున్నాయి. మరో నిందితుడు ఇమ్రాన్‌పై కూడా గతంలో హత్య, దోపిడీ, ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసులు నమోదయ్యాయి.ఈ ఘటనపై పోచారం ఐటీ కారిడార్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 613/2026తో ఎన్‌డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ప్రత్యక్ష పర్యవేక్షణలో, ఎల్‌బీనగర్ జోన్ డీసీపీ డాక్టర్ బి. అనురాధ, ఎస్ఓటీ డీసీపీ కె. మనోహర్, అదనపు డీసీపీ ఎం.డి. షకీర్ హుస్సేన్, ఉప్పల్ జోన్ అదనపు డీసీపీ ఎన్. వెంకటరమణ మార్గదర్శకత్వంలో మెడిపల్లి ఏసీపీ బి. మోహన్ కుమార్, పోచారం ఐటీ కారిడార్ ఇన్‌స్పెక్టర్ జి. జగన్నాథ్, ఎస్ఓటీ ఇన్‌స్పెక్టర్ కె. ప్రతాప్ రెడ్డి, ఎస్ఓటీ బృందం, పోచారం పోలీసుల సమన్వయంతో ఈ ఆపరేషన్ విజయవంతమైంది.

మాదకద్రవ్యాల సరఫరా గొలుసును ఛేదించడంతో పాటు, గంజాయి విక్రేతలు, వినియోగదారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి విద్యా సంకల్పానికి ఆకునూరులో కార్యరూపం

- విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ



చేర్యాల నవంబర్ 7 ప్రజావాణి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు కల్పించాలనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యానికి అనుగుణంగా చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో విద్యార్థులకు బ్యాగ్, బెల్టులు, యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ కొమ్ము రవి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అయోధ్య ఉపాధ్యాయులు,విద్యార్థులకు వాటిని అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు యూనిఫామ్‌లు, బ్యాగ్, బెల్టులు, షూలు అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సమానత్వ భావన పెంపొందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆకునూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ సదుపాయాలు అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నాని బాబు, ఉప సర్పంచ్ పల్లవి భాస్కర్ కడారి ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూమని బాలరాజు, వార్డు సభ్యులు అందె లక్ష్మి, జూపల్లి కార్తీక్, స్వర్గం రాజేష్, ఎండీ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

దీపావళి..వెలుగుల పండుగ...

- చీకటిపై వెలుగు..చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి.
- భువనగిరి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు.
- భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 07దీపావళి భారతీయ సంస్కృతి , సంప్ర దాయాలకు ప్రతీకగా నిలిచే అతి ముఖ్యమైన పండుగ. అమావాస్య చీకట్లను దీపాల వెలుగు లతో పారద్రోలుతూ ప్రజలు ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. చెడుపై మంచి , అజ్ఞానం పై జ్ఞానం , చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీకగా భావిస్తారు. దీపావళి సందర్భంగా ఇళ్లను శుభ్రపరిచి , రంగవల్లులతో అలంకరించి , దీపాలను వెలిగిస్తారు. లక్ష్మీదేవిని పూజిస్తూ కుటుంబ సభ్యులు , బంధుమిత్రు లతో ఆనందాన్ని పంచు కుంటారు. చిన్నారులు బాణసంచా కాలుస్తూ సంబరాలు చేసు కుంటారు. అయితే పర్యావరణ పరిరక్షణ,కాలుష్య నియంత్రణను దృష్టిలో ఉంచుకొని పర్యావరణహిత దీపావళిని జరుపుకోవాల్సిన అవసరం ఉందని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తెలిపారు. అయితే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖ సంతోషాలు శాంతి , సమృద్ధిని నింపాలని ఆకాంక్షిద్దాం. మన హృదయాల్లో ప్రేమాను రాగాల దీపాలను వెలి గిస్తూ సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిద్దాం. దీపావళి సందేశం ఒక్కటే..ప్రతి ఇంటా వెలుగు , ప్రతి మనసులో ఆనందం,ప్రతి జీవితంలో అభ్యున్నతిని పొందాలని ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి ఆకాంక్షించారు.

విద్యార్థుల సృజనాత్మకతకు వేదికగా రాక్‌వుడ్స్ అంతర్జాతీయ పాఠశాల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన -- 2026



ఘట్‌కేసర్, నవంబర్ 7: ఘట్‌కేసర్‌లోని రాక్‌వుడ్స్ అంతర్జాతీయ పాఠశాలలో శనివారం 2026 విద్యా వైజ్ఞానిక ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. “తెలుసుకోవడంలోని నైపుణ్యం -- కనుగొనడంలోని ఆనందం” అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లోని విజ్ఞానం, సృజనాత్మకత, నూతన ఆలోచనలకు అద్దం పట్టింది.ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వివిధ శాస్త్రీయ ప్రయోగాలు, వినూత్న నమూనాలు, విద్యా ప్రాజెక్టులు, నూతన ఆవిష్కరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు తమ ప్రాజెక్టుల పనితీరు, వాటి ఉపయోగాలు, శాస్త్రీయ అంశాలను వివరించడం సందర్శకులను ఆకట్టుకుంది.విద్యార్థుల్లో పుస్తక పరిజ్ఞానంతో పాటు ఆచరణాత్మక ఆలోచనా విధానం, పరిశోధనా దృక్పథం, సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రతిభ, ఆత్మవిశ్వాసం, సృజనాత్మకతను ముఖ్య అతిథులు అభినందించారు.విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యం సమష్టి కృషితో ఈ విద్యా వైజ్ఞానిక ప్రదర్శన విజయవంతంగా ముగిసింది. విద్యతో పాటు నూతన ఆవిష్కరణలకు ప్రాధాన్యతనిస్తూ విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి పాఠశాల చేస్తున్న కృషి ప్రశంసనీయమని పలువురు అభిప్రాయపడ్డారు.

కేటీఆర్‌తో మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్‌రెడ్డి భేటీ

- మెదక్ జిల్లా రాజకీయాలు, అభివృద్ధి అంశాలపై చర్చ.. రోషిణి వివాహానికి ఆహ్వానం





మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 7 ప్రజావాణి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)తో తెలంగాణ శాసనసభ మాజీ ఉపసభాపతి, మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి శనివారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. కేటీఆర్ నివాసంలో జరిగిన ఈ సమావేశంలో మెదక్ జిల్లా రాజకీయ పరిణామాలు, స్థానిక ప్రజా సమస్యలు, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై ఇరువురు నేతలు చర్చించారు.ఈ సందర్భంగా మెదక్ జిల్లాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులను పద్మ దేవేందర్‌రెడ్డి కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. జిల్లాకు చెందిన నాయకుల మధ్య జరిగిన ఈ సమావేశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

రోషిణి వివాహానికి కేటీఆర్‌కు ఆహ్వానం

రామాయంపేట మున్సిపల్ మాజీ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్ కుమార్తె రోషిణి వివాహ ఆహ్వాన పత్రికను పద్మ దేవేందర్‌రెడ్డి, ఇతర నాయకులు కలిసి కేటీఆర్‌కు అందజేశారు. రోషిణి వివాహం గిరీష్‌గౌడ్‌తో ఈ నెల 15న హైదరాబాద్‌లోని మేడ్చల్ మండలం మునీరాబాద్‌లో ఉన్న అద్వయ కన్వెన్షన్ సెంటర్‌లో జరగనుంది. ఈ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కేటీఆర్‌ను ఆహ్వానించారు.ఈ సమావేశంలో మాజీ ప్రజాప్రతినిధుల హాజరు మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, రామాయంపేట మాజీ ఎంపీపీ పుట్టి యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గంగ నరేందర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

గాగిల్లాపూర్ లో మహిళ భవన నిర్మాణాలకు భూమి పూజ



మద్దూరు నవంబర్7, ప్రజా వాణి, మండలంలోని గాగిల్లాపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఇట్టబోయిన కనక చంద్రం ఆధ్వర్యంలో రెండు మహిళా భవనాలకు భూమి పూజ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు మాజీ సర్పంచ్ మేక మల్లేశం,సిఏలు యామ రామాంజనేయులు, బొంకూరి బాలమణి, వివో అధ్యక్షురాలు తవిటి సంధ్య, ఏలూరి వెంకటలక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్, నారదాస్ శ్రీలత సిద్ధులు, అంగన్వాడి టీచర్స్ గుడిసె అరుణ,దాసరి చంద్రకళ,కుల సంఘాల పెద్దమనుషులు, మహిళా గ్రూప్ సభ్యులు, యువజన సంఘాలు, గ్రామపంచాయతీ సిబ్బంది,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఉపసభాపతి పద్మ దేవేందర్‌రెడ్డి ఆత్మీయ పరామర్శ

- రాజశేఖర్‌రెడ్డి తల్లి బాలమణికి పరామర్శ.. ఆరోగ్య పరిస్థితిపై ఆరా



మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 7 ప్రజావాణిగుండె శస్త్రచికిత్స అనంతరం పరామర్శించిన మాజీ ఉపసభాపతి -- త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష కుషాయిగూడ:మాజీ ఉపసభాపతి, మెదక్ మాజీ ఎమ్మెల్యే ఎం. పద్మ దేవేందర్‌రెడ్డి తన మాజీ వ్యక్తిగత కార్యదర్శి, ప్రస్తుతం శాసనమండలి ప్రతిపక్ష నేత కార్యాలయ కార్యదర్శిగా పనిచేస్తున్న రాజశేఖర్‌రెడ్డి తల్లి బాలమణి గారిని ఆప్యాయంగా పరామర్శించారు. ఇటీవల బాలమణి గారికి యశోద ఆసుపత్రిలో గుండె సంబంధిత శస్త్రచికిత్స జరిగిన విషయం తెలుసుకున్న ఆమె, శనివారం ఈసీఐఎల్ పరిధిలోని కుషాయిగూడలో ఉన్న వారి నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా బాలమణి గారిని ఆప్యాయంగా పలకరిస్తూ,శస్త్రచికిత్స అనంతరం ప్రస్తుతం ఆరోగ్యం ఎలా ఉందని ఆరా తీశారు. వైద్యులు అందిస్తున్న చికిత్స, సూచించిన మందులు, తీసుకుంటున్న జాగ్రత్తల గురించి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఆమె త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు.

ఉద్యోగ సంబంధానికి అతీతంగా ఆత్మీయ అనుబంధం!

గతంలో తన వద్ద వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన రాజశేఖర్‌రెడ్డి కుటుంబంపై ఉన్న ఆత్మీయతను పద్మ దేవేందర్‌రెడ్డి ఈ పరామర్శ ద్వారా చాటుకున్నారు. కష్టకాలంలో కుటుంబానికి అండగా నిలుస్తూ, బాలమణి కి మనోధైర్యం కల్పించడంతో పాటు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. పదవులు, బాధ్యతలకు అతీతంగా పాత అనుబంధాలను గుర్తు చేసుకుంటూ స్వయంగా ఇంటికి వచ్చి పరామర్శించడం పట్ల కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ పరామర్శ కార్యక్రమంలో మెదక్ నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో సర్పంచ్ సంచలనం

- తల్లిదండ్రుల పేరుతో 3 గుంటల భూదానం!
- మహిళా సమాఖ్య భవనానికి స్థలం విరాళం - మహిళల చేత సత్కారం





రేగొండ మండలం రిపోర్టర్ నవంబర్ 07 (మన ప్రజావాణి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం తిరుమలగ్రామస్థాయిలో మహిళా సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తిరుమలగిరి సర్పంచ్ చల్లగురుగుల సుదర్శన్ పేర్కొన్నారు.తిరుమలగిరి గ్రామంలో మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి స్వర్గస్తులైన తన తల్లిదండ్రులు చల్లగురుగుల శాంతమ్మ – వెంకటనర్సు జ్ఞాపకార్థంగా మూడు గుంటల భూమిని విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుదర్శన్ మాట్లాడుతూ.. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సంకల్పాన్ని గ్రామస్థాయిలో మహిళలకు చేరువయ్యే విధంగా పనిచేస్తానని పేర్కొన్నారు.ఎమ్మెల్యే సత్యనారాయణ రావు సహకారంతో గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తానని పేర్కొన్నారు.మహిళా సమైక్య సభ్యులు భవన నిర్మాణానికి స్థలాన్ని విరాళంగా అందజేసినందుకు సర్పంచ్ సుదర్శన్ కు శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆకుతోట తిరుపతి, బుగులోని జాతర మాజీ చైర్మన్ రొంటాల వెంకటస్వామి, గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మల విజేందర్, దేశిని సాంబయ్య, సీసీ విజయలక్ష్మి, సీఏ సురేష్, లక్ష్మి, అనిత, పాలడగుల రజిత తదితరులు పాల్గొన్నారు.

బాగుర్తిపేట క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- లారీ - కారు ఢీకొని పలువురికి గాయాలు - హుటాహుటిన ఆసుపత్రికి ఎమ్మెల్యే
- గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం - వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని సూచన





రేగొండ మండల్ రిపోర్టర్ నవంబర్07 (మన ప్రజావాణి):భూపాలపల్లి నియోజకవర్గంలోని రేగొండ మండలం బాగుర్తిపేట క్రాస్ వద్ద శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. లారీ, కారు ఎదురెదురుగా ఢీకొన్న ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు.ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని 108 అంబులెన్స్ ద్వారా సమీప ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే శ్రీ గండ్ర సత్యనారాయణ రావు హుటాహుటిన ఆసుపత్రికి చేరుకుని గాయపడిన వారిని పరామర్శించారు.గాయపడిన వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆసుపత్రి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పి, ప్రభుత్వం తరపున అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బాగుర్తిపేట క్రాస్ వద్ద వాహనాల రద్దీ ఎక్కువగా ఉంటుందని, వాహనదారులు వేగాన్ని అదుపులో ఉంచుకుని రోడ్డు భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్లే ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రయాణికులు కూడా అప్రమత్తంగా ఉండాలని, సీట్ బెల్ట్, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని కోరారు.బాగుర్తిపేట క్రాస్ వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, అక్కడ స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను కోరారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో , బాగుర్తిపేట గ్రామ నాయకులు, రేగొండ మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గొల్లకురుమల హామీలు అమలు చేయకుంటే ఉద్యమం

- జీఎంపీఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్
- ఉప్పరపల్లిలో గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం సర్వే



చెన్నారావుపేట నవంబర్ 07 ప్రజావాణి ఎన్నికల సమయంలో గొల్లకురుమలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం తప్పదని గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం (జీఎంపీఎస్) వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ హెచ్చరించారు. శనివారం మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో జీఎంపీఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల్లో గొల్లకురుమలను ఓటు బ్యాంకుగా వాడుకొని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం, ఇప్పుడు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే గొర్రెల పంపిణీ పథకం లబ్ధిదారులకు రూ.2 లక్షల నగదు అందిస్తామని హామీ ఇచ్చి, నేటికీ అమలు చేయకుండా ముఖం చాటేస్తోందని మండిపడ్డారు. వృత్తిలో భాగంగా ప్రమాదవశాత్తు మరణించే గొర్రెల కాపరుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తామన్న హామీని సైతం విస్మరించిందన్నారు. ఈ సందర్భంగా వారి డిమాండ్లను తెలుపుతూ,చదువుకున్న నిరుద్యోగ గొల్లకురుమ యువతకు రూ.50 లక్షలతో గొర్రెల ఫారాలు ఏర్పాటు చేసి ఉపాధి కల్పించాలి.కల్లుగీత, చేనేత కార్మికుల తరహాలోనే 50 ఏళ్లు నిండిన గొల్లకురుమలకు నెలవారీ పింఛన్ అందించాలి. ఖాళీగా ఉన్న వెటర్నరీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి.ప్రతి గ్రామంలో పశువైద్యశాల ఏర్పాటు చేసి, మూగజీవాలకు అవసరమైన మందులను ఉచితంగా సరఫరా చేయాలనీ గొల్లకురుమల సమస్యలను పరిష్కరించకపోతే ప్రభుత్వంపై ఆందోళనలు తీవ్రం చేస్తామని, రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మత్తుర్తి అన్వేష్, జీఎంపీఎస్ జిల్లా కమిటీ సభ్యులు బోయిని రాజు, కుక్కల సతీష్, లెంకలపల్లి రాజు, గుండు బాలకృష్ణ, లంకలపల్లి కరుణాకర్, కుక్కల రాజు, కసరబోయిన కుమార్, కుక్కల మల్లయ్య, లంకలపల్లి ముండయ్య, కుర్రు రవికుమార్, కుక్కల సాంబయ్య, కుక్కల ఐలయ్య, కసరబోయిన రాజకుమార్, భూక్య నామా తదితరులు పాల్గొన్నారు.

శ్రీపాద మార్గ్ ఫోర్ వే లైన్ భూసేకరణ.



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంథని మండలం మల్లెపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ లక్కాకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించడం జరిగింది ఈ గ్రామసభలో అంగళూరుకు సంబంధించి శ్రీపాద మార్గం ఫోర్ వే లైన్ భూసేకరణ గురించి రైతులకు వివరించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆర్డీవో సురేష్ ఎమ్మార్వో ఆర్ఐ జిపి ఓ సతీష్ భూ సర్వే రాజశేఖర్ ఉప సర్పంచ్ రాజమల్లు వార్డు సభ్యులు గువ్వల ప్రశాంత్ కొప్పూరు శైలజ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

చిన్ననాగారంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

- ఎమ్మెల్యే మురళి నాయక్ కు వినతి



ప్రజావాణి,ఇనుగుర్తి: మండలంలోని చిన్ననాగారంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ కు ఆ గ్రామ సర్పంచి చెడుపాక సుజాత యాకయ్య తో పాటు గ్రామస్తులు వినతి పత్రం అందజేశారు.మండల కేంద్రం ఇనుగుర్తి కి ఎమ్మెల్యే రావడంతో ఈ మేరకు శనివారం సర్పంచ్ తో పాటు నాయకులు కలిసి వినతిని అందజేశారు.ప్రభుత్వం రోడ్డు విస్తరణ కార్యక్రమం చేపట్టడంతో ఇందులో భాగంగా గ్రామం లోని రోడ్డు మధ్యలో స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేస్తే ఉపయుక్తంగా ఉంటుందని, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు కారణంగా నిర్మించే డివైడర్లతో ఎటువైపున వెళ్లే వాహనాలు అటువైపే వెళ్లే సౌకర్యం ఉంటుందని,దీంతో యాక్సిడెంట్ తగ్గుతాయని వినతి పత్రంలో ఎమ్మెల్యేకు తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పేరు అశోక్ గౌడ్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్ గౌడ్,సీనియర్ నేత నాయిని కొమరయ్య,వార్డు సభ్యులు నిడిగంటి చంద్రమౌళి,గుండాల మంగమ్మ ధర్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు

- కుల్కచర్లలో 'న్యాక్' ఆధ్వర్యంలో 3 నెలల ఉచిత కోర్సులు
- ఉచిత వసతి, భోజనం.. పూర్తయ్యాక ఉద్యోగ అవకాశాలు

పరిగి /కుల్కచర్ల నవంబర్ 07(ప్రజావాణి)గ్రామీణ ప్రాంతాల్లోని నిరుద్యోగ యువతీ యువకులకు సాంకేతిక రంగాల్లో నైపుణ్యాలను నేర్పించి, ఉపాధి కల్పించేందుకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ డైరెక్టర్ అన్వర్ బీస్ మహమూద్ వెల్లడించారు. పరిగి నియోజకవర్గం, కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ రంగ సంస్థల సహకారంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు ఈ నైపుణ్య శిక్షణకు అర్హులని తెలిపారు. మూడు నెలల పాటు కొనసాగే ఈ కోర్సుల కాలంలో అభ్యర్థులకు ఉచిత హాస్టల్ వసతి, భోజనం, అవసరమైన స్టడీ మెటీరియల్, స్టేషనరీని ఉచితంగా అందజేస్తామన్నారు. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసిన వారికి ప్రముఖ ప్రైవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు (ప్లేస్‌మెంట్స్) కల్పిస్తామని స్పష్టం చేశారు.

శిక్షణ అందించే ప్రధాన కోర్సులు:

క్వాలిటీ టెక్నీషియన్, కన్స్ట్రక్షన్ ఎలక్ట్రీషియన్, డొమెస్టిక్ సర్వీస్ టెక్నీషియన్, అసిస్టెంట్ ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మన్ (సివిల్ వర్క్స్), ప్లంబర్ జనరల్, జూనియర్ స్టోర్ కీపర్, మల్టీ స్కిల్ టెక్నీషియన్, వెల్డర్, సోలార్ PV ఇన్‌స్టాలర్, వీజ్యూ టెక్నీషియన్, షట్టరింగ్ కార్పెంటర్, ట్రెడిషనల్ పెయింటింగ్, మేకర్ ఆర్టిసన్, మొబైల్ ఫోన్ హార్డ్‌వేర్ రిపేర్ టెక్నీషియన్.

అర్హత: 10వ తరగతి లేదా ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత / చదివిన వారు.

వయోపరిమితి: 18 నుంచి 35 సంవత్సరాలు.

దరఖాస్తు ఉ సంప్రదింపుల కోసం:

ఆసక్తి గల అభ్యర్థులు హైదరాబాద్‌లోని కొత్తగూడ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ ప్రతినిధులను సంప్రదించవచ్చు:

అసిస్టెంట్ డైరెక్టర్ (హైదరాబాద్): 9177154210

హనుమప్ప: 9032504507

శంకర్: 8008937800

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ. కామేశ్వరి, అసిస్టెంట్ డైరెక్టర్ అన్వర్ బేస్ మొహమ్మద్, ప్రతినిధులు హనుమప్ప, శంకర్ ప్రసాద్, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు. గ్రామీణ నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని సాంకేతిక నైపుణ్యాలతో ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

గుంజపడుగు సిసి రోడ్డు నిధులు ఏమయ్యాయి?

- మంజూరైన నిధుల వినియోగంపై అనుమానాలు.
- భారతీయ జనతా పార్టీ మంతని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్.



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి. మంథని మండలం గుంజపడుగు గ్రామంలో ఎస్సీ కాలనీకి ఎస్సీ కార్పొరేషన్ నుండి సీసీ రోడ్డుకు మంజూరైన నిధులు 20 లక్షలు ఏమయ్యాయని అసలు ప్రొసీడింగ్ లెటర్ ఎందుకు ఇవ్వడం లేదని భారతీయ జనతా పార్టీ మంతని మండల అధ్యక్షుడు వీరబోయిన రాజేందర్ అధికారులను ప్రశ్నించాడు కాలనీ అభివృద్ధి కోసం విడుదలైన నిధులు ఏం చేశారు అధికారులు స్పష్టత ఇవ్వాలని కోరుతున్నాడు సీసీ రోడ్డు నిర్మాణం కోసం నిధులు మంజూరైనప్పటికీ వాటి వినియోగం పనుల పురోగతిపై స్పష్టమైన సమాచారం లేకపోవడంతో కాలనీ వాసుల్లో కూడా అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అన్నాడు సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణ పనుల వివరాలు నిధుల ఖర్చుపై పారదర్శకంగా వెల్లడించాలని కోరుతున్నాడు

పవర్ మేక్' పనుల్లో స్థానిక యువతకే ప్రాధాన్యం ఇవ్వాలి

- యాజమాన్యానికి వినతిపత్రం అందజేసిన పెగడపల్లి సర్పంచ్



జైపూర్, నవంబర్ 7,మన సమగ్ర ప్రజావాణి: సింగరేణి జైపూర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీపీ) అభివృద్ధి పనులు చేపడుతున్న 'పవర్ మేక్' నిర్మిస్తున్న స్టాఫ్ కాలనీ పనుల్లో స్థానిక పెగడపల్లి గ్రామానికి చెందిన నిరుద్యోగ యువతకు విద్యా అర్హతల ఆధారంగా మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని పెగడపల్లి సర్పంచ్ రాము డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, యువతతో కలిసి కంపెనీ యాజమాన్యానికి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పరిధిలోని నల్ల పోచమ్మ ఆలయ సమీపంలో పవర్ మేక్ సంస్థ స్టాఫ్ కాలనీ నిర్మాణం చేపడుతోందన్నారు. గతంలో థర్మల్ విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం పెగడపల్లి రైతులు వందలాది ఎకరాల విలువైన భూములను త్యాగం చేశారని గుర్తుచేశారు. భూములు కోల్పోయిన రైతు కుటుంబాలకు నేటికీ సరైన ఉపాధి, గౌరవప్రదమైన ఉద్యోగాలు లభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఈ కాలనీ నిర్మాణ పనుల్లోనైనా అర్హులైన స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గంగదారి మల్లేష్, స్థానిక నాయకులు, యువకులు, గ్రామస్థులు పాల్గొన్నారు

అమ్మను మంచిగా చూసుకో.. దుకాణం బాగా నడుపుకో!

- చిరు వ్యాపారికి రూ.10 వేల ఆర్థిక సాయం చేసిన జగ్గారెడ్డి
- అమ్మను పట్టించుకోవడం లేదని తెలిస్తే చెంప పగులగొడతా అంటూ సరదాగా హెచ్చరిక
- గంజ్ మైదాన్ కల్లు కాంపౌండ్‌లో చిరు వ్యాపారితో ఆప్యాయంగా ముచ్చట



చేవారు కదా.. ఇప్పుడు మటన్ సీకులు తయారు చేయడం లేదా?

మన ప్రజావాణి సంగారెడ్డి । నవంబర్ 07 । జిల్లా ప్రతినిధి చిరు వ్యాపారుల పట్ల ఆప్యాయత చూపుతూ, వారి కుటుంబ పరిస్థితులను తెలుసుకుంటూ ఆర్థిక సాయం అందించారు కాంగ్రెస్ నాయకుడు జగ్గారెడ్డి. సంగారెడ్డి గంజ్ మైదాన్ ప్రాంతాన్ని శనివారం ఆయన పరిశీలించారు. తన కుమారుడి వివాహ వేడుకకు సంబంధించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా పక్కనే ఉన్న కల్లు కాంపౌండ్‌లోకి వెళ్లి మిర్చీ దుకాణం నిర్వహిస్తున్న చిరు వ్యాపారితో సరదాగా ముచ్చటించారు గతంలో సైకిల్ పుల్లలకు మాంసం పెట్టి సీకులు కాల్చి విక్రయిం అని జగ్గారెడ్డి అడగ్గా, ప్రస్తుతం సీకులు తయారు చేయడం లేదని, మిర్చీలు విక్రయిస్తున్నానని ఆ వ్యాపారి తెలిపారు.

అమ్మను మంచిగా చూసుకో..

ఈ సందర్భంగా ఆ చిరు వ్యాపారి తల్లి గురించి జగ్గారెడ్డి ఆరా తీశారు. అమ్మ ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. దుకాణాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇంతలో పక్కనే ఉన్న ఓ వ్యక్తి స్పందిస్తూ.. అమ్మను సరిగా చూసుకునేలా చెప్పాలని జగ్గారెడ్డిని కోరారు.

దీంతో జగ్గారెడ్డి చిరు వ్యాపారితో ఆప్యాయంగా మాట్లాడుతూ.. “అమ్మను మంచిగా చూసుకోవడానికి మీకు ఏం రోగం రా! ఇదిగో ఈ రూ.10 వేలు తీసుకో. దుకాణానికి కావాల్సిన వస్తువులు కొనుక్కో. దుకాణం బాగా నడుపుకో.. అమ్మను మంచిగా చూసుకో. అమ్మను పట్టించుకోవడం లేదని నాకు తెలిస్తే చెంప పగులగొడతా” అంటూ సరదాగా హెచ్చరించారు. అనంతరం దుకాణంలో అవసరమైన సామగ్రి కొనుగోలు చేసేందుకు రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. చిరు వ్యాపారి కుటుంబ పరిస్థితిని తెలుసుకుని, తల్లి పట్ల బాధ్యతగా ఉండాలని సూచించడంతో అక్కడున్న వారు జగ్గారెడ్డి ఆప్యాయతను అభినందించారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ రామాయంపేట టౌన్ అధ్యక్షుడిగా ఒద్ది స్వామి నియామకం



రామాయంపేట, నవంబర్ 7 (ప్రజావాణి ప్రతినిధి: నరేష్ నాయక్): రామాయంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీలో కీలక నియామకం చోటుచేసుకుంది. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రామాయంపేట పట్టణ అధ్యక్షుడిగా ఒద్ది స్వామిని నియమించారు. ఈ సందర్భంగా మెదక్ శాసనసభ్యులు గౌరవనీయులు డాక్టర్ మైనంపల్లి రోహిత్ చేతుల మీదుగా ఒద్ది స్వామి నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఒద్ది స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రామాయంపేట పట్టణ అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.పట్టణంలోని ఎస్సీ వర్గాల ప్రజలకు పార్టీ మరింత చేరువయ్యేలా కృషి చేస్తానని, వారి సమస్యలను నాయకుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకు సాగుతానని వెల్లడించారు.తనకు ఈ అవకాశం కల్పించిన పార్టీ నాయకత్వానికి మరోసారి ధన్యవాదాలు తెలియజేస్తూ, రామాయంపేట పట్టణంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి, బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తానని ఒద్ది స్వామి తెలిపారు.

పూల సోయగాలు.. దీపావళి వెలుగులు

– ఆల్ఫోర్స్‌లో ఫ్లవర్ డే, ముందస్తు దీపావళి వేడుకలు







వేములవాడ, నవంబర్ 07: వేములవాడ పట్టణంలోని ఆల్ఫోర్స్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో శుక్రవారం ఫ్లవర్ డే, ముందస్తు దీపావళి వేడుకలను ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు వివిధ రకాల పూల వేషధారణలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పూల అందాలు, వాటి విశిష్టత, ప్రకృతిలో పూల ప్రాధాన్యతను వివరిస్తూ చిన్నారులకు అవగాహన కల్పించారు. అనంతరం దీపావళి పండుగ విశిష్టతను తెలియజేస్తూ దీపాలు వెలిగించి, టపాసులు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నా

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పూలు ప్రకృతికి అందాన్ని, మనిషి జీవితానికి ఆనందాన్ని అందిస్తాయని పేర్కొన్నారు. ప్రతి పువ్వు ప్రత్యేకతను కలిగి ఉంటుందని, వాటి ద్వారా ప్రకృతిని ప్రేమించడం, పర్యావరణ పరిరక్షణ ప్రాముఖ్యతను చిన్నారులు తెలుసుకోవాలని సూచించారు. పండుగలు కేవలం సంబరాలకే పరిమితం కాకుండా మన సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను భావితరాలకు పరిచయం చేసే వేదికలని అన్నారు. దీపావళి చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరి జీవితాల్లో జ్ఞానజ్యోతులు వెలగాలని ఆకాంక్షించారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో సృజనాత్మకత, ప్రకృతిపై ప్రేమ, సామాజిక విలువలను పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు.విద్యార్థుల సందడి, రంగురంగుల పూల అలంకరణలు, దీపాల వెలుగులతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



నల్లాల బావికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలి: ఏఈ సంపత్‌కు సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్ వినతి

చెన్నారావుపేట నవంబర్ 07 ప్రజావాణి మండల పరిధిలోని పాపయ్యపేట గ్రామంలో ఊర చెరువు వద్ద ఉన్న నల్లాల బావికి వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని కోరుతూ గ్రామ సర్పంచ్ బుర్ర సుదర్శన్ గౌడ్.. విద్యుత్ శాఖ ఏఈ సంపత్‌కు శనివారం వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. గత కొన్ని సంవత్సరాలుగా విద్యుత్ కనెక్షన్ లేకపోవడం వల్ల నల్లాల బావి పూర్తిగా నిరుపయోగంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా మారుతోందని, దీనికి తోడు రాబోయే కాలంలో ఎల్ నినో ప్రభావం కూడా ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాపయ్యపేట గ్రామ ప్రజలకు ఎలాంటి నీటి ఎద్దడి కలగకుండా ముందస్తు చర్యగా నల్లాల బావికి కరెంట్ కనెక్షన్ ఇచ్చి పునరుద్ధరించాలని ఏఈని కోరారు. దీనిపై ఏఈ సంపత్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ లింగాల సారంగం, వార్డు సభ్యులు గుర్రం రవి, టేకుల స్వామి తదితరులు పాల్గొన్నారు.



సెలెస్టియల్ హైస్కూల్‌లో ముందస్తు దీపావళి సంబరాలు



సిరిసిల్ల, ప్రజావాణి సిరిసిల్ల పట్టణంలోని అశోక్‌నగర్‌లో గల సెలెస్టియల్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ ఆధ్వర్యంలో ముందస్తు దీపావళి వేడుకలను అత్యంత వైభవంగా, ఉత్సాహభరితంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో రంగురంగుల పూలతో అందమైన ముగ్గులు వేసి, వాటి మధ్యలో ప్రమిదలను వెలిగించి కనులపండువగా అలంకరించారు. విద్యార్థులు భక్తి పాటలు, లక్ష్మీదేవి కీర్తనలు ఆలపిస్తూ వేడుకలకు ఆధ్యాత్మిక శోభను తీసుకొచ్చారు. అనంతరం కాకర వత్తులు, చిచ్చుబుడ్లు కాలుస్తూ చిన్నారులు, విద్యార్థులు ఆనందోత్సాహాలతో దీపావళి సంబరాల్లో మునిగిపోయారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ, దీపావళి అంటే దీపాల వరుస అని అర్థమని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ పండుగ ప్రతీక అని అన్నారు.శ్రీరాముడు 14 సంవత్సరాల వనవాసం అనంతరం రావణాసురుడిని సంహరించి సీతాదేవి, లక్ష్మణుడితో కలిసి అయోధ్యకు తిరిగి వచ్చిన సందర్భంగా ప్రజలు దీపాలు వెలిగించి స్వాగతం పలికారని వివరించారు. అలాగే శ్రీకృష్ణుడు, సత్యభామ నరకాసురుడిని సంహరించి ప్రజలకు విముక్తి కలిగించిన విజయానికి గుర్తుగా నరక చతుర్దశిని జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బుర్ర రాధాకృష్ణ ప్రసాద్, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.ం

సబ్బితంలో మృతుల కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పరామర్శ

- బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి.. మనోధైర్యం కల్పించిన మాజీ ఎమ్మెల్యే





ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి నవంబర్ 07:పెద్దపల్లి మండలం సబ్బితం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నూనె మల్లమ్మ, కనుకుంట్ల రాములు కుటుంబాలను పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు, బీఆర్ఎస్ నాయకులు దాసరి మనోహర్ రెడ్డి పరామర్శించారు.వారి మృతి విషయం తెలుసుకున్న దాసరి మనోహర్ రెడ్డి సబ్బితం గ్రామానికి వెళ్లి మృతుల కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లమ్మ, రాములు మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి మృతిపట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆప్తులను కోల్పోయి బాధలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కష్టసమయంలో వారికి మనోధైర్యం కల్పిస్తూ, కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని సూచించారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఈ పరామర్శ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు మహేందర్, మెరుగు లింగయ్య, చందు, గుర్రాల సురేష్, కిష్టయ్య, మానుపాటి సాయి, మెరుగు సురేష్, ఇబ్రహీం తదితర బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

పద్మాదేవేందర్ రెడ్డి నేతృత్వంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు దీపావళి శుభాకాంక్షలు







మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 7 ప్రజావాణి తెలంగాణ తొలి డిప్యూటీ స్పీకర్, మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి నేతృత్వంలో మెదక్ జిల్లాకు చెందిన బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్‌లోని కేటీఆర్ నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి తారక రామారావు (కేటీఆర్)ను మర్యాదపూర్వకంగా కలిశారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డితో పాటు మెదక్ జిల్లా నాయకులు కేటీఆర్‌ను ఆత్మీయంగా పలకరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పండుగ వేళ జరిగిన ఈ సమావేశం ఆహ్లాదకరంగా సాగింది. నాయకులంతా పరస్పరం ఆత్మీయంగా ముచ్చటించుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఆరెళ్ల మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్, యువ న్యాయవాది జీవన్ రావు, గడ్డమీద కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొని కేటీఆర్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

భద్రతా ప్రమాణాలు పాటించకుండా బాణసంచా విక్రయాలు జరిపితే చర్యలు తప్పవు..

- అనుమతులు లేని బాణాసంచా దుకాణాలపై చట్టపరమైన చర్యలు...
- బూర్గంపహాడు .,ఎస్ఐ “ మేడ ప్రసాద్ “



బూర్గంపాడు మండలం ,(మన ప్రజావాణి) న్యూస్ , నవంబర్, 8భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం లోదీపావళి పండుగ నేపథ్యంలో బాణాసంచా విక్రయించే దుకాణాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బూర్గంపాడు పోలీసులు హెచ్చరించారు.లాభాల కంటే ప్రజల ప్రాణాలు, ఆస్తులు, భద్రతకే ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. బాణాసంచా విక్రయాలకు సంబంధిత శాఖ నుండి చట్టబద్ధమైన అనుమతులు లైసెన్సులు పొందాలని అనుమతి లేని షాపులపై తప్పనిసరి చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రతి దుకాణంలో అగ్నిమాపక పరికరాలు ఇసుక బకేట్లు, నీటి డ్రమ్ములు, అందుబాటులో ఉంచుకోవాలని పరిసరాల్లో ధూమపానం, అగ్గిపుల్లలు వెలిగించడం నిషేధమని విద్యుత్ సర్యూట్ జరగకుండా వైరింగ్ విద్యుత్ పరికరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం అనుమతించిన నాణ్యత మైన బానసంచ మాత్రమే విక్రయించాలని నిషేధిత బాన సంచ అమ్మక లు చేపట్టరాదని హెచ్చరించారు.

చిన్నపిల్లలు పెద్దల పర్యవేక్షణలో బాణాసంచా కొనుగోలు చేసేలా చూడాలని, పోలీస్, అగ్నిమాపక అత్యవసర నెంబర్లు అందరికీ కనిపించేలా ప్రదర్శించాలని సూచించారు.

నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు చేపట్టే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.చిన్నపాటి నిర్లక్ష్యం కూడా భారీ ప్రమాదానికి దారి తీస్తుందని కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఎస్ఐ మెద ప్రసాద్, కోరారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net

తీమ్ ఆధారిత పంచాయతీ అభివృద్ధిపై ఎంపీడీవోలు, ఎంపీవోలకు శిక్షణ



జైపూర్, నవంబర్ 7,మన సమగ్ర ప్రజావాణి: పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో 'థీమాటిక్ ఏరియా సస్టైనబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ (9 థీమ్‌లు)'పై నిర్వహించిన మూడు రోజుల మాస్టర్ ట్రైనర్స్ (టీఓటీ) శిక్షణా కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ (టీఐఆర్‌డీ)లో ఈ నెల 5వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ఈ శిక్షణ సాగింది.?ఈ శిక్షణా తరగతుల్లో మంచిర్యాల జిల్లా నుంచి జైపూర్ ఎంపీడీవో శ్రీపతి బాపురావు, భీమారం ఎంపీడీవో వీణ, కాసిపేట ఎంపీఓ సర్ధర్ అలీ, లక్షెట్టిపేట ఎంపీఓ అనిల్ కుమార్ పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల సమగ్ర, సుస్థిర అభివృద్ధి కోసం ఈ 9 ప్రాధాన్య అంశాల ఆధారంగా ప్రణాళికలను (GPDP) ఏ విధంగా రూపొందించుకోవాలో నిపుణులు సమగ్రంగా వివరించినట్లు అధికారులు తెలిపారు.

గామ పంచాయతీ సిబ్బందికి రెండు జతల డ్రెస్ కోడ్ అందజేత

- కూరాకుల చినరామయ్య
- అడవిదేవులపల్లి గ్రామ సర్పంచ్



ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం నవంబర్ 07అడవిదేవులపల్లి గ్రామ పంచాయతీ సిబ్బందికి విధుల నిర్వహణలో భాగంగా రెండు జతల యూనిఫామ్‌లను అందజేయడం జరిగింది.గ్రామ పంచాయతీ సిబ్బంది సేవలను గుర్తిస్తూ, వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించడంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించబడింది.గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న సిబ్బందికి అభినందనలు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ దుర్గయ్య ఉపసర్పంచ్ బిళ్ళకంటి రేణుక వార్డు మెంబర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మరణంలోనూ వెలుగులు నింపిన మాజీ సర్పంచ్ చింతకింది అశోక్





చెన్నారావుపేట నవంబర్ 07 ప్రజావాణి మండలంలోని ఉప్పరపల్లి గ్రామ నివాసి, మాజీ సర్పంచ్ చింతకింది అశోక్ (68) ఇటీవల బైక్ ప్రమాదంలో మరణించగా, కుటుంబ సభ్యులు సమాజ హితం కోరి ఆయన నేత్రాలను దానం చేశారు. అశోక్ నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపు లభించింది. శనివారం ఆయన దశదిన కార్యక్రమం సందర్భంగా ఆయన నివాసంలో నిర్వహించిన సంస్మరణ సభలో పలువురు వక్తలు పాల్గొని, సర్పంచ్‌గా గ్రామానికి ఆయన చేసిన అభివృద్ధి సేవలను కొనియాడారు. గ్రామంలో వాటర్ ట్యాంక్, విద్యుత్ సబ్‌స్టేషన్, పశు వైద్యశాల ఏర్పాటుతో పాటు హైస్కూల్ అప్‌గ్రేడేషన్ కోసం ఆయన ఎంతో కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ నేత్ర, అవయవ శరీర దాతల అసోసియేషన్ అధ్యక్షులు కోన్ రెడ్డి మల్లారెడ్డి.. అశోక్ కుటుంబ సభ్యులను శాలువాతో సత్కరించి, అభినందన పత్రం అందజేశారు. ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా నేత్రదానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం రామకృష్ణ (శ్రీమతి రామ్), స్థానిక ప్రజాప్రతినిధులు, అసోసియేషన్ ప్రతినిధులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి





మద్దూరు నవంబర్ 7, ప్రజా వాణి ,మండలంలోని లింగాపూర్, జాలవల్లి,దూలిమిట్ట,కొండాపూర్, హనుమతండ, బైరాన్ పల్లి, గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి, వైస్ చైర్మన్ బోయిని శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దూరప్రాంతాలకు వెళ్లి ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం మనకు అందుబాటులోనే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకొని మద్దతు ధర పొందాలని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మెన్ నాగిళ్ల తిరుపతి రెడ్డి,ఆయా గ్రామాల సర్పంచులు, మార్కెట్ కమిటి డైరెక్టర్లు,నాయకులు, ప్యాక్స్ సి ఈ ఓ బోయిని శ్రీదర్, తదితరులు పాల్గొన్నారు.

బండి రాజమ్మ మృతి పట్ల దాసరి ఉష సంతాపం

- కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం



ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి నవంబర్ 07:ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యుడు మర్రి కుమార్ అమ్మమ్మ బండి రాజమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష వారి నివాసానికి వెళ్లి బండి రాజమ్మ మృతదేహానికి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. రాజమ్మ మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.కుటుంబ సభ్యులకు ఈ కష్ట సమయంలో మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఆప్తురాలి మరణంతో బాధలో ఉన్న కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించి ఓదార్చారు.

సిద్దూర్ అభివృద్ధికి మరో ముందడుగు!

- మహిళా సమాఖ్య భవనం, వివో షెడ్ ప్రారంభించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్
- గ్రామ అభివృద్ధిలో సర్పంచ్ మాలేపు దుర్వతిబాయి (సుధాకర్) ప్రత్యేక చొరవ.. మహిళా సంఘాల బలోపేతానికి నూతన భవనాలు దోహదం చేస్తాయన్న ఎమ్మెల్యే









నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో నవంబర్ 7:- గ్రామ అభివృద్ధే లక్ష్యంగా స్థానిక ప్రజాప్రతినిధులు చేపడుతున్న కార్యక్రమాలకు మరో నిదర్శనంగా ఖైంసా మండలంలోని సిద్దూర్ గ్రామంలో మహిళా సమాఖ్యకు నూతన భవనం (వీఓ బిల్డింగ్), వివో షెడ్ ప్రారంభోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరై నూతన భవనం, షెడ్‌ను ప్రారంభించారు. గ్రామంలో మహిళా సంఘాలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో సర్పంచ్ మాలేపు దుర్వతి బాయి (సుధాకర్) చొరవ ప్రత్యేకంగా నిలిచింది. మహిళా సంఘాల కార్యకలాపాలకు శాశ్వత వేదిక కల్పించాలనే లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామ మహిళల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. గ్రామాభివృద్ధితో పాటు మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి ప్రాధాన్యత ఇస్తూ సర్పంచ్, సుధాకర్ ముందుకు సాగడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతానికి, సమావేశాలు, వివిధ అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు ఇటువంటి భవనాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. మహిళలు సంఘటితంగా ఉంటూ స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గ్రామాల అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సర్పంచ్ మాలేపు దుర్వతి బాయి (సుధాకర్), ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు, రైతులు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

యాదాద్రి కార్తి కోత్సవాలకు మంత్రులకు ఆహ్వానం...

- కార్తీకోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 యాదగిరిగుట్ట దేవస్థానం కార్తికోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆర్ అండ్ బి , సినిమాటోగ్రఫీ మరియు ఎస్సీ , ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రులను ఆహ్వానం పలికిన ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య , జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , యాదగిరిగుట్ట దేవస్థానం ఈవో భవాని శంకర్. శనివారం రోజు హైదరాబాద్ లోని ఆర్ అండ్ బి , సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నివాసంలో ప్రభుత్వ విప్ , జిల్లా కలెక్టర్ , ఆలయ దేవస్థానం ఈవో లతో కలిసి దేవస్థానంలో నిర్వ హించే కార్తీకోత్సవాల పోస్టర్‌ను మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా మంత్రి , ఎస్సీ , ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ను ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు , జిల్లా కలెక్టర్ , ఆలయ దేవ స్థానం ఈవో లతో కలిసి దేవస్థానంలో నిర్వహించే కార్తీకోత్సవాల పోస్టర్ ను మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవిష్కరించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఈ నెల 20 , 21 , 22 తేదీలలో మూడు రోజులపాటు నిర్వ హించనున్న కార్తీకోత్సవ వేడుకలు. ఈ సందర్భంగా కార్తీకోత్సవాలకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను రాష్ట్ర రోడ్లు , భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఉమ్మడి నల్గొండ జిల్లా ఇన్‌చార్జి మంత్రి , రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లను కలిసి కార్తీ కోత్సవ వేడుకలకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా కార్తీక్ ఉత్సవ కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

హుజూర్నగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



హుజూర్నగర్ నవంబర్ 7 (ప్రజావాణి)జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం హుజుర్నగర్ లోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలను సందర్శించినారు.ఈ సందర్భంగా కలెక్టర్ నెక్ట్ జనరేషన్ సూర్యాపేట లో భాగంగా స్కూల్ అభివృద్ధి పనులకు ముప్పై లక్షల రూపాయలు (30,00,000) మంజూరు చేయటం జరిగినది . అందులో భాగం గా సివిల్ వర్క్, మరియు మేజర్, మైనర్ రిపేరు వర్క్ ని పరిశీలించారు. ప్లే గ్రౌండ్ లెవల్ చేయించి బేస్ బాల్, వాలీ బాల్ కోర్టుని తయారు చేయమని సూచించారు. అలాగే కంప్యూటర్ ల్యాబ్ పరిశీలించి ల్యాబ్ ను త్వరగా పూర్తిచేయమని ఆదేశించినారు. మిగిలిన అన్ని పనులను నవంబర్ 20 లోపు పూర్తి చేయాలని ఆదేశించినారు.9వ తరగతి విద్యార్థుల వద్దకు వెళ్ళి పిల్లలను చదివించి ప్రశ్నలు అడిగి వారి నుంచి జవాబులు రాబట్టి సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యాక్రమములో పాఠశాల హెచ్ ఎం దాడి నర్సిరెడ్డి, ఆర్డీవో శ్రీనివాసులు, తహసీల్దార్ , డిఈ రమేష్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనటం జరిగినది.



ఏకశిలా పురుషుల పొదుపు సంఘం నుండి ఇన్సూరెన్స్ బీమా చెక్కును అందిస్తున్న అధ్యక్షులు పాలకవర్గ సభ్యులు



నవంబర్ 7 ప్రజావాణి న్యూస్ /సంగెం కుంటపల్లి గ్రామంలోని ఏకశిలా పురుషుల పొదుపు సంఘ సభ్యుడైన మేడి శ్రీనివాస్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు.సంఘములో మేడి శ్రీనివాస్ పొదుపు చేసుకున్నడబ్బులు,బోనస్ మరియు వడ్డీ,సహవికాస సంస్థ నుండి వచ్చిన ఇన్సూరెన్ డబ్బులు అన్నీ కలిపి 101763/- రూపాయలను ఈరోజు సంఘ కార్యలయంలో ఆదర్శ పురుషుల పొదుపు సమితి మందపల్లి గిర్ని బావి అధ్యక్షుడు కాగితాల జగన్నాధచారి సమితి ఉపాధ్యక్షుడు చీకటి నిరంజన్ కలిసి సభ్యుడు మేడి శ్రీనివాస్ నామిని మేడి విజయ కి అందజేయడం జరిగింది... సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఆదర్శ పురుషుల పొదుపు సమితి అధ్యక్షుడు కాగితాల జగన్నాధచారి మాట్లాడుతూ కుటుంబాన్ని పోషించే కుటుంబ పెద్ద అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి ఆర్థికంగా భారం కాకూడదనే మంచి సదుద్దేశంతో ప్రతీ సంవత్సరం సంఘములో ఉన్న ప్రతీ సభ్యుడికి భీమా సౌకర్యం కల్పించడం జరుగుంది.. సంఘంలోని ఏ సభ్యుడు మరణించినా ఆ కుటుంబంలో వారి నామినీకి 80,000/- ఇన్సూరెన్స్ తో పాటు ఆ సభ్యుడు సంఘములో చేసుకున్న పొదుపులు,వాటికి వచ్చిన బోనస్ వడ్డీడబ్బులను కలిపి సంఘ పాలక వర్గం ఆధ్వర్యంలో సభ్యుడి నామినికి అందజేయడంజరుగుతుందన్నారు..అందులో భాగంగానే ఇటీవల మరణించిన సంఘ సభ్యుడు మేడి శ్రీనివాస్ కుటుంబా 101763/- రూపాయలను ఈరోజు అందజేయడం జరిగిందన్నారు కాబట్టి ప్రతీ ఒక్కరు నెలలో సంపాదించే సొమ్ములో కేవలం ఒక్క రోజు సంపాదనైనా సంఘంలో పొదుపు చేసుకోవాలన్నారు...అలాగే కుంటపల్లి పరిధిలోని సంగెం గ్రామాల్లో 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు సంఘంలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు..

ఈ కార్యక్రమంలో సమితి ఉపాధ్యక్షుడు చీకటి కృష్ణ నిరంజన్సంగెం పర్యవేక్షకులు చిర్ర మొగిలిగారు చింతాకుల సురేందర్ రావుల శ్రీనివాస్ చిర్ర స్వరాజ్ మెట్టి పెళ్లి బాబు మాడిశెట్టి వీరస్వామిరావుల రమేష్ గాదే ఇంద్రయ్య వాసం నరేష్ చిర్రరాజు చిర్ర సంపత్ మరియు ఘనకులు కూచన కుమారస్వామిపాలకవర్గముతదితరులు పాల్గొన్నారు...

స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ



నవంబర్ 7 ప్రజావాణి న్యూస్/సంగెం పరకాల నియోజకవర్గం సంగెం మండల కేంద్రం లో మండల స్టీరింగ్ కమిటీ కన్వీనర్ పసుల రాజేందర్,రాజు కుమార్ స్వేరో ఆధ్వర్యం లో పోస్టర్ ఆవిష్కరణ ఒంటేరు చక్రి పరకాల నియోజకవర్గ కన్వీనర్ అధ్యక్షతన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఈ నెల 22 న హనుమకొండ జిల్లా కేంద్రం కాళోజీ కళాక్షేత్రం లో జరగబోయే స్వేరో ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి ఈ పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ పేర్ల లలిత రమేష్ . ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ స్వేరో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం లో స్వేరోస్ మరియు ప్రజా సంఘాల నాయకులు జ్ఞానసమాజం కోసం పనిచేసి సైనికులు అందరూ రావాలి అని చెప్పారు.విశిష్ట అతిథులుగా మాజీ సర్పంచ్ గుండేటి బాబు,మాజీ ఉప సర్పంచ్. శరత్ బాబు ,మండల యూత్ నాయకులు మునుకుంట్ల చంద్రశేఖర్ అక్షరం కోసం పని చేసే ఎకకైక ఉద్యమం స్వేరో ఉద్యమ అని పేర్కొన్నారు.,ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు మెట్టుపెల్లి సునీల్,ఎడ్ల వినోద్, మెట్టుపెల్లి శేఖర్,మెట్టుపెల్లి కుమార్,రాజశేఖర్,వార్డ్ మెంబెర్స్, మరియు యువ నాయ నాయకులు మరియు ప్రజా నాయకులు పాల్గొన్నారు

గడపగడపకు మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు

● మార్నింగ్ వాక్‌లో ప్రజలతో మమేకం.. సమస్యలపై తక్షణ పరిష్కారం





ప్రజావాణి భద్రాద్రి జిల్లా ప్రతినిధి నవంబర్ 7 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ. ఆదేశాల మేరకు అశ్వరావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు ఈరోజు ఉదయం 6 గంటల నుంచే మార్నింగ్ వాక్ కార్యక్రమంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అశ్వరావుపేట మున్సిపాలిటీ పరిధిలోని ఏ ఎస్ ఆర్ నగర్, డ్రైవర్ కాలనీ, హోసన్న మందిరం రోడ్డు, జంగారెడ్డిగూడెం మెయిన్ రోడ్డు తదితర ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించారు. ప్రజలు తెలిపిన సమస్యలను వెంటనే సంబంధిత మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పట్టణంలోని పలు బజారు ప్రాంతాల్లో వ్యాపారస్తులను, స్థానిక ప్రజలను కలిసి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇటీవల తుఫాన్ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొన్న ప్రాంతాలను సైతం సందర్శించి ప్రజల పరిస్థితులను తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిశుభ్రత మనందరి బాధ్యత. మన మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటే మండలం బాగుంటుంది.. మండలం బాగుంటే జిల్లా బాగుంటుంది.. జిల్లా బాగుంటే మన రాష్ట్రం బాగుంటుంది. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు చక్కటి సూచనలు చేశారు.ఎన్నికల తర్వాత కూడా ప్రజల మధ్యే నాయకులు.. స్థానికుల ప్రశంసలు ఉదయాన్నే తమ కాలనీలకు వచ్చి సమస్యలను అడిగి తెలుసుకుంటున్న మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు తీరుపై స్థానిక ప్రజలు, పెద్దలు హర్షం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా పలువురు స్థానికులు మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి ఎంతోమంది నాయకులు వస్తారని, కానీ ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకునే నాయకులు అరుదని అన్నారు. అయితే ఎమ్మెల్యే జారే ఆదినారాయణ. మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ బాబు.గెలిచిన తర్వాత కూడా ఉదయాన్నే తమ వార్డులకు వచ్చి ప్రజల సమస్యలను తెలుసుకోవడం అభినందనీయమని ప్రశంసించారు.ప్రజల వద్దకే పాలన.. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ ప్రాధాన్యం అనే విధంగా సాగుతున్న ఈ మార్నింగ్ వాక్ కార్యక్రమం ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు,.ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి ప్రమోద్, 10వ వార్డు కౌన్సిలర్ మిండా హరిబాబు. 19వ వార్డు కౌన్సిలర్ ఎస్.కె. నూర్జహాన్, 22వ వార్డు కౌన్సిలర్ నార్లపాటి దివాకర్, దండా బత్తుల రమేష్, తాడేపల్లి రవి, కానూరి మోహన్ రావు, దయాకర్, దోరేపల్లి కరుణ, పసుపులేటి మహేష్, అశ్వరావుపేట మున్సిపల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ పసుపులేటి ఫణింద్ర (నాని),స్థానిక ప్రజలు, వార్డు నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

బొడుప్పల్ లో వైభవంగా శని శాంతి హోమం

● లోకకల్యాణం,సర్వజనుల ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు

● పుట్టపాక సాయి వెంకట అభిలాష్ జ్యోతి స్వరూప్, పుట్టపాక ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో



మేడిపల్లి నవంబర్ 07(మన ప్రజావాణి) శని త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని సర్కిల్ కార్యాలయం ఎదురుగా ఉన్న శ్రీ శ్రీ శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానంలో శని శాంతి హోమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు.పుట్టపాక సాయి వెంకట అభిలాష్ జ్యోతి స్వరూప్,పుట్టపాక ప్రభాకర్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ విశేష ధార్మిక కార్యక్రమంలో వేదమంత్రోచ్ఛారణలు, హోమ క్రతువులతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.లోకకల్యాణం,సకల జనుల ఆయురారోగ్య ఐశ్వర్యాభివృద్ధి,సర్వలోక శాంతి,సమస్త జీవరాశుల సుఖసంతోషాలను ఆకాంక్షిస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రపంచమంతా సుభిక్షంగా వర్ధిల్లాలని,ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ సీతారామచంద్ర స్వామివారిని,పరివార దేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.భక్తుల జయజయధ్వానాలు, వేదమంత్రాల నడుమ ఆలయ ప్రాంగణం భక్తిపారవశ్యంతో మార్మోగింది.స్వామివారి దివ్య అనుగ్రహం సర్వజనులపై ఉండాలని, సమాజంలో శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని నిర్వాహకులు ఆకాంక్షించారు.

మెదక్ జిల్లా ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

● మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి రాజకీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ శేరీ సుభాష్ రెడ్డి





మెదక్ జిల్లా బ్యూరో నవంబర్ 7 ప్రజావాణి దీపావళి పండుగను పురస్కరించుకుని మెదక్ జిల్లా ప్రజలందరికీ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి రాజకీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శ్రీ శేరీ సుభాష్ రెడ్డి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే ఈ పర్వదినం ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు అందించాలని ఆకాంక్షించారు.ప్రతి ఇంటా ఆనందాల దీపాలు వెలగాలని, ప్రతి కుటుంబంలో సిరిసంపదలు వెల్లివిరియాలని, మెదక్ జిల్లా అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని కోరుకున్నారు.జిల్లా ప్రజలందరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య దీపావళి పండుగను సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ మరోసారి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

అందోల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

● ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి.. ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి



మన ప్రజావాణి । అందోల్ । నవంబర్ 07 । జిల్లా ప్రతినిధి దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని అందోల్ నియోజకవర్గ ప్రజలందరికీ మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి, చీకటిపై వెలుగు సాధించిన ఆధిపత్యానికి ప్రతీకగా నిలిచే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దీపావళి పండుగ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే ఈ పండుగ ప్రతి ఇంటా సంతోషాలను నింపాలని అన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, పట్టణాల ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

ప్రజల మధ్య ప్రేమాభిమానాలు, ఐక్యత, సోదరభావం మరింత బలపడాలని, సమాజంలో శాంతి, సామరస్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందుతూ, యువతకు మంచి భవిష్యత్తు, రైతులకు సంతోషం, కార్మికులకు ఉపాధి, పేద ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందాలని కోరుకున్నారు.

పండుగల సందర్భంగా ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని, చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరూ సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాలుష్యాన్ని తగ్గించే విధంగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

అందోల్ నియోజకవర్గ ప్రజలందరి ఇళ్లలో దీపావళి వెలుగులు నిండి, ప్రతి ఒక్కరి జీవితాల్లో సరికొత్త ఆశలు, ఆనందాలు, విజయాలు చేకూరాలని ఆకాంక్షిస్తూ మరోసారి నియోజకవర్గ ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ కార్యాలయం ప్రారంభం

● యువతలో సేవాభావం, నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యతను పెంపొందించాలి -- ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్



నల్లగొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణిమహాత్మా గాంధీ యూనివర్సిటీలో నేషనల్ సర్వీస్ స్కీమ్ (మీూం) కార్యాలయాన్ని ఈరోజు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య అల్తాఫ్ హుస్సేన్ గారు ప్రారంభించారు. యూనివర్సిటీ ఆంఫీథియేటర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, నాయకత్వ లక్షణాల పెంపునకు, సమాజం పట్ల బాధ్యతాయుతమైన దృక్పథాన్ని అలవర్చడానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఎన్ఎస్-ఎస్ ద్వారా విద్యార్థులను కేవలం విద్యావంతులుగానే కాకుండా, మంచి నడవడిక, క్రమశిక్షణ, సేవాభావం, మానవతా విలువలు కలిగిన భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో సామాజిక స్పృహను పెంపొందించి, సమాజానికి అవసరమైన సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థులకు ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, వ్యక్తిత్వ వికాసానికి ఎన్ఎస్ఎస్ వేదికగా నిలవాలని తెలిపారు. మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని అన్ని డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటు ఇంటర్మీడియట్ (ప్లస్ టూ) విద్యాసంస్థలకు కూడా ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలను విస్తరించేందుకు భవిష్యత్తులో కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సేవా దృక్పథం, ఐక్యత, సామాజిక సద్భావన పెంపొందడంతో పాటు యూనివర్సిటీకి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, యూనివర్సిటీ లో ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసి, అన్ని అనుబంధ కళాశాలల్లో సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, సేవాభావం పెంపొందించే దిశగా వినూత్న కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య అంజిరెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు విజయ్ కుమార్, అంజనేయులు, షరీఫ్, డాక్టర్ ఆనంద్, రమేష్ నాయక్, డాక్టర్ కిరణ్మయి తదితర ఎన్ఎస్ఎస్ అధికారులు, తెలుగు అధ్యాపకులు జి. నరసింహ, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఎన్ఎస్ఎస్ కార్యాలయం ప్రారంభం యూనివర్సిటీ విద్యార్థుల్లో సేవా స్ఫూర్తిని మరింత పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో సమాజాభివృద్ధికి దోహదపడే కార్యక్రమాలకు ఒక బలమైన వేదికగా నిలుస్తుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

దొంగ డాక్యుమెంట్ సృష్టించి మోసం చేశారంటూ ప్లాట్ యజమాని హజ్రా బేగం

ప్రజావాణి ప్రతినిధి. ఇబ్రహీంపట్నం ఇబ్రహీంపట్నం మున్సిపల్ రికార్డుల్లో మార్పులు చేసి, సదరు భూమిపై హక్కులు ఉన్నట్లుగా పత్రాలు సృష్టించినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలో అదే భూమిని ఇద్దరి వ్యక్తులు 18-12-2024 తేదీన డాక్యుమెంట్ నంబర్ 17300/2024 రిజిస్ట్రేషన్ చేసినట్లు సమాచారం. అయితే సదరు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లో సర్వే నంబర్, ప్లాట్ నంబర్ స్పష్టంగా పేర్కొనలేదని, అలాగే ఆ స్థలానికి వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం కూడా లేదని బాధితుల తరపున అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. 218 గజాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న బాధితురాలు మరోవైపు, సోమ పోచయ్యకు సంబంధించిన భూమిలో 218 గజాల స్థలాన్ని హజ్రా బేగం, భర్త మహమ్మద్ షకీల్, 25-10-2025 తేదీన కొనుగోలు చేసి చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు తెలిపారు. సదరు స్థలాన్ని స్వాధీనం చేసుకున్న అనంతరం తమ భూమికి రక్షణగా ప్రహారీ గోడ నిర్మించుకున్నారు. అయితే గత శుక్రవారం అర్ధరాత్రి సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు ఎలాంటి అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం ఇవ్వకుండా తమ స్థలంలోని ప్రహరీ గోడను కూల్చివేసినట్లు హజ్రా బేగం ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో తమకు ఆర్థిక నష్టం కలగడమే కాకుండా, కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమిపై తమ హక్కులకు భంగం కలుగుతోందని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ విషయమై ఇప్పటికే సంబంధించిన మున్సిపల్ కమిషనర్‌కు, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ప్యాక్స్ ఆధ్వర్యంలో మర్మాములలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

● ముఖ్య అతిథిగా కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి



మద్దూరు నవంబర్7, ప్రజా వాణి, మండలంలోని మర్మాముల గ్రామంలో ఫాక్స్ ఆధ్వర్యంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మర్మాముల గ్రామ సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ గౌడ్ తో కలిసి ఏఎంసి చేర్యాల మార్కెట్ కమిటి చైర్మన్ కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి,మరియు పాక్స్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ బోయిని శ్రీనివాస్ చేతుల మీదుగా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ చైర్మన్ బోయిన్ శ్రీనివాస్, పాక్స్ డైరెక్టర్లు ఉట్కూరి మల్లేశం, శ్రీనివాస్ ఫాక్స్ సీఈఓ శ్రీధర్, ఆత్మ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ రాష్ట్ర యూత్ రాకేష్ కృష్ణన్, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు ఆలేటి విష్ణు, యూత్ అధ్యక్షులు కుస బాను, మాజీ వైస్ ఎంపీపీ పెద్దవుట్ల భూపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వెల్ది లక్ష్మీ గోపాల్ రెడ్డి, గ్రామ చత్రపతి యూత్ అధ్యక్షులు యాచరేణి తిరుపతి, హమాలి అధ్యక్ష, కార్యదర్శులు బిక్షపతి , నర్సింలు ఫ్యాక్స్ కేంద్రం ఇన్చార్జిలు ఇండ్ల చంద్రమౌళి, గుర్రం గోవర్ధన్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన సర్పంచ్ కూరాకుల చిన రామయ్య



ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం నవంబర్ 07డవిదేవులపల్లి, మండలం గ్రామపంచాయతీ ?గ్రామ ప్రజలందరికీ అడవిదేవులపల్లి సర్పంచ్ కూరాకుల చిన రామయ్య దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. చీకట్లను పారద్రోలి వెలుగులను పంచే దీపావళి పర్వదినం ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలు, సిరిసంపదలు నింపాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామం అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో దూసుకుపోవడానికి ప్రజలందరి సహకారం ఎంతో కీలకమని, పండుగను అందరూ సంతోషంగా, సురక్షితంగా జరుపుకోవాలని సర్పంచ్ కోరారు.

కొండగట్టు ఆంజనేయ స్వామి చందనోత్సవ ఏర్పాట్లు ముమ్మరం

● క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఈఓ అంజనా రెడ్డి, ఈఈ రాజేష్



ప్రజావాణి న్యూస్ । కొండగట్టుకొండగట్టు, నవంబర్ 07: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కొండగట్టులో నిర్వహించనున్న శ్రీ స్వామి వారి చందనోత్సవ ఉత్సవాల ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో జరుగుతున్న వివిధ ఏర్పాట్లను, ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో చేపడుతున్న పనులను ఆలయ ఈఓ అంజనా రెడ్డి, ఈఈ రాజేష్ గారలు శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ముఖ్యంగా భక్తులకు కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు, తాగునీరు, పారిశుధ్యం, క్యూలైన్లు, వసతి తదితర ఏర్పాట్లపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. పనులు త్వరితగతిన, నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.చందనోత్సవానికి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈఓ సూచించారు.

భూముల రీ-సర్వేకు రైతులు సహకరించాలి

● మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావు



జైపూర్ ,నవంబర్ 7, మన సమగ్ర ప్రజావాణి:జైపూర్ మండల పరిధిలోని కాచనపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను శనివారం మంచిర్యాల రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) శ్రీనివాసరావు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని మద్దులపల్లి, కాచనపల్లి గ్రామాలను పైలట్ ప్రాజెక్టుగా భూముల రీ-సర్వే కోసం ఎంపిక చేసినట్లు తెలిపారు. ఇందులో భాగంగా ప్రాథమికంగా కాచనపల్లిలో సర్వే పనులను ప్రారంభించామని వెల్లడించారు. రైతులందరూ అధికారులకు పూర్తిస్థాయిలో సహకరించి, తమ భూముల సరిహద్దుల (హద్దుల) గుర్తింపు ప్రక్రియలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది పాల్గొన్నారు.

వెలుగుల పండుగకు భద్రతే తొలిమెట్టు

● ఆనందాల వేళ సురక్షిత దీపావళి జరుపుకుందాం



పెద్దపల్లి, నవంబర్ 06 (ప్రజావాణి):చీకట్లను పారద్రోలుతూ వెలుగులను నింపే దీపావళి పండుగను ప్రజలంతా సురక్షిత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని జీవీకే గ్రీన్ హెల్త్ సర్వీసెస్ 108 తెలంగాణ రాష్ట్ర ముఖ్య కార్యనిర్వహణాధికారి బి . సుధాకర్ సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీపావళి వేడుకలను ఉత్సాహంలో జరుపుకోవాలని చిన్నపాటి నిర్లక్ష్యం వహిస్తే సంబరం కాస్తా ప్రమాదానికి దారితీసే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.టపాసులు కాల్చే సమయంలో సింథటిక్, నైలాన్ దుస్తులకు దూరంగా ఉండి, ఒంటికి సరిపడే కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని సూచించారు.బహిరంగ ప్రదేశాలు: ఇళ్లు, విద్యుత్ వైర్లు, వాహనాలు లేని విశాలమైన బహిరంగ ప్రదేశాల్లోనే బాణసంచా కాల్చాలనీ సూచించారు. చిన్నపిల్లలను ఒంటరిగా టపాసులు కాల్చనివ్వకుండా పెద్దలు పక్కనే ఉండి పర్యవేక్షించాలనీ అన్నారు. చిన్నపాటి కాలిన గాయాలైతే వెంటనే సబ్బు లేదా ఐస్ వాడకుండా 15–20 నిమిషాల పాటు చల్లటి పారే నీటి కింద గాయాన్ని ఉంచాలని సూచించారు. అత్యధికంగా బాణసంచా కాల్చడం వల్ల దట్టమైన పొగతో శ్వాసకోశ సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లో అయిన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 108 అంబులెన్స్ లు అందుబాటులో ఉన్నాయని అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి, సంక్షేమమే మాప్రభుత్వ ధ్యేయం మంత్రి వాకిటి శ్రీహరి

మక్తల్ నియోజకవర్గం నవంబర్ 8 (ప్రజావాణి): మక్తల్ నియోజకవర్గం కృష్ణ మండలం ఇచ్చినమాట ప్రకారం 14 నెలల్లోనే గురజాల గ్రామానికి బీటీ రోడ్డు నిర్మాణం పూర్తి

మౌలిక వసతుల అభివృద్ధికి మక్తల్ నియోజకవర్గంలో రూ.35 నుంచి 40 కోట్ల నిధులు కేటాయింపు

కృష్ణ నుంచి గురజాల వరకు రూ. 2.కోట్ల,40 లక్షలతో నిర్మించిన బీటి రోడ్డును ప్రారంభించిన మంత్రి వాకిటి శ్రీహరి

రాజకీయాలు కేవలం ఎన్నికల వరకే పరిమితం కావాలని, ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి విషయంలో రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ప్రజాప్రతినిధుల బాధ్యతని స్పష్టం చేశారు. బీటీ రోడ్డును ప్రారంభించిన అనంతరం,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.గతంలో గురజాల గ్రామానికి రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన తర్వాతే గ్రామంలో అడుగుపెడతానని హామీ ఇచ్చానని,ఆ మాట ప్రకారం కేవలం 14 నెలల్లోనే రోడ్డు పనులను పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధిలో గురజాల రోడ్డు పనులకు ప్రాధాన్యత ఇచ్చి పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని పేర్కొన్నారు.మక్తల్ నియోజకవర్గం చిన్న ప్రాంతమైనప్పటికీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి సుమారు రూ.35 కోట్ల నుంచి రూ.40 కోట్ల వరకు నిధులు కేటాయించి పనులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యాలు మెరుగుపడితేనే ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందుతాయని అన్నారు.

సంక్షేమ పథకాల అమలులో ఎలాంటి రాజకీయ వివక్షకు తావులేదని మంత్రి స్పష్టం చేశారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ అనే తేడా లేకుండా పేదరికమే ప్రామాణికంగా అర్హులైన ప్రతి పేద







కుటుంబానికి ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ప్రజలందరి ప్రభుత్వమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు కేటాయించే నిధులు కూడా ప్రజలు చెల్లించే పన్నుల నుంచే వస్తాయని వివరించారు. రాష్ట్రాల హక్కులు, నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ వంటి మహనీయుల విగ్రహాల ఆవిష్కరణలు, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో రాజకీయాలు చేయడం సమంజసం కాదని మంత్రి అన్నారు. మహనీయుల ఆశయాలను గౌరవిస్తూ, గ్రామాల అభివృద్ధి కోసం వ్యక్తిగత విభేదాలు, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, అభివృద్ధి మరియు సంక్షేమాన్ని సమాన ప్రాధాన్యతతో ముందుకు తీసుకెళ్లడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, సంబంధిత అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అన్నోజిగూడలో ఘనంగా అలాయ్ బలాయ్...

● పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 అన్నోజిగూడ కురుమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అలాయ్--బలాయ్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య ముఖ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యే బీర్ల ఆయిలయ్యకు ఘన స్వాగతం పలికారు. కార్య క్రమంలో పాల్గొన్న కురుమ సంఘం నాయకులు , సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించారు. అలాయ్ బలాయ్ వంటి కార్య క్రమాలు కులమతాలకు అతీతంగా ప్రజల మధ్య సోదరభావం , ఐక్యత , ఆత్మీయతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. సంప్ర దాయాలు , సంస్కృతిని కాపాడుకుంటూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య ఆకాంక్షించారు.

ప్రతి ఇంటా ఆనంద దీపాలు వెలగాలి

● ముధోల్ తాలూకా ప్రజలకు మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ శుభాకాంక్షలు



నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, ముధోల్ నవంబర్ 7:- దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆనందాలు, వెలుగులు నింపాలని కాంగ్రెస్ పార్టీ ముధోల్ తాలూకా ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే నారాయణరావు పటేల్ ఆకాంక్షించారు. దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని తాలూకా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు వెల్లివిరియాలని, రైతులు, కార్మికులు, వ్యాపారులు, యువత అన్ని వర్గాల ప్రజలకు మంచి జరగాలని కోరుకున్నారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, మానవతా విలువలు పరిఢవిల్లాలని ఆకాంక్షించారు.

శ్మశానమే నీడగా బతుకుతున్న అమృతకు బండి సంజయ్ భరోసా!

- అమృత కష్టాలకు బండి స్పందన..
- రూ.50 వేల తక్షణ సాయం..!
- శ్మశానం నుంచి సొంతింటికి..
- అమృతకు డబుల్ బెడ్రూం ఇల్లు.
- అమృతకు వెంటనే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయండి
- జిల్లా కలెక్టర్‌ను కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్



రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి సొంత ఇల్లు లేక శ్మశానవాటికనే నివాసంగా మార్చుకుని, అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడితో కలిసి దుర్భర జీవితం గడుపుతున్న చందుర్తి మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన మర్రిపల్లి అమృతకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అండగా నిలిచారు.అమృత కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న ఆయన తక్షణ సాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ మొత్తాన్ని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ద్వారా బాధిత కుటుంబానికి అందజేశారు.అంతేకాకుండా జిల్లా కలెక్టర్ గరీమా అగర్వాల్‌తో ఫోన్‌లో మాట్లాడిన బండి సంజయ్.. అమృత కుటుంబం ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితిని వివరించారు. ఆమెకు తక్షణమే డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరు చేయాలని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు అనారోగ్యంతో బాధపడుతున్న కుమారుడితో కలిసి శ్మశానవాటికలో నివసిస్తున్న అమృత కుటుంబానికి అన్ని విధాలా అండగా నిలవాలని బండి సంజయ్ పార్టీ శ్రేణులను ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇల్లు మంజూరైన వెంటనే ఇంటికి అవసరమైన గృహోపకరణాలతోపాటు కుటుంబానికి సరిపడా నిత్యావసర సరుకులు అందించాలని సూచించారు.ఆపదలో ఉన్న కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయం అందించడంతోపాటు సొంత ఇంటి కల నెరవేర్చేందుకు బండి సంజయ్ చొరవ తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది.

కేజీబీవి ఆకస్మిక తనిఖీ...

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సమితి సభ్యురాలు సరిత.
- పాఠశాలలో సౌకర్యాలు, సమస్యలపై ఆరా.
- జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక ఫిర్యాదు పై స్పందించిన ఎస్పీ సీ ఆర్





యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 07

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల /కళాశాలను (మైనారిటీ) రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ సభ్య రాలు గోగుల సరిత శనివారం రోజు సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా బాలికలకు పాఠశాలలో కల్పించిన సౌకర్యాలు , బాలికలు ఎదుర్కొంటున్న సమస్య లను అడిగి తెలుసు కున్నారు. టీచర్ల హాజరు శాతం , వంటల నాణ్యత పై అసంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా కమిటీ సభ్యులు కొడారి వెంకటేష్ గతంలో రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ కు ఫిర్యాదు చేయడంతో కమీషన్ సభ్యురాలు సరిత పాఠ శాలను సందర్శించినట్లు తెలుస్తోంది.

విద్యార్థులు కమీషన్ సభ్యురాలికి లిఖిత పూర్వకంగా సమస్యలను వివరించి నట్లు తెలిసింది. కార్య క్రమంలో పాఠశాల టీచర్ సువర్ణ , బి ఆర్ బి కో– ఆర్డినేటర్ అనంతలక్ష్మి , చైల్డ్ లైన్ కో– ఆర్డినేటర్ దశరథ విద్యార్థులు పాల్గొన్నారు.

సన్ షైన్ పాఠశాలలో ఘనంగా దీపావళి పండుగ





నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి

చండూరు మున్సిపాలిటీ కేంద్రంలోని సన్ షైన్ పాఠశాలలో దీపావళి పండుగను పురస్కరించుకొని విద్యార్థినీ విద్యార్థులకు దీపావళి పండుగ ప్రాముఖ్యతను, విశిష్టతను పండగ జరుపుకునే కారణాలను తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ దీపావళి పండుగ అనేది చెడుపై మంచి సాధించిన విజయం అని చీకటి నుండి వెలుతురులోకి రావడం అని, కావున మనం కూడా కింది స్థాయి నుండి పై స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్, వైస్ ప్రిన్సిపాల్ వినయ్, తెలుగు ఉపాధ్యాయుడు రమేష్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో యాసంగిలో వరి సాగుకు దూరంగా ఉండాలి అందుబాటులో ఉన్న కొద్ది నీటి వనరులను పొదుపుగా వాడుకోవాలి -- మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్



నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణిఎల్‌నినో ప్రభావం కారణంగా యాసంగి సీజన్‌లో వర్షపాతం తగ్గి, నీటి లభ్యతపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ అధికారి పి. మల్లేష్ సూచించారు. శనివారం నాడు మండల పరిధిలోని కొండాపురం, నెర్మట గ్రామాలలో ఎల్ నినో నేపథ్యంలో ప్రజలకు అవగాహన పైన నిర్వహించిన ప్రత్యేక సభలకు హాజరయ్యి ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు సంభవించే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. భూగర్భ జలాలు తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, నీటి లభ్యత ఆధారంగానే పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. అధిక నీరు అవసరమయ్యే వరి పంటకు బదులుగా శనగ, జొన్న , పెసర, మొక్కజొన్న మినుము, వేరుశనగ వంటి ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు తమ భూముల స్వభావం, నేలలో తేమ, అందుబాటులో ఉన్న నీటి వనరులు, స్థానిక వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు. నీటి పొదుపు పద్ధతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులు అవగాహన పెంచుకోవాలని కోరారు. యాసంగి సాగులో నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం, పెట్టుబడి ఖర్చులను తగ్గించుకోవడం, వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను నివారించడం ప్రధాన లక్ష్యాలుగా రైతులు ముందుకు సాగాలని వ్యవసాయ అధికారి సూచించారు. పంటల ఎంపిక విషయంలో సందేహాలు ఉన్న రైతులు స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి తగిన సలహాలు తీసుకోవాలని తెలిపారు. రైతులు వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, నీటి లభ్యతకు అనుగుణంగా పంటలు సాగు చేసి నష్టాలను తగ్గించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు గిరి లింగస్వామి, నారపాక వసంత ధనయ్య, పంచాయతీ కార్యదర్శులు, ఉప సర్పంచ్లు పాలకవర్గం, ఇతర గ్రామస్థాయి అధికారులు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి

- సెయింట్ మేరీస్ హైస్కూల్ లో ఘనంగా వేడుకలు.
- కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి.
- ప్రిన్సిపాల్ వేణు.





ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి)గోవిందరావుపేట మండలం పస్రా సెయింట్ మేరీస్ హైస్కూల్‌లో దీపావళి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం మొత్తం పండుగ వాతావరణంతో కళకళలాడింది. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.
ముందుగా పాఠశాలలో ఏర్పాటు చేసిన దీపాల అలంకరణ, రంగవల్లులు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో వచ్చి వేడుకలకు మరింత శోభ తెచ్చారు.
ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి మాట్లాడుతూ.. దీపావళి పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని అన్నారు. చీకటిని పారద్రోలి వెలుగులు నింపే ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సంతోషాన్ని, శాంతిని తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ సంతోషంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.
ప్రిన్సిపాల్ వేణు విద్యార్థులకు దీపావళి పండుగ విశిష్టతను వివరించారు. దీపావళి అంటే కేవలం టపాసులు కాల్చడం కాదని, ప్రేమ, ఐక్యత, మానవత్వాన్ని పంచుకోవడమని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని కాలుష్యరహిత దీపావళిని జరుపుకోవాలని సూచించారు. బాణాసంచా వల్ల వచ్చే కాలుష్యం నుంచి పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొని వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు

- ఈ దీపావళి ప్రతి ఇంట్లో చీకటిని పారద్రోలి వెలుగులు నింపాలి -- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్లగొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి దీపావళి పండుగ పురస్కరించుకుని ప్రజలందరికీ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి ఇండ్లలో చీకట్లు తొలగిసుఖసంతోషాలు, విజయాలు వెల్లివిరియాలని, లక్ష్మీదేవి కటాక్షంతో ప్రతి కుటుంబం వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. చిన్నారులు టపాసులు కాల్చేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా పెద్దల సమక్షంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ.. సురక్షితంగా, పర్యావరణ హితంగా (గ్రీన్ క్రాకర్స్‌తో) ఈ దీపావళి వేడుకను జరుపుకోవాలన్నారు.

అందోల్ నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు



- దామోదర్ రాజనర్సింహ

మన ప్రజావాణి ; అందోల్ ; నవంబర్ 07 ; జిల్లా ప్రతినిధి చీకటిని పారద్రోలి వెలుగులు నింపే దీపావళి పర్వదినం సందర్భంగా అందోల్ నియోజకవర్గ ప్రజలందరికీ హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు.ఈ దీపావళి ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.ప్రజలందరి జీవితాల్లో కొత్త ఆశలు, ఆశయాలు చిగురించి, అభివృద్ధి, ఐక్యత, సోదరభావంతో సమాజం ముందుకు సాగాలని కోరుకుంటున్నాను.ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాల మధ్య సురక్షితంగా దీపావళి పండుగను జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ...అందరికీ దీపావళి శుభాకాంక్షలు

మఠంపల్లిలో ఘనంగా ఎం.ఎస్.ఎఫ్. గ్రామ కమిటీ ఏర్పాటు

- అధ్యక్షుడిగా తడిసిన విజయ్ మాదిగ ఎన్నిక.



హుజూర్‌నగర్ నవంబర్ 7 (ప్రజావాణి) మందకృష్ణ మాదిగ ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కేంద్రంలో మాదిగ విద్యార్థులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మఠంపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కాంపాటి సందీప్ మాదిగ, మఠంపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి ప్రవీణ్ మాదిగ ఆధ్వర్యంలో ఈ సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మఠంపల్లి గ్రామం లో మాదిగ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.
ఈ సమావేశంలో విద్యార్థుల సమస్యలపై చర్చించడంతో పాటు, విద్యార్థులలో సామాజిక చైతన్యం, హక్కుల సాధన కోసం ఎం.ఎస్.ఎఫ్.(మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్) గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.
మఠంపల్లి గ్రామ ఎమ్మెస్ఎఫ్ నూతన కమిటీ వివరాలు:
అధ్యక్షులు: తడిసిన విజయ్ మాదిగ.
ప్రధాన కార్యదర్శి: కాటేపల్లి సతీష్ మాదిగ.
ఉపాధ్యక్షులు: మంగళపల్లి ఏసుబాబు మాదిగ.
అధికార ప్రతినిధి: కేతేపల్లి నాగరాజు మాదిగ.
ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కాంపాటి సందీప్ మాదిగ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు కొత్తపల్లి ప్రవీణ్ మాదిగ మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు సంఘటితంగా ఉంటూ తమ హక్కుల సాధన కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు గ్రామస్తులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

ఎన్ జి కళాశాలలో అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం



నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణి నాగార్జున ప్రభుత్వ కళాశాల (అటానమస్) నందు 2026-27 విద్యా సంవ్సరానికి గాను ఖాళీగా ఉన్న యు.జి గణిత శాస్త్రం పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డా॥ సముద్రాల ఉపేందర్ తెలియజేసారు. పీ.జి లో 55 శాతం మార్కులు ఉన్నవారు అర్హులు యస్.సి, యస్.టి వారికి పీ.జి లో 50 శాతం మార్కులు ఉన్నవారు అర్హులు,పి.హెచ్.డి/నెట్/సెట్,బోధనా అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తి కల అభ్యర్థులు తమ యొక్క దరఖాస్తు ఫారాలను కళాశాల కార్యాలయములో తేది.10-11-2026 సాయంత్రం 4.00 గం॥ లోగా అందజేయ గలరని తెలియజేశారు. దరఖాస్తు లో తమ ఎస్సెస్సీ, ఇంటర్మీడియేట్, డిగ్రీ, పీజి, పిహెచ్.డి, నెట్, సెట్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, అనుభవ ధ్రువీకరణ పత్రాలు జిరాక్స్ కాపీలను జతచేయాలని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తేది. 11-11-2026 ఉదయం 10.30 గం॥లకు కళాశాల లో ఇంటర్వూకు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు.

నిర్లక్ష్యం చేస్తే సంబరం కాస్తా విషాదం

- సురక్షిత దీపావళే నిజమైన దీపావళి.
- పసర ఎస్సై తాజుద్దీన్.



ప్రజావాణి, ములుగు జిల్లా ప్రతినిధి, నవంబర్ 07దీపావళి అంటేనే వెలుగులు... ఆనందం... సంబరం... కానీ ఒక్క క్షణం నిర్లక్ష్యం చాలు, ఆ సంబరం కాస్తా కన్నీటిగా మారడానికి... అందుకే ఈ దీపావళిని సురక్షితంగా, జాగ్రత్తగా జరుపుకోవాలని గోవిందరావుపేట మండల ప్రజలకు పసర ఎస్సై తాజుద్దీన్ గట్టిగా హెచ్చరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పండుగ రోజు ఉత్సాహంలో పడి జాగ్రత్తలు మర్చిపోతే మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని, చిన్నపాటి పొరపాటు కూడా పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని స్పష్టం చేశారు.
టపాసులు కాల్చే ముందు ఇది గుర్తుపెట్టుకోండి...
సింథటిక్, నైలాన్ దుస్తులు వేసుకుని టపాసులు కాల్చడమంటే ప్రమాదాన్ని ఆహ్వానించడమేనని అన్నారు. ఒంటికి అంటుకునే దుస్తులకు దూరంగా ఉండి, ఒంటికి సరిపడే కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని గట్టిగా సూచించారు.
ఇళ్ల మధ్య, విద్యుత్ వైర్ల కింద, వాహనాల పక్కన బాణసంచా కాల్చడం వద్దని హెచ్చరించారు. ఇళ్లు, వైర్లు, వాహనాలు లేని విశాలమైన బహిరంగ ప్రదేశంలోనే టపాసులు కాల్చాలని తేల్చి చెప్పారు.
పిల్లల విషయంలో అస్సలు నిర్లక్ష్యం వద్దు...
చిన్నపిల్లలను ఒంటరిగా టపాసులు కాల్చనివ్వడం అంటే ప్రమాదానికి వదిలేయడమేనని అన్నారు. పెద్దలు పక్కనే ఉండి కంటికి రెప్పలా చూసుకోవాలని, పిల్లల భద్రత విషయంలో తల్లిదండ్రులు ఏమాత్రం నిర్లక్ష్యం చేయవద్దని హెచ్చరించారు.
కాలితే ఏం చేయాలి..?
కాలిన గాయాలైతే తొందరపడి సబ్బు, ఐస్ వాడి గాయాన్ని మరింత పెంచుకోవద్దని అన్నారు. వెంటనే 15-20 నిమిషాల పాటు చల్లటి నీటి కింద గాయాన్ని ఉంచాలని, గాయం తీవ్రంగా ఉంటే ఆలస్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని సూచించారు.అత్యధికంగా బాణసంచా కాల్చి దట్టమైన పొగను సృష్టిస్తే శ్వాసకోశ సమస్యలు తప్పవని, ముఖ్యంగా చిన్నపిల్లలు, వృద్ధులు, అస్తమా రోగులు ఇబ్బంది పడతారని హెచ్చరించారు.
ఎలాంటి అత్యవసర పరిస్థితి ఎదురైనా భయపడవద్దని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 108 అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయని, వెంటనే 108 కు కాల్ చేసి సేవలు వినియోగించుకోవాలని గోవిందరావుపేట మండల ప్రజలకు పిలుపునిచ్చారు.

దీపావళి కానుకగా విలేకరులకు గారెల పంపిణీ

- చిన్నంబావి మండల విలేకరులకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నాయకులు



చిన్నంబావి ప్రజావాణి :నవంబర్ 7చిన్నంబావి: దీపావళి పండుగను పురస్కరించుకుని చిన్నంబావి మండలానికి చెందిన విలేకరులకు బీజేపీ నాయకులు గారెలను పంపిణీ చేసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పండుగ వేళ ఆప్యాయతను పంచుకుంటూ విలేకరులతో కొద్దిసేపుఆత్మీయంగా ముచ్చటించారు.ఈ సందర్భంగా కొల్లాపూర్ బీజేపీ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్ రావు, చిన్నంబావి బీజేపీ మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ జగ్గారెడ్డి, శ్రీధర్ రెడ్డి, సంపత్ కుమార్, గోపాల్ తదితరులు మండలవిలేకరులకు దీపావళి కానుకగా గారెలనుఅందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతిఒక్కరిజీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలనిఆకాంక్షించారు. సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోక ీతీసుకువస్తూప్రజలకు,ప్రభుత్వానికిమధ్యవారధిగాపనిచేస్తున్న విలేకరుల సేవలను అభినందిం చారు. పండుగ సందర్భంగా తమనుగుర్తించి కానుకలుఅందజేసినబీజేపీ నాయకులకు మండల విలేకరులు కృతజ్ఞతలు తెలిపారు.

కూకట్‌పల్లి ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన వడ్డేపల్లి రాజేశ్వరరావు

- చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి.. ప్రతి ఇంటా ఆనందాల వెలుగులు నిండాలి



కూకట్‌పల్లి, నవంబర్ 7 (ప్రజావాణి):దీపావళి పండుగను పురస్కరించుకుని కూకట్‌పల్లి నియోజకవర్గ ప్రజలందరికీ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఆకాంక్షించారు.
చెడుపై మంచి సాధించిన విజయానికి, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పర్వదినాన్ని ప్రజలందరూ కుటుంబ సభ్యులతో, స్నేహితులతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సూచించారు.
కూకట్‌పల్లి నియోజకవర్గంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని, సమాజంలో ప్రేమాభిమానాలు, ఐక్యత, సోదరభావం మరింత పెంపొందాలని వడ్డేపల్లి రాజేశ్వరరావు ఆకాంక్షించారు. ప్రతి ఇంటా దీపాల వెలుగులు విరజిమ్ముతూ, ప్రతి ఒక్కరి జీవితాల్లో నూతన ఆశలు చిగురించాలని కోరుకుంటూ మరోసారి ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.
వడ్డేపల్లి రాజేశ్వరరావు
బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,
కూకట్‌పల్లి నియోజకవర్గం.

వేగవంతంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఎలక్ట్రానిక్ పనులు





ప్రజావాణి నవంబర్ 7 కమలాపూర్ మండల కేంద్రంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద జరుగుతున్న ఎలక్ట్రానిక్ పోల్స్ నిర్మాణం మరియు హౌస్ వైరింగ్ పనులు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి ఎంపీడీవో గుండె బాబు పరిశీలించి ఎలక్ట్రికల్ కాంట్రాక్టుకు తగు సూచనలు చేయనంది అధికారులు బ్యాలెన్స్ పనులు పూర్తి కాబడి లబ్ధిదారులకు అన్ని సౌకర్యాలు సమకూర్తాయని తెలపనైంది ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలనలో ప్రణవ్ బాబు కృష్ణ తో పేదల సొంతింటి కల నెరవేరినందుకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ ఝాన్సీ రాణి ఆనందం వ్యక్తం చేశారు

బాధిత కుటుంబాలను మరియు అనారోగ్యంతో విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ సీనియర్ నాయకుడి ని ఎమ్మెల్యే పరామర్శ.



పెద్దవంగర నవంబర్ 07 ప్రజావాణి పెద్దవంగర, ఉప్పరిగూడెం గ్రామాల్లో పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి పర్యటించి మృతుల కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడిని పరామర్శించారు.ఈ సందర్భంగా పెద్దవంగర గ్రామంలో ఇటీవల మృతి చెందిన బంగారి వెంకన్న , చిలుక బుచ్చమ్మ , వల్లపు రామస్వామి నివాసాలకు వెళ్లి వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి మృతికి ప్రగాఢ సంతాపం తెలియజేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, ఈ కష్ట సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.అదేవిధంగా ఉప్పరిగూడెం గ్రామ సర్పంచ్ భర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుంపాల శ్యామ్ అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని ఆకాంక్షించారు.ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ముద్దసాని పారిజాత సురేష్ , స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచితంగా పూజా సామాగ్రి పంపిణీ

- హిందూ బంధువులందరూ సద్వినియోగం చేసుకోవాలి దానధర్మా చారిటబుల్ ట్రస్టు జిల్లా ఇన్చార్జి గిద్ద కొండయ్య



ప్రజావాణి భద్రాద్రి జిల్లా ప్రతినిధి నవంబర్ 7భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామం దానధర్మా చారిటబుల్ ట్రస్టు భద్రాద్రి జిల్లా ఇన్చార్జ్ గిద్దా కొండయ్య మాట్లాడుతూ, హిందూ బంధువులకు తెలియజేయునది ఏమనగా దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ ఫౌండర్ ఊటుకూరి వెంకట్ ఆధ్వర్యంలో.కార్తీక మాసం పురస్కరించుకొని తెలంగాణ ఆంధ్ర రెండు రాష్ట్రాలలో దాతల సహాయ సహకారాలతో ఎస్సీ ఎస్టీ గ్రామాలలో ఎటువంటి పూజకు నోచుకోని హిందూ దేవాలయాలలో 2000 దేవాలయాలకు కార్తీక మాస పూజా సామాగ్రి జిల్లాల వారీగా కమిటీ సభ్యులకు ఇచ్చి దేవాలయాలకు అందజేయడం జరుగుతుందని. నా ద్వారా108 దేవాలయాలకు ఇచ్చి మండలాల వారీగా దేవాలయాలకు అందజేయమని చెప్పటం జరిగిందని కావున ఈ పూజా సామాగ్రి కావలసినవారు నన్ను సంప్రదించి పూజా సామాగ్రితీసుకొని ఈ నెల రోజులు మీ దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి మన హిందూ సంప్రదాయం దేవాలయాల అభివృద్ధికి సహకరించి, హిందూ దేవాలయాలను మరింత అభివృద్ధి చేయాలని అన్నారు,

ప్రతి ఇంటికి ఇంకుడు గుంత అవసరం.



మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.మంథని మండలం కన్నాల గ్రామంలో వి బి జి రామ్ జి భాగంగా ఫాం పండును గ్రామ సర్పంచి గుడిసె గట్టయ్య యాదవ్ ప్రారంభించడం జరిగింది. జలసిరిలో భాగంగా గ్రామానికి చెందిన రైతు నీరటి గట్టయ్య తవ్వించుకునేందుకు ముందుకు రావడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ఎలినోవో ఉంది కాబట్టి ప్రతి నీటి బొట్టు ను ఒడిసిపెట్టాలని గ్రామ ప్రజలను కోరారు అనంతరం మంథని ఎంపీడీవో శ్రీజా రెడ్డి మాట్లాడుతూ ఫాం ఫండ్ తవ్వించుకున్నందుకు ముందుకు వచ్చిన గ్రామ రైతులు ప్రత్యేకంగా అభినందించారు ప్రతి ఒక్కరూ ఫాం ఫండ్ ఇంకుడు గుంతలు కట్టించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుడిసె గట్టయ్య యాదవ్ గ్రామ సర్పంచ్ మంథని ఎంపీడీవో శ్రీజా రెడ్డి ఏపీఓ సదానందం టెక్నికల్ అసిస్టెంట్ ఓంకార్ గ్రామ కార్యదర్శి కెశెట్టి మధుకర్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ గ్రామస్తులు పోయిల శ్రీనివాస్ గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు

ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డిని కలిసిన పోలీసులు...

- దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపిన పోలీసులు.



యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి నవంబర్ 07 భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని క్యాంప్ కార్యాలయంలో పలువురు పోలీస్ అధికారులు శనివారం రోజు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా భువనగిరి డీఎస్పీ రవీందర్ , బీబీ నగర్ సీఐ సూర్యా నాయక్ , భువనగిరి పట్టణ సీఐ వెంకటేశ్వర్లు , భువనగిరి రూరల్ సీఐ చంద్రబాబు , మహిళా పోలీస్ స్టేషన్ సీఐ అర్జునయ్య , రూరల్ ఎస్ఐ అనిల్ లు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని కలిసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ అధికారులు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోకుండా కఠినంగా వ్యవహరించాలని , శాంతి భద్రతల విషయంలో ఎలాంటి రాజీ పడకుండా, అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడే వారి పై కఠిన చర్యలు తీసు కోవాలని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ , ప్రజలకు భద్రత , సమ్మకం కల్పించేలా పోలీసులు విధులు నిర్వహించాలని ఎమ్మెల్యే సూచించారు.

హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్.



హుజూర్‌నగర్ నవంబర్ 7 (ప్రజావాణి) శనివారం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సేవలు, వివిధ విభాగాల పనితీరును పరిశీలించారు.రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, వైద్యులు, ఆసుపత్రి సిబ్బందితో సమావేశమయ్యారు.రోగులకు మెరుగైన వైద్య సేవలు, మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

చిన్న శంకరంపేట ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

- మాజీ జెడ్పీటీసీ పట్లూరి మాధవి రాజు





మెదక్ జిల్లా బ్యూరో , నవంబర్ 7 , మన ప్రజావాణి దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, దీపాల కాంతుల్లా ప్రతి ఇంటా ఆనందం, ఐశ్వర్యం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పట్లూరి రాజు ఆకాంక్షించారు.ఈ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులు, కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేట్ రంగ ఉద్యోగులు, వ్యాపారులు, సమాజంలోని వివిధ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు కలగాలని కోరుకున్నారు.మన పండుగలు కేవలం సంప్రదాయాలకు ప్రతీకలు మాత్రమే కాకుండా, సమాజంలో ఐకమత్యం, సోదరభావం, ప్రేమానురాగాలను పెంపొందించే గొప్ప సంస్కృతికి ప్రతిబింబాలని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆశలు, ఆశయాలు, విజయాల వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

- వీబీజీ రామ్‌జీ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలి -- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
- కాలువల పూడికతీత పనులను నాణ్యతతో పూర్తి చేయాలి.. కూలీల సంఖ్యను పెంచాలి







ఓదెల, పెద్దపల్లి జిల్లా, ప్రజావాణి ప్రతినిధి:గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితో పాటు కూలీలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో అమలు చేస్తున్న వీబీజీ రామ్‌జీ పథకాన్ని అధికారులు సమర్థవంతంగా వినియోగించుకొని ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆదేశించారు. గ్రామాల్లో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని సూచించారు.శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఓదెల మండలంలో విస్తృతంగా పర్యటించారు. మండలంలోని గోపరపల్లి, హరిపురం గ్రామాల్లో వీబీజీ రామ్‌జీ పథకం కింద చేపడుతున్న ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతి, కూలీల హాజరు, పనుల నాణ్యత, అధికారుల పర్యవేక్షణ తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఓదెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని సందర్శించి పథకం అమలు తీరును, కార్యాలయ నిర్వహణను, వివిధ పనుల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న సాగునీటి కాలువల పూడికతీత పనులను నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కాలువల్లో పేరుకుపోయిన పూడికను తొలగించడం ద్వారా నీటి ప్రవాహానికి ఆటంకాలు తొలగి రైతులకు సాగునీరు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. చేపట్టిన పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు.ప్రతి గ్రామంలో స్థానిక అవసరాలను గుర్తించి ఉపాధి హామీ పథకం కింద చేపట్టదగిన పనులపై సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి దోహదపడే పనులను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయ భవనాలు, మహిళా సంఘాల భవనాల నిర్మాణాలను వేగవంతం చేసి అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

ఉపాధి హామీ పనులకు ప్రతిరోజూ హాజరయ్యే కూలీల సంఖ్యను మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. గ్రామాల్లో కూలీలకు అందుబాటులో ఉన్న పనులపై విస్తృతంగా అవగాహన కల్పించి ఎక్కువ మంది పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. పనులు జరిగే ప్రాంతాల్లో కూలీలకు తాగునీరు, నీడ వంటి కనీస సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని తెలిపారు.

అదేవిధంగా కూలీల హాజరు నమోదు, మస్టర్ రోల్స్ నిర్వహణ, పనుల కొలతలు, నిధుల వినియోగంలో పూర్తి పారదర్శకత పాటించాలని సూచించారు. ప్రభుత్వ నిధులు సక్రమంగా వినియోగించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రతి పనిని క్షేత్రస్థాయిలో తనిఖీ చేస్తూ నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు.

మండలంలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పనుల అమలుపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన లక్ష్యాలను సకాలంలో సాధించాలని, గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులతో పాటు కూలీలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఎంపీడీవో అనిల్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ దిలీప్ జన్మదిన వేడుకలు

- మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ పుట్టినరోజు సందర్భంగా పట్టణ పరిధిలోని ఆటో డ్రైవర్ అన్నలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన చైర్మన్





జమ్మికుంట నవంబర్ 7 ప్రజా వాణి)జమ్మికుంట పట్టణ పరిధిలోని ఆటో డ్రైవర్ సోదరులకు తన పుట్టినరోజు సందర్భంగా ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించిన మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ మాట్లాడుతూ ఈరోజు నా జన్మదిన సందర్భంగా పట్టణంలో ఉన్నటువంటి ఆటో అన్నలకి, కుటుంబ సభ్యులందరికీ కూడా ఒక మంచి కార్యక్రమం చేయాలని గెలాక్సీ అనే ఒక ఇన్సూరెన్స్ ద్వారా ప్రమాద బీమా ఐదు లక్షల రూపాయల కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగింది దీన్ని తీసుకోవడానికి కారణం మా తమ్ముడు చింటూ నాన్న చొక్కారపు శ్రీనివాస్ ఆటో డ్రైవర్గా ఉండేవారు ప్రమాద వశాత్తు ఆయన ఆటో బోల్తా పడి మృతి చెందడం తీరా సమయానికి మేం చూస్తే దానికి ఇన్సూరెన్స్ లేదు అంటే ఈరోజు ఒక చిన్న కుటుంబం చతికిలబడిపోయే పరిస్థితి ఉంటది ఒక ఇన్సూరెన్స్ అనేది ఆ కుటుంబానికి మనం ఇచ్చే ఒక భరోసా మన బాధ్యతగా ఈ రోజు ఈ కార్యక్రమాన్ని చేయాలని చెప్పి నిన్న అనుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మా మిత్రులు మేకల సాగర్ రెడ్డి మిత్రులు జక్కే శివ తమ్ముడు చింటూ అందరం కలిసి ఈ కార్యక్రమాన్ని చేద్దాం అని అనుకోవడం జరిగింది రోజు ఉదయం మనం రోడ్డు మీదకి వెళ్లి మళ్ళీ తిరిగి వస్తాం క్షేమంగా రావాలని కోరుకుంటాం కానీ చింటూ వాళ్ళ నాన్న లాగా అనుకోని పరిస్థితుల్లో జరిగిన సంగతి జరిగినప్పుడు ఇన్సిడెంట్స్ లేకపోవడం వల్ల ఆ కుటుంబం చాలా ఇబ్బంది పడ్డది అందుకనే మిత్రుల సలహాల తోటి ఈరోజు ఈ కార్యక్రమం జరగడం జరిగిందిఇక్కడున్నటువంటి ఆటో యూనియన్ సభ్యులందరికీ కూడా పట్టణంలో ఏ ఒక్కరు కూడా ఇన్సూరెన్స్ లేకుండా ఉండద్దు అందరినీ కూడా ఈ యూనియన్ అధ్యక్షులు ఫాలోఅప్ చేసి ఈ గెలాక్సీ చేస్తున్నటువంటి కార్య క్రమంలో అందరూ కూడా పాల్గొనేటట్టు అందరికీ కూడా ఇన్స్యూరెన్స్ పూర్తి అయ్యేంత వరకు కూడా ఎవరైనా ఒకరు బాధ్యత తీసుకోండి నా పుట్టినరోజు సందర్భంగా ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి తమ్ముడు చింటూ కి సాగర్ రెడ్డికి శివ కి అందరికీ కూడా కార్యక్రమంలో ఏర్పాటులో పాల్గొన్న అందరికి కూడా పేరు పేరున నాకు ధన్యవాదాలు అని తెలిపారు

ఈ నెల 10న జరిగే మాదిగ విద్యార్థి సమాఖ్య ఆత్మకూరు మండల నూతన కమిటీ ఎన్నికలను విజయవంతం చేయాలి

- మాదిగ విద్యార్థులకు యం. ఆర్ .పి .ఎస్ జిల్లా కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ పిలుపు



ప్రజావాణి:ఆత్మకూరు, నవంబర్ 7:మాదిగ విద్యార్థుల హక్కుల సాధన, విద్యా రంగంలో సమాన అవకాశాల కల్పన, సామాజిక చైతన్యం కోసం ప్రతి విద్యార్థి ఉద్యమంలో భాగస్వామి కావాలని ఎంఆర్‌పీఎస్ హనుమకొండ జిల్లా కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. ఈ నెల 10వ తేదీన ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించనున్న మాదిగ విద్యార్థి సమాఖ్య (ఎంఎస్ఎఫ్) నూతన మండల కమిటీ ఎన్నికల కార్యక్రమాన్ని మాదిగ విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.మహాజన నేత, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు నూతన మండల కమిటీల ఎన్నికల ప్రక్రియలో భాగంగా శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో ఎంఆర్‌పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఆత్మకూరు మండల ఇన్‌చార్జి నద్దునూరి రఘు మాదిగ, కో-ఇన్‌చార్జి అర్షం సుధాకర్ మాదిగ, మండల అధ్యక్షుడు కోడెపాక రాజు మాదిగ ఆధ్వర్యంలో జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఆర్‌పీఎస్, ఎంఎస్‌పీ హనుమకొండ జిల్లా కో-ఇన్‌చార్జిలు తడుగుల విజయ్ మాదిగ, బండారి సురేందర్ మాదిగ హాజరయ్యారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మాదిగ విద్యార్థులు విద్యతో పాటు సామాజిక చైతన్యాన్ని అలవర్చుకొని, తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సూచించారు. ప్రతి గ్రామంలో మాదిగ విద్యార్థులతో సమావేశాలు నిర్వహించి, విద్యార్థులను సమాఖ్యలో భాగస్వాములను చేయాలని, గ్రామస్థాయిలో పటిష్టమైన కమిటీలను ఏర్పాటు చేయాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు.

మాదిగ విద్యార్థుల ఐక్యతే ఉద్యమానికి బలమని, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని వారు పేర్కొన్నారు. సంఘటితంగా ఉన్నప్పుడే విద్యా, సామాజిక, రాజకీయ రంగాల్లో తగిన గుర్తింపు సాధ్యమవుతుందని తెలిపారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేసి, భవిష్యత్తులో హక్కుల సాధన ఉద్యమానికి బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు.

ఈ నెల 10న జరిగే ఆత్మకూరు మండల నూతన కమిటీ ఎన్నికలు కేవలం కమిటీ ఎంపికకే పరిమితం కాకుండా, మాదిగ విద్యార్థుల ఐక్యతకు, చైతన్యానికి నిదర్శనంగా నిలవాలని నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల నుంచి మాదిగ విద్యార్థులు, యువకులు, ఉద్యమ అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో ఎంఆర్‌పీఎస్ సీనియర్ నాయకులు పెరుమాండ్ల శ్రీనివాస్ మాదిగ, కుక్కముడి కుమారస్వామి మాదిగ, అర్షం పవన్ మాదిగ, మాదాసి అనిల్ మాదిగ, సంఘీ రాజు మాదిగ, మాసి శ్రావణ్ మాదిగ, మాదాసి యాకూబ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమ వివరాలు:
తేదీ: నవంబర్ 10, 2026
సమయం: ఉదయం 10 గంటలకు
వేదిక: ఆత్మకూరు మండల కేంద్రం, హనుమకొండ జిల్లా

ఘనంగా మున్సిపల్ చైర్మన్ జన్మదిన వేడుకలు

- బొమ్మల గుడి శివాలయంలో ప్రత్యేక పూజలు
- శ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో జన్మదిన వేడుకలు





జమ్మికుంట నవంబర్ 7 (ప్రజావాణి)జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి లో రక్తదాన శిబిరంశ్రీ సత్య సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో మరియు బొమ్మల గుడి శివాలయంలోపలుకార్యక్రమాలుయువ నాయకులు యంగ్ అండ్ డైనమిక్ లీడర్ ప్రజల మనిషి అనునిత్యం ప్రజా సేవలో రాత్రి పగలు అని తేడా లేకుండా ప్రతి కుటుంబంలో కొడుకుల అనునిత్యం ప్రజాసేవలో ప్రతి కార్యక్రమంలో ముందుండే నాయకుడు జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి రక్తదాన శిబిరం మరియు శ్రీ సాయి మానసిక వికలాంగుల పాఠశాలలో విద్యార్థుల మధ్యలో కేక్ కట్ చేసి స్వీట్లు భోజనం పండ్లు పంపిణీ చేసి మున్సిపల్ ఆవరణలో మొక్కలు నాటి,అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ బొమ్మల గుడి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఉన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టడం జరిగింది..

గడువు ముగిసిన కూల్ డ్రింక్స్ విక్రయం

- జనుల ప్రాణాలతో చెలగాటం
- ఆఫర్స్ పేరుతో మరింత మోసం

అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్ నవంబర్ 07:మండల వ్యాప్తంగా పలు వ్యాపార సముదాయాలు, కిరాణా షాపులు, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు మరియు పాన్ షాపుల్లో గడువు ముగిసిన (ఎక్స్‌పైరీ అయిపోయిన) సీతాకాలపు నిల్వ కూల్ డ్రింక్స్, ఎనర్జీ డ్రింక్స్‌ను యథేచ్ఛగా విక్రయిస్తుండటం స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోందివినియోగదారుల ప్రాణాల కంటే తమ వ్యాపార లాభాలే ముఖ్యమనుకునే కొందరు స్వార్థపరుల వైఖరి వల్ల సామాన్య ప్రజలు తీవ్ర అనారోగ్యం పాలయ్యే ప్రమాదం ఏర్పడింది.

లాభాపేక్షే పరమావధి.. విచ్చలవిడిగా నిల్వ సరుకుల అమ్మకాలు! వేసవి కాలంలో మిగిలిపోయిన స్టాక్‌ను, గడువు తీరిపోయిన విషయాన్ని గోప్యంగా ఉంచి వ్యాపారులు వినియోగదారులకు అంటగడుతున్నారు. ప్రధానంగా మెయిన్ సెంటర్ పరిసరాలు, పాఠశాలలు, కళాశాలల సమీపంలోని షాపుల్లో ఈ తరహా విక్రయాలు ఎక్కువగా సాగుతున్నాయి. శీతల పానీయాలు శరీరానికి హానికరమని వైద్యాధికారులు పదేపదే ప్రచారం చేస్తున్నప్పటికీ, కనీస బాధ్యత లేకుండా ఎక్స్‌పైరీ తేదీ దాటిన పానీయాలను విక్రయించడం గమనార్హం.

బాధితుల్లో పిన్నలు, పెద్దలు.. ప్రమాదంలో గ్రామీణులు!



ఈ పాడైపోయిన కూల్ డ్రింక్స్ బారిన పడి చిన్న పిల్లల నుంచి వయోవృద్ధుల వరకు ప్రతి ఒక్కరూ ప్రమాదంలో పడుతున్నారు.

వ్యాపారుల బాధ్యతారాహిత్యం : కూల్ డ్రింక్స్ తాగడం వల్ల కలిగే తీవ్రమైన దుష్ప్రభావాలు తెలిసినప్పటికీ, కొందరు నిర్వాహకులు కొద్దిపాటి కమిషన్ల కోసం ప్రజల ఆరోగ్యంతో వ్యాపారం చేస్తున్నారు.

అమాయకత్వంతో కొనుగోళ్లు: గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చేవారు, చదువు రానివారు, త్వరితగతిన కొనుగోలు చేసే చిన్నపిల్లలు బాటిళ్లపై ఉండే తయారీ (Mfg), గడువు ముగిసే (Expiry) తేదీలను గమనించలేకపోతున్నారు. దీనిని ఆసరాగా చేసుకుని వ్యాపారులు పాత స్టాక్‌ను వదిలించుకుంటున్నారు.

వైద్య నిపుణుల హెచ్చరికలు -- తీవ్ర అనారోగ్య ముప్పు:

గడువు ముగిసిన రసాయనిక పానీయాలు తీసుకోవడం వల్ల కలిగే ప్రమాదాలపై స్థానిక వైద్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఫుడ్ పాయిజనింగ్ : బాటిళ్లలోని ద్రావణాలు విచ్ఛిన్నమై విషపూరితంగా మారడం వల్ల తీవ్రమైన వికారం, వాంతులు, విరేచనాలు సంభవించి డీహైడ్రేషన్ బారిన పడతారు.

జీర్ణకోశ సమస్యలు: కడుపులో తీవ్రమైన మంట, అల్సర్లు, అమ్లత్వం (అసిడిటీ) పెరిగి జీర్ణవ్యవస్థ దెబ్బతింటుంది.

అవయవాలపై ప్రభావం : సుదీర్ఘ కాలం నిల్వ ఉన్న కృత్రిమ రసాయనాలు, రంగులు శరీరంలోకి చేరడం వల్ల మూత్రపిండాలు (కిడ్నీలు), కాలేయం (లివర్) పనితీరుపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుంది.ఆహార భద్రతా అధికారులు తక్షణమే స్పందించాలి!

మండల కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రధాన గ్రామాల్లో ఉన్న దుకాణాలపై ఆహార భద్రతా అధికారులు (Food Safety Officers),సంభంధిత సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించి గడువు తీరిన సరుకులు విక్రయించే దుకాణాల సీజ్ చేయడంతో పాటు, వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నారు. అలాగే ప్రతి దుకాణదారుడు తమ షాపుల్లోని ఎక్స్‌పైరీ సరుకులను తక్షణమే తొలగించేలా చర్యలు తీసుకోవాలని, వినియోగదారులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కాట్రపల్లిలో పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి.. 9 మంది అరెస్ట్

- హుజూరాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి చేశారు.

హుజూరాబాద్ రూరల్:హుజూరాబాద్ మండలంలోని కాట్రపల్లి గ్రామంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న పేకాట స్థావరంపై పోలీసుల ఆకస్మిక దాడి చేశారు. కాట్రపల్లి శివారులో పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు హుజూరాబాద్ టౌన్ సీఐ కరుణాకర్ వెల్లడించారు. ?పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాట్రపల్లి గ్రామంలో కొందరు వ్యక్తులు రహస్యంగా పేకాట స్థావరం ఏర్పాటు చేసి జూదం నిర్వహిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు ఈ దాడి చేపట్టారు. సంఘటనా స్థలంలో పేకాడుతూ పట్టుబడ్డ తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.11,400 నగదుతో పాటు 9 సెల్‌ఫోన్లు, 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు సీఐ తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీశ్ రావు



ప్రజావాణి,నంగునూరు నవంబర్ 07:సిద్దిపేట జిల్లా నంగునూరు మండలంలోని ఘణపూర్, అప్పలాయచెరువు గ్రామాల్లో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు శనివారం పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘణపూర్ గ్రామానికి చెందిన నంగునూరి అంకూష్ అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ గణపురం సాయిలుతో కూడా మాట్లాడారు.అనంతరం అప్పలాయచెరువు గ్రామ సర్పంచ్ పెద్దమ్మల సత్యం ముదిరాజ్ బ్రెయిన్ స్ట్రోక్‌తో చికిత్స పొందుతూ మృతి చెందడంతో ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సత్యం కుమార్తెల విద్యాభ్యాసానికి సంబంధించిన ఖర్చులను తాను భరిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ రాగుల సారయ్య, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, సొసైటీ చైర్మన్లు కోల రమేశ్ గౌడ్, ఎల్లంకి మహిపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆనగోని లింగం గౌడ్‌తో పాటు పలువురు తాజా, మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్, బీఆర్ఎస్వీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలి.. దీపావళి శుభాకాంక్షలు తెలిపిన హరీశ్ రావు



ప్రజావాణి, నంగునూరు, నవంబర్ 07: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా, చీకటిని పారద్రోలుతూ వెలుగులు నింపే పండుగగా దీపావళికి హిందూ సంస్కృతి, సంప్రదాయాల్లో విశిష్టమైన స్థానం ఉందని పేర్కొన్నారు. దీపాల కాంతులతో ప్రతి ఇంటా ఆనందం, ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ దీపావళి పండుగ ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరి ఇంటా సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని కోరుకున్నారు. లక్ష్మీనారాయణుల అనుగ్రహంతో జిల్లా ప్రజలందరికీ అన్నింటా శుభం కలగాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలంతా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి దీపావళి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా చిన్నపిల్లలు టపాసులు, కాల్చే సమయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ, పర్యావరణానికి హాని కలగకుండా సురక్షితంగా పండుగను జరుపుకోవాలని కోరారు. దీపావళి వెలుగులు ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆశలు, ఆనందాలు నింపాలని హరీశ్ రావు ఆకాంక్షించారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి ఆరోగ్యవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవాలి

- న్యూ మిలీనియం స్కూల్‌లో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన సదస్సు
- పట్టణ ఎస్సై ఎన్. రవి, మండల విద్యాధికారి ఎం. హేమలత
- న్యూ మిలీనియం స్కూల్ కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్



జమ్మికుంట నవంబర్ 7 (ప్రజావాణి)జమ్మికుంట పట్టణంలోనివిద్యార్థి దశ నుంచే మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవితాన్ని అలవర్చుకోవాలని నేషనల్ స్పోర్ట్స్ పర్సన్ డాక్టర్ ఎన్. దిలీప్ రావు సూచించారు యునైటెడ్ నేషనల్ ఓటర్ సోషల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం జమ్మికుంట పట్టణ న్యూ మిలీనియం ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో విద్యార్థులకు 'ట్రూత్ అబౌట్ డ్రగ్స్' పేరుతో డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారుఈ సందర్భంగా డాక్టర్ ఎన్. దిలీప్ రావు మాట్లాడుతూడ్రగ్స్ వినియోగం వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థ, సమాజంపై తీవ్ర ప్రతికూల ప్రభావం పడుతుందని తెలిపారు. ముఖ్యంగా చిన్న వయసులోనే మాదకద్రవ్యాల బారిన పడితే విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనిచదువు, క్రీడలపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారుఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జమ్మికుంట పట్టణ ఎస్సై ఎన్. రవి, మండల విద్యాధికారి ఎం. హేమలత



హాజరై విద్యార్థులకు డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించారు మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో న్యూ మిలీనియం స్కూల్ కరస్పాండెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపాల్ విశ్వనాథ్ రెడ్డి, తెలంగాణ అధికార ప్రతినిధి కొంగంటి రాజ్ కుమార్, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మీసాల విజయ్ హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు చెరుకు పైదయ్య, జమ్మికుంట మున్సిపాలిటీ అధ్యక్షుడు బైరి రవీందర్ పార్లపల్లి వెంకటేశ్వర్లు, సామల లావణ్య తదితరులు పాల్గొన్నారు

ఎల్ నినో పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ఎమ్మెల్యే మురళి నాయక్
- ప్రజాప్రతినిధులు అధికారులతో రివ్యూ..
- ఇనుగుర్తి జిపి కార్యదర్శిని మార్చాలి: సర్పంచి

ప్రజావాణి,ఇనుగుర్తి: ప్రస్తుతం నెలకొన్న ఎల్ నినో వర్షాభావ పరిస్థితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ అధికారులకు సర్పంచ్ ల కు సూచించారు. మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం రైతు వేదికలో మండల సర్పంచులు,వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే మురళి నాయక్ శనివారం రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా గ్రామాలలోని ప్రగతిని ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పూర్తి సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రివ్యూ సమావేశానికి రాని సర్పంచుల పట్ల అసహనం వ్యక్తం చేస్తూ పునరావృతమైతే ఆయా గ్రామాలకు చెందాల్సిన అభివృద్ధి నిధులలో కోత విధిస్తామని హెచ్చరించారు.తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొనడంతో రైతులు ఆరుతడి పంటల వైపు మొగ్గు చూపే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కర్షకులకు అవగాహన కల్పించాలన్నారు. నీటి ఆధారిత వరి పంట సాగు పట్ల రైతులు ఆసక్తి చూపకుండా పరిస్థితిని వివరించి ఈసారి వరి సాగు నియంత్రించేందుకు చొరవ చూపాలని సూచించారు. కాగా అంతకుమునుపు స్పెషల్ ఆఫీసర్ మల్లేశ్వరి విబిజి రాంజీ



పనులపై సుదీర్ఘంగా వివరించారు.

విబిజి రాంజీ పట్ల ఆసక్తి చూపాలి:ఎమ్మెల్యే

బి బి జి రాంజి పథకంలో ఉండబడిన 375 పనుల లో అవసరమైన పనులు చేపట్టే విధంగా ఆయా గ్రామాల సర్పంచులు అధికారులు ఆసక్తి చూపాలని ఎమ్మెల్యే సూచించారు. విబిజి రాంజీ పనుల ద్వారా కూలీలకు సైతం ఉపాధి ఎక్కువగా లభించేలా పనులు నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం 60 శాతం,రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం వి బిజి పనులకు నిధులు విడుదల చేస్తాయని తెలిపారు.

జిపి కార్యదర్శిని మార్చాలి: సర్పంచికుమార్

సమయపాలన పాటించని, విధులు సరిగా నిర్వర్తించని పంచాయతీ కార్యదర్శిని వెంటనే మార్చాలని ఇనుగుర్తి సర్పంచి తమ్మడపల్లి కుమార్ రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే డా.మురళి



నాయక్ ను కోరారు. మేజర్ గ్రామపంచాయతీ ఇనుగుర్తి లో విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి విజయలక్ష్మి డ్యూటీ పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని దీంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడుతోందని,ఆమెను వెంటనే ఇక్కడి నుంచి తొలగించి మరో పంచాయతీ కార్యదర్శిని ఇనుగుర్తి గ్రామపంచాయతీకి రప్పించాలని అభ్యర్థించారు.అనంతరం ఎమ్మెల్యే కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు.రివ్యూసమావేశంలో స్థానిక సర్పంచి తమ్మడపల్లి కుమార్, స్పెషలా ఆఫీసర్ మల్లేశ్వరి,తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు, ఎంపీడీవో బండారు పార్థసారథి,ఏవో షేక్ యాస్మిన్,ఎంఈఓ విన్న వెంకటరెడ్డి, దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు,వివిధ గ్రామాల సర్పంచుల తో పాటు వివిధ శాఖల అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నవంగరలో మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి..



పెద్దవంగర నవంబర్ 07 ప్రజావాణి .పెద్దవంగర మండలం చిన్నవంగర గ్రామంలో ఇటీవల మృతి చెందిన పకనాటి దేవేందర్ రెడ్డి , బోడేపల్లి నగేష్ కుటుంబాలను పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా వారి నివాసాలకు వెళ్లిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి , మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను కలిసి వారి మృతికి గల కారణాలు, కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకొని ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.ఆప్తులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

టోర్నమెంట్ లో సత్తా చాటిన వాగ్దేవి స్కూల్ విద్యార్థులు



ప్రజావాణి,ఇనుగుర్తి:మహబూబాబాద్ జిల్లా ట్రస్మా ఆధ్వర్యంలో బాలల దినోత్సవం పురస్కరించుకొని జమాండ్లపల్లి విద్యా భారతి హై స్కూల్ లో జిల్లా స్థాయి టోర్నమెంట్ లో మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రం చెందిన వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు.అన్ని విభాగాలలో 5 బహుమతులు గెలుచుకున్నారు. ట్రస్మా జిల్లా అధ్యక్షులు డా.చిర్ర యాకాంతం గౌడ్,జిల్లా రవాణా శాఖ అధికారి శంకర్ నాయక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ భారతి చేతుల మీదుగా గోల్డ్ మెడల్,సిల్వర్ మెడల్స్,ప్రశంస పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిన్నాల కట్టయ్య మాట్లాడుతూ చదువు, క్రీడలతోపాటు అన్ని రంగాలలో ప్రోత్సహించాలనే లక్ష్యంతో టోర్నమెంట్ పోటీలకు తీసుకువెళ్లామన్నారు. పోటీలలో తమ వాగ్దేవి కాన్సెప్ట్ స్కూల్ పిల్లలు చక్కని ప్రతిభ కనబరిచి అత్యధిక బహుమతులు గెలుచుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేత లైన నునావత్ రిషి,ముల్క కార్తీక ,బూర ఆయన్ తేజ్, ఎండి తహసీన్ ను అభినందించారు.కార్యక్రమంలో శ్రీలత టీచర్ పాల్గొన్నారు.

దీపావళి సంబరాల్లో ఎమ్మెల్యే మురళి నాయక్



ప్రజావాణి,ఇనుగుర్తి: మండల కేంద్రం ఇనుగుర్తి లోని ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారు ఇంట్లో జరిగిన ముందస్తు దీపావళి సంబరాల్లో ఎమ్మెల్యే డా.భూక్య మురళి నాయక్ శనివారం పాల్గొని గృహస్తులతో కలిసి కాకర్స్ కాల్చి,మతాబులు పేల్చి సంతోషాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళి నాయక మాట్లాడుతూ అభివృద్ధి ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశం మేరకు ఇందిరమ్మ ఇండ్లలోని ముందస్తు దీపావళి సంబరాలలో పాల్గొన్నట్లు తెలిపారు.అర్హులైన పేదలందరికీ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపుతోందన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మల్లేశ్వర, తహసిల్దార్ సుంకరి శ్రీనివాసులు, ఎంపీడీవో పార్థసారథి, స్థానిక సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బైరు అశోక్ గౌడ్, దిశా కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, గ్రామాల సర్పంచులు, అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మూడో వార్డు కౌన్సిలర్ నిర్లక్ష్యం.. చిమ్మచీకటిలో ఇందిరానగర్ కాలనీ!

- వీధి దీపాలు వెలగక కాలనీవాసుల అవస్థలు
- పలుమార్లు విన్నవించినా పట్టించుకోని కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు



మన ప్రజావాణి । జోగిపేట । నవంబర్ 07 । జిల్లా ప్రతినిధి జోగిపేట మున్సిపల్ పట్టణంలోని మూడో వార్డు ఇందిరానగర్ కాలనీ చీకట్లో మగ్గుతోంది. కాలనీలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రివేళ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యపై పలుమార్లు వార్డు కౌన్సిలర్‌తో పాటు మున్సిపల్ అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేడని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దీపావళి పండుగ వేళ కూడా కాలనీలో వీధి దీపాలు వెలగకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించాల్సిన వార్డు కౌన్సిలర్ స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.ఇప్పటికైనా కౌన్సిలర్, మున్సిపల్ అధికారులు స్పందించి వీధి దీపాలు ఏర్పాటు చేసి కాలనీలో వెలుగులు నింపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం పాకాల సరస్సులో ఇద్దరు కూతుర్లతో సహా తల్లి ఆత్మహత్య..





మన ప్రజావాణి ప్రతినిధి వరంగల్. వివరాలలోకి వెళితే మృతురాలు గీసుగొండ మండలం, ఎలుకుర్తి హవేలీ గ్రామానికి చెందిన ఈరెల్లి మమత ఎ/శీ సుమన్ గా గుర్తించారు మృతురాలు గత ఆరు సంవత్సరాల క్రితం ఈరెల్లి సుమన్ ను ప్రేమ వివాహం చేసుకున్నారు వీరికి ఇద్దరు ఆడపిల్లలు ఒకరు 4 సంవత్సరాలు మరొకరు 3 సంవత్సరాలు. మృతురాలు అయిన మమత ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్న క్రమంలో వృత్తి రీత్యా తేదీ 07-11-2026 రోజు ప్రొద్దున మమత మరియు ఇద్దరు కూతుళ్లతో సహా ఇంటిలో ఉద్యోగానికి వెళ్తున్న అని చెప్పి వెళ్ళినా వారు ఖానాపురం మండలం, పాకలా సరస్సు లో పడి ఇద్దరు పిల్లలతో సహ బలవర్మానానికి పాల్పడినారు. మృతికి గల కారణాలు మమత బంధువులు మరియు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం
మమత భర్త అయిన ఈరెల్లి సుమన్ వేరొక వివాహితతో అక్రమసంబంధం పెట్టుకున్నాడని ఈ విషయమై పలుమార్లు పెద్ద మనుషుల సమక్షం లో మరియు పోలీస్ స్టేషన్ లో పంచాయతీలు నిర్వహించడం జరిగింది.అయిన కూడా మృతురాలి భర్తలో ఎటువంటి మార్పు రాకపోగా 05-011-2026 రోజున ఇంట్లోనుండి ఈరెల్లి సుమన్ వెళ్ళడంతో అతని కోసం మృతురాలు ఎంత వెతికిన కానీ తన భర్త ఆచూకీ తెలియకపోవడంతో మళ్ళీ అట్టి వివాహితతో పారిపోయి ఉండవచ్చని ఆ వివాహిత కుటుంబ సభ్యులను కూడా తెలుసుకోవడంతో అట్టి వివాహిత కూడా ఇంటినుండి వెళ్లిపోయిందని సమాచారం తెలుసుకున్న మృతురాలు తన భర్తలో ఎలాంటి మార్పు రాలేదని గ్రహించి జీవితం మీద విరక్తి చెంది పిల్లలతో సహా పాకాల సరస్సులో దూకి ఆత్మహత్యకి ఒడికట్టుకుంది. ఈ ఘటనతో బంధువులు గ్రామస్థుల మరియు చుట్టుప్రక్కల గ్రామాలు శోకసంద్రంలో మునిగిపోయి విషాద ఛాయలు అలుముకున్నాయి.

పటాన్‌చెరు అభివృద్ధిపై ఎమ్మెల్సీ అంజిరెడ్డి అసంతృప్తి!

- ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యం
- వారంలోగా సమస్యలు పరిష్కరించాలని ఆదేశం
- నాలుగు గంటల పాటు అధికారులతో మార్నింగ్ వాక్
- దోషం చెరువు పరిరక్షణకు హైడ్రా కమిషనర్‌కు ఫోన్



పటాన్‌చెరు, నవంబర్ 7 (ప్రజావాణి):రాష్ట్రంలో కీలకమైన పారిశ్రామిక, రెవెన్యూ కేంద్రంగా ఉన్న పటాన్‌చెరు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. శనివారం అధికారులతో కలిసి నాలుగు గంటల పాటు మార్నింగ్ వాక్ నిర్వహించి, వివిధ కాలనీల్లో పర్యటిస్తూ ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. చెత్తాచెదారం, మురుగునీరు, తాగునీటి కొరత, రోడ్లు, వీధిదీపాలు, చెరువుల ఆక్రమణలు తదితర సమస్యలను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు.
మినీ ఇండియాగా పేరుగాంచిన పటాన్‌చెరులో లక్షలాది మంది నివసిస్తున్నప్పటికీ, అందుకు తగిన మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. దశాబ్దాలుగా అధికారంలో ఉన్న నాయకులు ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితమవుతున్నారని, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పర విమర్శలతో కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆసుపత్రి ప్రారంభం, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో కనీస వసతులు, పారిశుద్ధ్యం, తాగునీటి సమస్యలపై అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు.
నేతాజీనగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకులు లేక పిల్లల సంరక్షణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తెలిపారు. రోడ్లపై వీధిదీపాలు సరిగా వెలగక మహిళలు, వృద్ధులు రాత్రివేళ ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. బండ్లగూడ గోపాల్‌రెడ్డి కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందని, తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిందని స్థానికులు ఫిర్యాదు చేశారు. అదే కాలనీకి చెందిన 75 ఏళ్ల వృద్ధుడు మొగులయ్యకు అర్హత ఉన్నప్పటికీ వృద్ధాప్య పింఛన్ అందడం లేదని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకువచ్చారు.
దోషం చెరువులోకి మురుగునీరు చేరకుండా చర్యలు తీసుకోవాలని, చెరువు స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో ఫోన్‌లో మాట్లాడారు. చెరువు చుట్టూ ఉన్న 16 ఎకరాల స్థలాన్ని పరిరక్షించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2022లో చెరువు అభివృద్ధి, డ్రైనేజీ పైప్‌లైన్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ. 1.15 కోట్లు మంజూరైనా పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. శాంతినగర్‌లోని శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమణల నుంచి కాపాడేందుకు సర్వే నిర్వహించి హద్దులు గుర్తించాలని తహసీల్దార్‌ను కోరారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన పేదలకు పారదర్శకంగా అందాలని అంజిరెడ్డి సూచించారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. తన పర్యటనలో గుర్తించిన సమస్యలన్నింటినీ వారం రోజుల్లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. పార్టీ రాజకీయాలకు అతీతంగా పటాన్‌చెరు ప్రాంత సమగ్రాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు శ్రీనివాస్, సంబంధిత అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

సర్పంచ్ ను దుర్భాషలాడిన టీ.ఎ. సంపత్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలి

- కొత్తగూడ సర్పంచ్‌ల ఫోరం డిమాండ్




కొత్తగూడ మండల ప్రతినిధి:- అక్టోబర్ 07. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా, ప్రజల చేత ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్‌ను ఉపాధి హామీ టీ.ఎ. సంపత్ దుర్భాషలాడుతూ.. అవమానించే విధంగా విమర్శించినట్లు వచ్చిన ఘటనను కొత్తగూడ సర్పంచ్‌ల ఫోరం తీవ్రంగా ఖండించింది. గ్రామ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్న ప్రజాప్రతినిధులను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఒక ఆదివాసీ సర్పంచ్ పట్ల ఈ విధంగా అనుచితంగా వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని సర్పంచ్ ల ఫోరం అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, పూర్తి స్థాయిలో విచారణ జరిపి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, కొత్తగూడ సర్పంచ్‌ల ఫోరం డిమాండ్ చేస్తుందని తెలిపారు. సర్పంచ్ ల గౌరవాన్ని కాపాడాలని, ప్రజాప్రతినిధుల పై దురుసు ప్రవర్తనను సహించేదిలేదని, కొత్తగూడ సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షురాలు మల్లెల భాగ్యమ్మ, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఈసం పుష్ప ఘాటుగా హెచ్చరించారు.

ప్రజా నాయకుడు మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కి జన్మదిన వేడుకలు



జమ్మికుంట నవంబర్ 7 (ప్రజావాణి)రాజకీయ వారసత్వం లేదు పెద్ద నాయకుల అండదండలు లేవు అధికార బలం లేదు కానీ ప్రజలపై అపారమైన ప్రేమ సేవ చేయాలనే సంకల్పం ఎంతటి సవాళ్లనైనా ఎదుర్కొనే ధైర్యం ఉన్నాయి. ఇవే ఆయుధాలుగా చేసుకుని ఒక సామాన్యుడిగా మొదలైన తన ప్రయాణాన్ని ప్రజానాయకుడి స్థాయికి చేర్చుకున్న వ్యక్తి మొలుగు ప్రశాంత్ కుమార్ జమ్మికుంట ప్రజలు ఆప్యాయంగా పిలుచుకునే దిలీప్ అన్న ప్రస్థానం నిజంగా ఒక పోరాట గాథవిద్యార్థి దశ నుంచే ప్రశ్నించే గొంతుకప్రజల కోసంపోరాడేనాయకత్వంవిద్యార్థి దశలోనే అన్యాయాన్ని ఎదిరిస్తూ, విద్యార్థుల సమస్యలపై గళమెత్తుతూ తన నాయకత్వ ప్రస్థానానికి శ్రీకారం చుట్టారు. నాడు విద్యార్థుల కోసం పోరాడిన ఆ గొంతుక నేడు సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం స్పందించే ప్రజా గొంతుకగా మారింది. ప్రజల కష్టాలను తనవిగా భావించి, సమస్య ఎక్కడుంటే అక్కడ ప్రత్యక్షమై అండగా నిలవడం ఆయన నైజంఆపదలోఅండగాఆనందంలో భాగస్వామిగాకరోనా మహమ్మారి ప్రపంచాన్ని గడగడలాడించిన సమయంలో ప్రజలు ఇళ్లకే పరిమితమైనా దిలీప్ మాత్రం ప్రజల మధ్య ఉంటూ సేవా కార్యక్రమాలు కొనసాగించారు వేలాది మందికి మాస్కులు పంపిణీ చేసి ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టి మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారురాఖీ క్రిస్మస్, రంజాన్ వంటి పండుగల సందర్భంగా అన్ని మతాల ప్రజలకు ఆప్యాయంగా కానుకలు అందిస్తూ మతసామరస్యాన్ని చాటుకున్నారు. పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఆడబిడ్డల వివాహాలకు చేయూత అందిస్తూ ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచారు సేవకు కులం లేదు మతం లేదుపేద, ధనిక అనే తేడా లేదని తన చేతలతో నిరూపించారుప్రజల కష్టమే తన కష్టం ప్రజల సంతోషమే తన సంతోషంపర్యావరణ పరిరక్షణలో భాగంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్, హరితహారం కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని వేలాది మొక్కలు నాటుతూ పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేశారు. సమాజానికి ఉపయోగపడే ప్రతి కార్యక్రమంలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాఒంటరి పోరాటంప్రత్యర్థులకు సవాల్ ప్రజాబలంతో చారిత్రాత్మక విజయందిలీప్ రాజకీయ ప్రస్థానం అంత సులభంగా సాగలేదు. 2014 నుంచి స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయ రంగంలో అడుగుపెట్టి, ప్రధాన పార్టీల అభ్యర్థుల మధ్య ధైర్యంగా నిలబడి ప్రజల మద్దతుతో కౌన్సిలర్‌గా విజయాలు సాధించారు రాజకీయ ఒత్తిళ్లు ప్రత్యర్థుల వ్యూహాలు ఎన్నో అవరోధాలు ఎదురైనా తన లక్ష్యాన్ని మాత్రం ఎప్పుడూ విడిచిపెట్టలేదు2026 ఫిబ్రవరిలో జరిగిన మున్సిపల్ ఎన్నికలు ఆయన రాజకీయ ప్రస్థానంలో మరో కీలక మలుపు. బలమైన రాజకీయ ప్రత్యర్థుల మధ్య స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగి ఎన్ని ఎత్తుగడలు ఎదురైనా వెనుకడుగు వేయకుండా ప్రజాక్షేత్రంలో పోరాడి ఘనవిజయం సాధించారు ప్రజలే తన బలం ప్రజలే తన సైన్యం అని మరోసారి నిరూపిస్తూ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికై తన పట్టుదలను కార్యరూపంలో చూపించారు పదవి కోసం ప్రజల్లోకి రాలేదు ప్రజల కోసం పనిచేసి పదవిని సాధించారుచైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వార్డుల్లో పర్యటిస్తూ సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ పరిష్కారం కోసం కృషి చేస్తున్నారు అధికారం అనేది హోదా కోసం కాదుప్రజలకు సేవ చేయడానికి లభించిన బాధ్యత అని తన కార్యాచరణ ద్వారా చాటిచెబుతున్నారుఒక సామాన్యుడిగా మొదలైన ప్రయాణంప్రజల అభిమానంతో ఎదిగిన నాయకత్వం ఎన్నో అవరోధాలను అధిగమించి సాధించిన విజయంఇవన్నీ దిలీప్ అన్న రాజకీయ ప్రస్థానానికిప్రత్యేకగుర్తింపుగెలుపు ఒక్క ఎన్నికతో రాదు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకున్నప్పుడే నిజమైన నాయకత్వం మొదలవుతుందిఅలాంటి ప్రజాభిమానాన్ని మరింతగా సంపాదించుకుంటూ జమ్మికుంట అభివృద్ధిలో తనదైన ముద్ర వేస్తూ భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూప్రజల ఆశీస్సులతో ఎదిగిన నాయకుడికిప్రజల కోసం నిరంతరం పరితపించే సేవకుడికిజమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ దిలీప్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలుమీ పోరాటం ఎందరికో స్ఫూర్తి కావాలిమీ నాయకత్వం జమ్మికుంట అభివృద్ధికి బాటలు వేయాలి మీ విజయ ప్రస్థానం నిరంతరం కొనసాగాలి

దీపావళి శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ నేత ఈర్ల రాజు ముదిరాజ్

- ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి
- ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలి



అమీన్పూర్, నవంబర్ 7 (ప్రజావాణి):దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలకు, భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలకు, బీరంగూడ, అమీన్‌పూర్ డివిజన్ల ప్రజలకు, వివిధ కాలనీల ప్రజాప్రతినిధులకు, పాత్రికేయ మిత్రులకు, ఉన్నతాధికారులకు బీజేపీ బీరంగూడ డివిజన్ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి దీపావళి ప్రతీక అని పేర్కొన్నారు. ఈ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. ప్రతి ఇల్లు ఆనందాల వెలుగులతో విరాజిల్లాలని, ప్రతి కుటుంబం అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.పటాన్‌చెరు ప్రాంతంలో ఐక్యత, అభివృద్ధి, సోదరభావం మరింత పెంపొందాలని, ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఈర్ల రాజు ముదిరాజ్ ఆకాంక్షించారు. కుటుంబ సభ్యులతో కలిసి అందరూ సురక్షితంగా దీపావళి వేడుకలు జరుపుకోవాలని కోరుతూ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

పలాస పుర విజేత అడుగుల్లో పరిషత్ ఎన్నికల ఫలితాలు జోష్..

- పలాస సెగ్మెంట్ లో కూటమి సర్కారు మెజార్టీ స్థానంలో అభ్యర్థులు గెలిచారు.
- ఎంపీటీసీ , జెడ్పీటీ సి ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయము పై ఎమ్మెల్యే గౌతు శిరీష ,దేశము పార్టీ సమన్వయ కర్త వెంకన్న చౌదరీల ఆధ్వర్యము లో ఆనంద ఉత్సవాలు




పలాస ప్రజా వాణి ప్రతినిధి పలాస నియోజకవర్గం లోని పలాస పుర పోరులో కూటమి సర్కారు గెలుపు ప్రభావము పల్లె ల్లో పడింది. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ప్రజలు మరోసారి పట్టం కట్టిన స్థానిక ఎన్నికల ఫలితాలు
పలాస మున్సిపాలిటీ పరిధిలోని మాదిరిగా నీ పలాస నియోజకవర్గము లో శనివారము జరిగినా ఎన్నికల ఫలితాల్లో కూటమి సర్కారు అభ్యర్థులు మెజార్టీ స్థాయిలో గెలిచారు.
రెండేళ్లలో కూటమి సర్కారు చేసిన అభివృద్ధి పనులు చూసి ప్రజలు అదికార పార్టీ కు అండగా నిలిచారని ఇక్కడ చర్చ జరుగుతుంది పలాస, వజ్రపు కొత్తూరు, మందస మండలాల్లో కూటమి సర్కారు అభ్యర్థులు గెలుపు వల్ల ఎమ్మెల్యే గౌతు శిరీష గెలిచిన అభ్యర్థులకు అభినందనలు తెలిపారు. అలాగే సీనియర్ నేత తెలుగు దేశము పార్టీ సమన్వయ కర్త వెంకన్న చౌదరీల లు చేసిన కృషి వల్ల ఇక్కడ గెలుపు జరిగిందని చెప్పక తప్పదు .

డ్రగ్స్ వ్యతిరేక పరుగులో విజయకేతనం ఎగురవేసిన కొత్తగూడ విద్యార్థులు

- 5కే రన్‌లో మూడు స్థానాలు కైవసం!
- డ్రగ్స్ కు నో చెప్పి పరుగులో దూసుకెళ్లిన కొత్తగూడ విద్యార్థులు



కొత్తగూడ మండల ప్రతినిధి:- నవంబర్ 07. (మన సమగ్ర ప్రజావాణి):- మహబూబాబాద్ జిల్లా, మహబూబాబాద్ ఎస్పీ డాక్టర్ శబరీష్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లో ఉదయం నిర్వహించిన డ్రగ్స్ వ్యతిరేక 5కే కిలోమీటర్ల రన్‌లో, కొత్తగూడ మండల కేంద్రంలోని స్పోర్ట్స్ స్కూల్‌కు చెందిన ముగ్గురు బాలురు సత్తా చాటారు. ఈ పోటీల్లో వరుసగా 4, 5, 6వ స్థానాలను కైవసం చేసుకొని, సాధించి విజయానికి గుర్తుగా, గర్వంగా మెడల్స్ లను విద్యార్థులు అందుకున్నారు. తమ ప్రతిభతో కొత్తగూడ మండలానికి, పాఠశాలకు ఒక మంచి గుర్తింపును తెచ్చి, పాఠశాలలో గర్వకారణంగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థులను కొత్తగూడ సబ్ – ఇన్ స్పెక్టర్ రాజ్ కుమార్, గంగారం సబ్ – ఇన్ స్పెక్టర్ కోటేశ్వరరావు లు అభినందించారు.

మక్కపేటలో బహుజన్ సమాజ్ పార్టీ సంచలన విజయం

- గుడేటి అనిల్ కుమార్ ఘన విజయం - 67 ఓట్ల స్వల్ప మెజార్టీతో కూటమి, వైసీపీలకు షాక్



వత్సవాయి, నవంబర్ 7 మన ప్రజావాణి మక్కపేట గ్రామ రాజకీయ చరిత్రలో మరువలేని అధ్యాయం లిఖించబడింది. ఇక్కడ జరిగిన ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ తరపున పోటీ చేసిన గుడేటి అనిల్ కుమార్ సంచలన విజయం సాధించారు. బలమైన పార్టీల బలం, డబ్బు, హంగామా ఏవీ లేకుండా కేవలం ప్రజల ఆశీర్వాదంతోనే ఆయన ఈ విజయాన్ని సొంతం చేసుకున్నారు.
ఎన్నికల్లో ప్రధాన ప్రత్యర్థులుగా భావించిన కూటమి అభ్యర్థి, వైసీపీ అభ్యర్థులను దాటుకొని అనిల్ కుమార్ కేవలం 67 ఓట్ల స్వల్ప మెజార్టీతో గెలుపొందారు. చివరి రౌండ్ వరకు ఉత్కంఠభరితంగా సాగిన ఓట్ల లెక్కింపులో ఏనుగు గుర్తుకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఫలితం ప్రకటించగానే మక్కపేట మొత్తం సంబరాల్లో మునిగిపోయింది.
ప్రజల మద్దతే గెలుపుకు కారణం
ఈ విజయం ఏ ఒక్క పార్టీ బలంతో వచ్చింది కాదని, ప్రజల మద్దతుతోనే వచ్చిందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు. ఎన్నికల ప్రచారంలో అనిల్ కుమార్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి, ప్రతి ఒక్కరినీ పలకరించి, వారి సమస్యలను విన్నారు. యువత, మహిళలు, రైతులు, పెద్దలు అందరూ ఆయన వెంట నిలబడ్డారు. ముఖ్యంగా యువత ఈ ఎన్నికల్లో కీలక పాత్ర పోషించింది.
“మాకు కావాల్సింది మాటలు చెప్పే నాయకుడు కాదు, మా మధ్య ఉండి మా సమస్యలు తీర్చే నాయకుడు. అనిల్ కుమార్ అలాంటి నాయకుడు” అని గ్రామ యువకులు అన్నారు.
కార్యకర్తల సంబరాలు
విజయ వార్త తెలియగానే బీఎస్పీ కార్యకర్తలు, అభిమానులు మక్కపేటలో ఏనుగు గుర్తు జెండాలతో, అనిల్ కుమార్ పై పూల వర్షం కురిపించి, శాలువాలతో సత్కరించారు.
ఈ సందర్భంగా గుడేటి అనిల్ కుమార్ మాట్లాడుతూ... “ఈ విజయం నాది కాదు, మక్కపేట ప్రజలది. నాపై నమ్మకం ఉంచి ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ పాదాభివందనం. నేను ఎప్పుడూ మీ మధ్యనే ఉంటాను. గ్రామ అభివృద్ధే నా ధ్యేయం. ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటాను” అని అన్నారు.
మక్కపేట రాజకీయాల్లో కొత్త అధ్యాయం
గతంలో పెద్ద పార్టీల మధ్యే పోటీ ఉండేది. కానీ ఈసారి బహుజన్ సమాజ్ పార్టీ అభ్యర్థి గెలవడం మక్కపేట రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయానికి నాంది పలికిందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రజలు ఇక పార్టీలను కాదు, వ్యక్తిత్వాన్ని, నిజాయితీని చూసి ఓటు వేస్తున్నారనడానికి ఇదే నిదర్శనమని అంటున్నారు.
ఈ విజయంతో మక్కపేటలో బీఎస్పీకి మరింత బలం చేకూరింది. రాబోయే రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

అభివృద్ధికే పట్టం.. టీడీపీకి ప్రజా తీర్పు!

- పెద్దకడబూరు మండలంలో 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 12 స్థానాల్లో టీడీపీ ఘనవిజయం
- చిన్నతుంబలంలో మాల మల్లమ్మకు 150 ఓట్ల మెజార్టీ.. వైసీపీకి నాలుగు స్థానాలు





పెద్దకడబూరు, నవంబరు 8 (ప్రజావాణి):పెద్దకడబూరు మండలంలో జరిగిన ఎంపీటీసీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ హవా కొనసాగింది. మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలకు గాను 12 స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు విజయం సాధించగా, వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నాలుగు స్థానాలకే పరిమితమయ్యారు. చిన్నతుంబలం గ్రామంలో టీడీపీ అభ్యర్థి మాల మల్లమ్మ 150 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు.మండలంలోని పెద్దకడబూరు ఎంపీటీసీ-2 స్థానంలో టీడీపీ అభ్యర్థి మోట్రు రామాంజనేయులు విజయం సాధించారు. దొడ్డిమేకలలో టీడీపీ అభ్యర్థి గెలుపొందగా, హెచ్.మురవాణిలో రెండు స్థానాల్లో టీడీపీ అభ్యర్థులు వరుసగా 68, 62 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. తారాపురంలో టీడీపీ అభ్యర్థి గౌల కృష్ణవేణి 550 ఓట్ల భారీ మెజార్టీతో గెలుపొందారు.చిన్నతుంబలంలో టీడీపీ అభ్యర్థుల రెండు స్థానాలను కైవసం చేసుకున్నారు. వీరిలో మాల మల్లమ్మ 150 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. హనుమాపురంలో టీడీపీ అభ్యర్థి 410 ఓట్లు,

ఇంటింటికీ దీపావళి సంబరాల్లో పాల్గొన్న కలెక్టర్ బి. చంద్రశేఖర్



నల్గొండ జిల్లా ప్రతినిధి ప్రజావాణినల్లగొండ మండలం జి.కె. అన్నారం గ్రామంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పర్యటించారు. గ్రామంలోని నాలుగు కుటుంబాల ఇళ్లలో నిర్వహించిన దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు. గ్రామస్థులతో కలిసి పండుగ సంబరాల్లో పాల్గొని, అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంటింటికీ వెళ్లి దీపాలు వెలిగించి, గ్రామస్థుల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఇంట్లో సంతోషం, వెలుగులు నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డీపీఓహెచ్ఓ, పీడీ హౌసింగ్, ఎంపీడీఓ, స్థానిక సర్పంచ్, గ్రామస్థులు పాల్గొన్నారు. కలెక్టర్ గ్రామంలోనే ఇంత సాదాసీదాగా కలిసిపోవడంతో గ్రామస్థులు సంతోషం వ్యక్తం చేశారు.

జడ్పీటీసీ బరిలో టీడీపీ అభ్యర్థి ఘనవిజయం!

- 3,200 ఓట్ల భారీ మెజార్టీతో కురువ మల్లికార్జున గెలుపు
- పెద్దకడబూరు మండలంలో టీడీపీ శ్రేణుల్లో సంబరాలు





పెద్దకడబూరు, నవంబరు 8 ప్రజావాణిపెద్దకడబూరు మండల జడ్పీటీసీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డి. కురువ దిడ్డికాటి మల్లికార్జున 3,200 ఓట్ల భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించారు. శనివారం నిర్వహించిన ఓట్ల లెక్కింపులో ప్రత్యర్థి అభ్యర్థులపై ఆధిక్యం సాధించి జడ్పీటీసీ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ ఎన్నికల్లో హనుమాపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పూజారి ఈరన్న, పెద్దకడబూరుకు చెందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆనంద్ రాజులు పోటీలో నిలిచారు. వీరిపై టీడీపీ అభ్యర్థి మల్లికార్జున 3,200 ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు.ఫలితాలు వెలువడగానే టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కుటుంబ సభ్యులు ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు. పలువురు నాయకులు మల్లికార్జునకు అభినందనలు తెలిపారు. విజయంతో మండలంలోని టీడీపీ శ్రేణుల్లో సందడి నెలకొంది.

ఐరాలలో జనసేన జయకేతనం.. 8,197 ఓట్ల మెజారిటీతో మహేష్ స్వేరో ఘన విజయం.



పూతలపట్టు నవంబర్ 7: నియోజకవర్గం ఐరాల మండల జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమి జనసేన అభ్యర్థి మహేష్ స్వేరో ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి పి. దొరబాబుపై 8,197 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు.మండలంలో మొత్తం ఆరుగురు అభ్యర్థులు పోటీ చేయగా, జనసేన అభ్యర్థి మహేష్ స్వేరోకు 18,065 ఓట్లు, వైసీపీ అభ్యర్థి దొరబాబుకు 9,868 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి పరదేశికి 153 ఓట్లు, బీఎస్పీ అభ్యర్థి కె. మోహన్‌కు 220 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి రమేష్‌కు 46 ఓట్లు లభించాయి.ఈ సందర్భంగా మహేష్ స్వేరో మాట్లాడుతూ తనకు ఘన విజయాన్ని అందించిన ఐరాల మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

తవణంపల్లిలో టీడీపీ జయకేతనం.

జడ్పీటీసీగా వెంకటేశ్వర చౌదరి ఘన విజయం.



పూతలపట్టు నియోజకవర్గం నవంబరు 7 : తవణంపల్లి మండల జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి గుర్రం వెంకటేశ్వర చౌదరి ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి వైసీపీ అభ్యర్థి హరి రెడ్డిపై 6,171 ఓట్ల భారీ మెజారిటీతో జడ్పీటీసీగా ఎన్నికయ్యారు. వైసీపీ అభ్యర్థి హరి రెడ్డికి 12,931 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి వెంకటేశ్వర చౌదరికి 19,102 ఓట్లు లభించాయి.ఈ సందర్భంగా వెంకటేశ్వర చౌదరి మాట్లాడుతూ తవణంపల్లి మండల ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి కష్టసుఖాలను తెలుసుకొని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తనకు ఘన విజయాన్ని అందించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.

నరక చతుర్దశి, దీపావళి ఒకే రోజు- నవంబర్ 8న లక్ష్మీ పూజ ముహూర్తం ఇదే!



భారతీయులు ఆనందంగా జరుపుకునే పండుగ దీపావళి. కులమతాలకు అతీతంగా, ప్రాంతీయ భేదాలు లేకుండా అందరూ ఒకే రోజు ఆనందంగా జరుపుకునే దివ్వెల పండుగ దీపావళి. అయితే ఈ ఏడాది దీపావళి పండుగ తేదీల్లో కొంత అయోమయం నెలకొన్నందున పండుగ విషయమైన ప్రజలు కొంత గందరగోళానికి గురైన మాట వాస్తవం! అయితే దీపావళి పండుగ ఏ రోజు జరుపుకోవాలనే విషయంపై పండితులు ఏమంటున్నారు? ఇప్పటికే ఈ అంశంపై ఏకాభిప్రాయానికి వచ్చినందున ఈ విషయం గురించి మరింత సమాచారం తెలుసుకుందాం.

నరక చతుర్దశి ఎప్పుడు?

తెలుగు పంచాంగం ప్రకారం ఆశ్వయుజ బహుళ చతుర్దశిని నరక చతుర్దశిగా జరుపుకుంటాం. అలాగే ఆశ్వయుజ బహుళ అమావాస్యను దీపావళి అమావాస్యగా జరుపుకోవడం ఆనవాయితీ! అయితే ఈసారి నవంబర్ 7 శనివారం రోజు ఉదయం 10:30 నిమిషాల నుంచి చతుర్దశి తిథి ప్రారంభమై మరుసటి రోజైన నవంబర్ 8 ఆదివారం ఉదయం 10:34 నిమిషాల వరకు ఉంది. నరక చతుర్దశి పర్వదినం జరుపుకోవాలంటే చతుర్దశి ఘడియలు సూర్యోదయంతో ఉండాలి. ఆ ప్రకారం చూసుకుంటే నవంబర్ 8 ఆదివారం రోజు ఉదయాన్నే నరక చతుర్దశి పర్వదినాన్ని జరుపుకోవాలి.

దీపావళి ఎప్పుడు?

సాధారణంగా ఆశ్వయుజ బహుళ అమావాస్య రోజున దీపావళి పండుగ జరుపుకుంటాం. ఈ ఏడాది అమావాస్య తిథి నవంబర్ 8 ఉదయం 10:35 నిమిషాలకు ప్రారంభమై మరుసటి రోజు నవంబర్ 10 సోమవారం ఉదయం 11:10 నిమిషాల వరకు వ్యాపించి ఉంది. సాధారణంగా దీపావళి పండుగ, అమావాస్య ప్రాధాన్యం ఉన్న పండుగ కాబట్టి అమావాస్య సాయంత్రం వేళల్లో ఉన్న రోజు దీపావళి పండుగ జరుపుకోవాలి. ఆ ప్రకారం చూస్తే నవంబర్ 8 ఆదివారం సాయంత్రమే దీపావళి పండుగ జరుపుకోవాలి. భారతదేశం మొత్తం ఈసారి నవంబర్ 8 ఆదివారం రోజు దీపావళి జరుపుకోనుంది.

లక్ష్మీ పూజకు శుభ ముహూర్తం

దీపావళి రోజున లక్ష్మీదేవిని పూజించడం విశిష్టమైన ఆచారం. హైందవ సంప్రదాయ విశ్వాసాల ప్రకారం, దీపావళి రోజు లక్ష్మీ పూజ చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతో ఇంట్లో సంపద, సుఖసంతోషాలు కలుగుతాయని విశ్వాసం. దీపావళి రోజు లక్ష్మీ పూజకు అమావాస్య తిథితో కూడిన సాయంకాల ప్రదోషానికి ప్రత్యేక ప్రాధాన్యం ఉంది. పండితులు చెబుతున్న వివరాల ప్రకారం, నవంబర్ 8వ తేదీ సాయంత్రం 5:54 గంటల నుంచి రాత్రి 7:50 గంటల వరకు లక్ష్మీ పూజకు శుభ ముహూర్తం అని తెలుస్తోంది. ఈ సమయం మొత్తం ఒక గంట 56 నిమిషాలు ఉంటుంది. ఈ సుముహూర్తంలో కుటుంబ సభ్యులంతా లక్ష్మీ పూజ చేయడం శుభకరం.

రెండు పండుగలు ఒకే రోజు!

ఈ ఏడాది చతుర్దశి, అమావాస్య రెండు తిథులు ఒకే రోజు రావడం వల్ల తిథి ద్వయంతో నరక చతుర్దశి, దీపావళి రెండు పండుగలు ఒకే రోజు జరుపుకోనున్నాం. అరుదుగా వచ్చే ఇలాంటి సందర్భాల్లో పండితులు సూచించినట్లుగా పండుగ జరుపుకోవడం సర్వత్రా శుభకరం. నరక చతుర్దశి పండుగ ఎప్పుడు సూర్యోదయంతో చతుర్దశి తిథి ఉన్న రోజు జరుపుకోవాలి. దీపావళి పండుగ అమావాస్య రాత్రి సమయంలో ఉన్న రోజు జరుపుకోవాలి. ఈ లెక్కన చూస్తే ఈ ఏడాది రెండు పండుగలు ఒకే రోజు రానున్నాయి. ఇక దీపావళి పండుగ విషయం ఏ రోజు జరుపుకోవాలనే సందేహాలు పక్కన పెట్టి పండుగ ఆనందోత్సాహాలతో జరుపుకోవడానికి సిద్ధమవుదాం. అందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు!

శుభం భూయాత్!ముఖ్య గమనిక: పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విపూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోచంపల్లి తిరుపతిరెడ్డి (NRI)



హన్మకొండ -- పరకాల, నవంబర్ 7 (ప్రజావాణి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయన నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించినట్లు హన్మకొండ ఉ పరకాలకు చెందిన NRI శ్రీ పోచంపల్లి తిరుపతిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు ప్రజా సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా చేసుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం చేస్తున్న కృషి అభినందనీయమని తెలిపారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగిస్తూ, పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు మరింత భరోసా కల్పిస్తున్నాయని తెలిపారు. విద్య, వైద్యం, వ్యవసాయం, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళా సంక్షేమం వంటి కీలక రంగాల్లో రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని, ప్రజల సమస్యలకు సత్వర పరిష్కారం లభించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ముఖ్యమంత్రి తన ప్రస్థానాన్ని మరింత విజయవంతంగా కొనసాగించాలని ఆకాంక్షించారు.

జన్మదినాన్ని పురస్కరించుకొని ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని, ప్రజలకు మరింత సేవ చేసే శక్తి, సామర్థ్యాలను అందించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు శ్రీ పోచంపల్లి తిరుపతిరెడ్డి తెలిపారు.ప్రజా సంక్షేమమే లక్ష్యం.. రాష్ట్ర అభివృద్ధే ధ్యేయం.. ప్రజల ఆకాంక్షలే మార్గదర్శకంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వ ప్రస్థానం మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తూ మరోసారి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

శ్రీ పోచంపల్లి తిరుపతిరెడ్డి NRI -- హన్మకొండ ఉ పరకాల

సంపాదకీయం

బీసీల భవిత మారాలంటే అధికారంలో వాటా కల్పించాలి!

రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న బీసీలు.. విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఇంకా వెనుకబాటే.. ఎన్నికల హామీలు అమలయ్యేదెప్పుడు?



తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధిలో బీసీల పాత్ర అత్యంత కీలకమైనది. వ్యవసాయం నుంచి పారిశ్రామిక రంగం వరకు, చేతివృత్తుల నుంచి వ్యాపార రంగం వరకు, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నుంచి పట్టణ అభివృద్ధి వరకు బీసీ వర్గాలు తమ శ్రమతో సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా కొనసాగుతున్నాయి. రాష్ట్ర జనాభాలో గణనీయమైన వాటా కలిగిన బీసీలు మాత్రం నేటికీ సామాజిక, ఆర్థిక, రాజకీయంగా ఆశించిన స్థాయిలో అభివృద్ధి సాధించలేకపోతున్నారు. తరతరాలుగా కష్టపడుతూ సమాజానికి సేవలందిస్తున్న ఈ వర్గాలకు విద్య, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ ప్రాతినిధ్యం, ఆర్థిక స్వావలంబన వంటి రంగాల్లో సమాన అవకాశాలు అందకపోవడం సామాజిక న్యాయానికి సవాలుగా మారుతోంది. ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ రాజకీయ పార్టీలు బీసీల అభ్యున్నతి గురించి గొప్పగా మాట్లాడుతున్నాయి. అధికారంలో వాటా కల్పిస్తామని, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేస్తామని, కులవృత్తులను అభివృద్ధి చేస్తామని హామీలు ఇస్తున్నాయి. కానీ ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ హామీల అమలులో మాత్రం ఆశించిన పురోగతి కనిపించడం లేదు. **కులగణనతో బీసీలకు కొత్త ఆశలు**తెలంగాణలో బీసీ కులగణన చేపట్టడం సామాజిక న్యాయం దిశగా ఒక కీలక పరిణామం. ఇప్పటివరకు బీసీల జనాభా, వారి సామాజిక, ఆర్థిక స్థితిగతులపై అనేక చర్చలు జరిగినప్పటికీ కులగణన ద్వారా మరింత స్పష్టమైన గణాంకాలు అందుబాటులోకి వచ్చాయి. ఏ వర్గం ఎంతమంది ఉన్నారు? వారి విద్యా స్థాయి ఎలా ఉంది? ఉద్యోగాలు, ఉపాధి, ఆర్థిక పరిస్థితుల్లో ఎలాంటి వెనుకబాటుతనం ఉంది? అనే అంశాలను అర్థం చేసుకోవడానికి ఈ గణాంకాలు ఉపయోగపడతాయి. అయితే కులగణన నిర్వహించడంతోనే ప్రభుత్వ బాధ్యత పూర్తయినట్లు కాదు. సేకరించిన వివరాల ఆధారంగా బీసీలకు విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాల్లో తగిన అవకాశాలు కల్పించాలి. జనాభాను లెక్కించడం ఎంత ముఖ్యమో, ఆ జనాభాకు తగిన అభివృద్ధి ఫలాలు అందించడం అంతకంటే ముఖ్యం. కులగణన గణాంకాలు కేవలం ప్రభుత్వ రికార్డులకే పరిమితం కాకుండా బీసీల జీవితాల్లో వాస్తవ మార్పులకు పునాదిగా మారాలి. **రాజకీయ ప్రాతినిధ్యమే సామాజిక న్యాయానికి పునాది**బీసీలకు జనాభా ప్రాతిపదికన రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాలనే డిమాండ్ చాలాకాలంగా వినిపిస్తోంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే డిమాండ్ రాష్ట్రవ్యాప్తంగా బలంగా ఉంది. ఈ విషయంలో శాసనపరమైన, న్యాయపరమైన అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో వాటిని అధిగమించేందుకు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ రూపొందించాలి. బీసీలకు ఇచ్చిన హామీల అమలులో జాప్యం జరగకుండా చూడాలి. గ్రామపంచాయతీల నుంచి మండల, జిల్లా పరిషత్‌ల వరకు బీసీలకు తగిన ప్రాతినిధ్యం లభించాలి. శాసనసభ, శాసనమండలి, పార్లమెంటులోనూ వారి గొంతుక వినిపించే అవకాశం ఉండాలి. రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా పరిగణించకుండా పార్టీ నిర్ణయాలు, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో భాగస్వాములను చేయాలి. జనాభాలో గణనీయమైన వాటా ఉన్నప్పటికీ అధికార నిర్ణయాల్లో తగిన స్థానం లేకపోవడం బీసీ సమాజంలో అసంతృప్తికి కారణమవుతోంది. రాజకీయంగా బలపడినప్పుడే తమ సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలు సాధించుకునే అవకాశం ఉంటుంది. **విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా ఏదీ?**బీసీ సమాజ అభివృద్ధికి విద్య అత్యంత ముఖ్యమైన ఆయుధం. పేదరికం, నిరక్షరాస్యత, ఆర్థిక ఇబ్బందులను అధిగమించాలంటే విద్యకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే బీసీ విద్యార్థులు నేటికీ అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు, ఉపకార వేతనాల చెల్లింపులో జాప్యం కారణంగా పేద విద్యార్థులు ఉన్నత విద్యను కొనసాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించే తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని ఆశపడుతున్నారు. కానీ ప్రభుత్వ సహాయం సకాలంలో అందకపోవడంతో అప్పులు చేసి ఫీజులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కొంతమంది విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులకు దూరమవుతున్నారు. ఇది వారి భవిష్యత్తుపైనే కాకుండా మొత్తం సమాజ అభివృద్ధిపై ప్రభావం చూపుతుంది. అందువల్ల ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను సకాలంలో విడుదల చేయాలి. బీసీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలను విస్తరించాలి. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షలకు అవసరమైన శిక్షణ, డిజిటల్ విద్యా సదుపాయాలు కల్పించాలి. పేద విద్యార్థులు ఆర్థిక కారణాలతో ఉన్నత విద్యకు దూరం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. **ఉన్నత విద్య ఉన్నా ఉద్యోగాలు కరువు**బీసీ యువతలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది. డిగ్రీలు, పీజీలు, సాంకేతిక విద్యలు పూర్తిచేసినప్పటికీ తగిన ఉద్యోగాలు లభించక చాలామంది యువత నిరాశకు గురవుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూస్తూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నారు. మరోవైపు ప్రైవేటు రంగంలోనూ ఆశించిన అవకాశాలు లభించడం లేదు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు బలహీనంగా ఉండటంతో కొంతమంది యువత తమ చదువుకు తగిన ఉద్యోగాలు కాకుండా తక్కువ వేతనాలకు పనిచేయాల్సి వస్తోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు బీసీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలు, వ్యాపార రంగాల్లోకి అడుగుపెట్టే యువతకు ఆర్థిక సహాయం అందించాలి. బ్యాంకు రుణాలు, సబ్సిడీలు సులభంగా లభించేలా చర్యలు తీసుకోవాలి. కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే పరిస్థితి నుంచి ఉద్యోగాలు కల్పించే స్థాయికి బీసీ యువత ఎదిగేలా ప్రభుత్వం ప్రోత్సహించాలి. **కులవృత్తులకు ఆధునిక సాంకేతికత జోడించాలి**బీసీ వర్గాల్లో అనేక కులాలు తరతరాలుగా సంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నాయి. నాయీబ్రాహ్మణులు, రజకులు, కుమ్మరులు, కమ్మరులు, వడ్రంగులు, మేదరులు, గొడలు, యాదవులు, ముదిరాజులు, పద్మశాలీలు తదితర వృత్తిదారులు సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారు. ఒకప్పుడు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా ఉన్న ఈ వృత్తులు ఆధునికీకరణ, యంత్రాల వినియోగం, మార్కెట్ పోటీ కారణంగా అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. పెట్టుబడి లేకపోవడం, ఆధునిక పనిముట్ల అందుబాటులో లేకపోవడం, ఉత్పత్తులకు సరైన ధర లభించకపోవడం వల్ల వృత్తిదారుల ఆదాయం తగ్గుతోంది. యువత సంప్రదాయ వృత్తులపై ఆసక్తి కోల్పోతుండటంతో కొన్ని వృత్తులు కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కులవృత్తుల పరిరక్షణకు ప్రత్యేక విధానం తీసుకురావాలి. ఆధునిక యంత్రాలు, పనిముట్లు, నైపుణ్య శిక్షణ, మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలి. వృత్తిదారులు తయారుచేసే వస్తువులకు మార్కెట్‌లో తగిన గుర్తింపు, ధర లభించేలా సహకరించాలి. సంప్రదాయ వృత్తులను ఆధునిక వ్యాపారాలుగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలి.

డేటా కేంద్రాల విస్తరణకు ప్రజాస్వామ్యమే అడ్డుకట్టా?

విద్యుత్, నీటి వినియోగం నుంచి పర్యావరణ కాలుష్యం వరకు.. అమెరికాలో డెమోక్రాట్ల ఆందోళన



ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో డేటా సెంటర్ల నిర్మాణం కీలకంగా మారుతోంది. అయితే ఈ కేంద్రాల విస్తరణ ఇప్పుడు అమెరికా రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ముఖ్యంగా అమెరికా మధ్యంతర ఎన్నికల నేపథ్యంలో డేటా సెంటర్ల ఏర్పాటు, వాటి వల్ల కలిగే పర్యావరణ, ఆర్థిక సమస్యలు ప్రధాన అంశాలుగా మారాయి. డెమోక్రాట్లు ఈ కేంద్రాల నిర్మాణం, విస్తరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. అయితే వారందరూ పూర్తిగా వ్యతిరేకించడం లేదు. కొందరు నిర్మాణాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని కోరుతుండగా, మరికొందరు కఠినమైన నిబంధనలతో అనుమతించాలని సూచిస్తున్నారు. **ఏమిటీ డేటా సెంటర్లు?** డేటా సెంటర్లు అంటే వేలాది కంప్యూటర్లు, సర్వర్లు ఒకే భవనంలో లేదా భారీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కేంద్రాలు. చాట్‌జీపీటీ వంటి కృత్రిమ మేధ సేవలు, గూగుల్ సెర్చ్, యూట్యూబ్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ సేవలు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, సామాజిక మాధ్యమాలు, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి అనేక డిజిటల్ సేవలు వీటిపైనే ఆధారపడి పనిచేస్తున్నాయి. మనం ఏఐ ద్వారా ఒక ప్రశ్న అడిగినా, దానికి సమాధానం అందించేందుకు డేటా సెంటర్లలోని సర్వర్లు పనిచేయాల్సి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ఏఐ వినియోగం పెరుగుతున్న కొద్దీ ఈ కేంద్రాల అవసరం కూడా భారీగా పెరుగుతోంది. అందుకే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, ఓపెన్‌ఏఐ వంటి సంస్థలు భారీ పెట్టుబడులతో డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకొస్తున్నాయి. **విద్యుత్ వినియోగమే ప్రధాన సమస్య** డేటా సెంటర్లపై అభ్యంతరాలు వ్యక్తం కావడానికి ప్రధాన కారణం వాటి విద్యుత్ అవసరాలు. ఒక భారీ ఏఐ డేటా సెంటర్ వేలాది, కొన్ని సందర్భాల్లో లక్షలాది ఇళ్లకు అవసరమయ్యేంత విద్యుత్‌ను వినియోగించే పరిస్థితి ఉంటుంది. దీనివల్ల విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగి, విద్యుత్ గ్రిడ్‌పై ఒత్తిడి ఏర్పడుతుంది. అదనపు విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు, సరఫరా వ్యవస్థల విస్తరణకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఈ ఖర్చును విద్యుత్ సంస్థలు వినియోగదారులపై మోపితే సామాన్య ప్రజల కరెంటు బిల్లులు పెరిగే ప్రమాదం ఉంది. కంపెనీల అవసరాల కోసం ప్రజలు అదనపు భారాన్ని ఎందుకు భరించాలన్నది డెమోక్రాట్ల ప్రధాన ప్రశ్న. డేటా సెంటర్లు తమ విద్యుత్ అవసరాలను తామే సమకూర్చుకోవాలన్న ప్రతిపాదనలు కూడా తెరపైకి వస్తున్నాయి. **నీటి కొరతతో వ్యవసాయానికి ముప్పు** డేటా సెంటర్లలో వేలాది సర్వర్లు నిరంతరం పనిచేయడం వల్ల అధిక వేడి ఉత్పత్తి అవుతుంది. వాటిని చల్లబరిచేందుకు పెద్ద మొత్తంలో నీరు అవసరమవుతుంది. ఇప్పటికే అనేక ప్రాంతాలు నీటి కొరతను ఎదుర్కొంటున్న తరుణంలో భారీ డేటా సెంటర్లకు నీటిని కేటాయించడం స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగించవచ్చు. తాగునీటి అవసరాలతో పాటు వ్యవసాయానికి అందాల్సిన నీటి లభ్యత కూడా తగ్గే ప్రమాదం ఉంది. పరిశ్రమల అభివృద్ధి పేరుతో ప్రజల కనీస అవసరాలను విస్మరించకూడదన్న వాదన బలంగా వినిపిస్తోంది. **పర్యావరణంపై తీవ్ర ప్రభావం** డేటా సెంటర్లకు నిరంతర విద్యుత్ సరఫరా అవసరం. ఈ విద్యుత్‌ను బొగ్గు, సహజ వాయువు వంటి సంప్రదాయ ఇంధనాల ద్వారా ఉత్పత్తి చేస్తే కర్బన ఉద్గారాలు పెరిగి వాయు కాలుష్యం తీవ్రతరమవుతుంది. ఫలితంగా వాతావరణ మార్పులపై ప్రభావం పడుతుంది. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇచ్చే డెమోక్రాట్లు డేటా సెంటర్లు పునరుత్పాదక ఇంధన వనరులనే వినియోగించాలని కోరుతున్నారు. సౌర, పవన విద్యుత్ వంటి హరిత ఇంధనాల వినియోగం పెంచితేనే పర్యావరణానికి కలిగే నష్టాన్ని కొంతవరకు తగ్గించవచ్చని అభిప్రాయపడుతున్నారు. **భారీ పెట్టుబడులు.. పరిమిత ఉద్యోగాలు** డేటా సెంటర్ల ఏర్పాటుతో స్థానిక ప్రాంతాల్లో వేలాది ఉద్యోగాలు కల్పిస్తామని కంపెనీలు ప్రకటిస్తుంటాయి. అయితే నిర్మాణ సమయంలో మాత్రమే ఎక్కువ మందికి ఉపాధి లభిస్తుందని, నిర్మాణం పూర్తయ్యాక నిర్వహణకు పరిమిత సంఖ్యలో ఉద్యోగులు సరిపోతారని విమర్శలు ఉన్నాయి. భారీ పెట్టుబడులు పెట్టిన కంపెనీలు బిలియన్ డాలర్ల ఆదాయాన్ని పొందుతున్నప్పటికీ, స్థానిక యువతకు తగిన స్థాయిలో శాశ్వత ఉద్యోగాలు కల్పించడం లేదన్నది మరో అభ్యంతరం. స్థానికుల భూమి, నీరు, విద్యుత్ వనరులను వినియోగించుకుంటున్న సంస్థలు ఆయా ప్రాంతాల అభివృద్ధికి ఎంతవరకు దోహదపడుతున్నాయన్న ప్రశ్న కూడా ముందుకొస్తోంది. **పన్ను రాయితీలపై అభ్యంతరాలు** పెద్ద టెక్నాలజీ కంపెనీలను ఆకర్షించేందుకు అమెరికాలోని కొన్ని రాష్ట్రాలు డేటా సెంటర్ల పెట్టుబడులకు భారీ పన్ను రాయితీలు కల్పిస్తున్నాయి. దీనివల్ల కంపెనీలకు ఆర్థికంగా ప్రయోజనం కలుగుతున్నప్పటికీ ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయం తగ్గుతోందని డెమోక్రాట్లు విమర్శిస్తున్నారు. కంపెనీలకు రాయితీలు ఇచ్చినప్పుడు వాటి ద్వారా స్థానికులకు ఎలాంటి ప్రయోజనాలు అందుతున్నాయో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరుతున్నారు. ఉపాధి, మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో కంపెనీలు బాధ్యత వహించేలా నిబంధనలు ఉండాలని సూచిస్తున్నారు. **భారత్‌కు కూడా కీలక పాఠాలు** డేటా సెంటర్ల విస్తరణపై అమెరికాలో జరుగుతున్న చర్చ భారత్‌కు కూడా ఎంతో ప్రాధాన్యమైనది. హైదరాబాద్, ముంబై, చెన్నై, బెంగళూరు వంటి నగరాలు డేటా సెంటర్ల పెట్టుబడులకు ప్రధాన కేంద్రాలుగా ఎదుగుతున్నాయి. ఏఐ, క్లౌడ్ కంప్యూటింగ్, రోబోటిక్స్, డిజిటల్ బ్యాంకింగ్ వంటి రంగాల అభివృద్ధికి ఈ కేంద్రాలు అవసరమే. అయితే పెట్టుబడుల ఆకర్షణ పేరుతో విద్యుత్, నీరు, భూమి వంటి వనరులపై ఒత్తిడి పెరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. స్థానిక ప్రజలకు ఉపాధి కల్పించడం, పర్యావరణానికి హాని కలగకుండా చూడటం, కంపెనీలే తమ విద్యుత్ అవసరాలను సమకూర్చుకునేలా ప్రోత్సహించడం వంటి చర్యలు అవసరం. డేటా సెంటర్ల నిర్మాణాన్ని పూర్తిగా నిలిపివేయడం అభివృద్ధికి ఆటంకం కలిగించవచ్చు. అదే సమయంలో ఎలాంటి నియంత్రణలు లేకుండా అనుమతులు ఇవ్వడం కూడా ప్రజా ప్రయోజనాలకు విరుద్ధం. సాంకేతిక అభివృద్ధి, పారిశ్రామిక పెట్టుబడులు ఎంత ముఖ్యమో ప్రజల జీవన ప్రమాణాలు, సహజ వనరుల పరిరక్షణ కూడా అంతే ముఖ్యం. అందువల్ల డేటా సెంటర్ల ఏర్పాటుకు స్పష్టమైన విధానాలు, కఠినమైన పర్యావరణ ప్రమాణాలు, బాధ్యతాయుతమైన విద్యుత్, నీటి వినియోగ నిబంధనలు రూపొందించాలి. కంపెనీల లాభాలతో పాటు స్థానిక ప్రజలకు కూడా ప్రయోజనం చేకూరినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. ప్రజాస్వామ్యంలో ప్రజల ప్రయోజనాలే ప్రథమ ప్రాధాన్యంగా ఉండాలి.

ఎవరు ఆర్పగలరు ఈ నిరసన జ్వాలను!

- ఓటు హక్కు పరిరక్షణ కోసం దేశవ్యాప్త ఉద్యమం.. అణచివేతతో ఆగని ప్రజాగ్రహం



ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్)లో అక్రమాలు జరుగుతున్నాయన్న ఆరోపణలతో దేశ రాజధాని ఢిల్లీలో నిరసనలు ఉధృతమవుతున్నాయి. ప్రజాస్వామ్యంలో అత్యంత కీలకమైన ఓటు హక్కును హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని పౌరులు, యువత, ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఈ నిరసనలకు నాయకత్వం వహిస్తున్న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నేతల నిర్బంధం, పోలీసుల ఆంక్షలు, జంతర్ మంతర్ నిరసన కేంద్రం హోదా తొలగింపు వంటి చర్యలతో ఉద్యమాన్ని అణచివేయవచ్చని ప్రభుత్వం భావించినప్పటికీ పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. రోజురోజుకూ నిరసనలకు మద్దతు పెరుగుతోంది. **ఓటు హక్కుపై ఆందోళన** ఓటర్ల జాబితా సవరణ పేరుతో అనేక అవకతవకలు జరుగుతున్నాయని నిరసనకారులు ఆరోపిస్తున్నారు. గతంలో ఎన్నికల్లో ఓటు వేసిన వారి పేర్లు తొలగించడం, కొత్త ఓటర్ల నమోదులో ఇబ్బందులు సృష్టించడం ప్రజాస్వామ్య హక్కులకు విఘాతమని విమర్శిస్తున్నారు. అధికారంలో ఉన్న పార్టీ తన రాజకీయ ప్రయోజనాల కోసం ఎన్నికల వ్యవస్థను ప్రభావితం చేస్తోందన్న అనుమానాలు ప్రజల్లో బలపడుతున్నాయి. దీనిపై ప్రభుత్వం, ఎన్నికల సంఘం స్పష్టమైన సమాధానాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. **అణచివేతతో ఆగని ఉద్యమం** సీజేపీ నాయకులను నిర్బంధించినప్పటికీ ఉద్యమం ఆగడం లేదు. యువతీ యువకులు, సాధారణ పౌరులు, మేధావులు, వృద్ధులు సైతం స్వచ్ఛందంగా నిరసనల్లో పాల్గొంటున్నారు. ఇది ఒక పార్టీకి లేదా కొందరు నాయకులకు సంబంధించిన సమస్య కాదని, దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుకు సంబంధించిన అంశమని వారు స్పష్టం చేస్తున్నారు. నిరసనలకు అనుమతులు నిరాకరించడం, పోలీసు ఆంక్షలు విధించడం వంటి చర్యలు ప్రజల్లో మరింత అసంతృప్తిని పెంచుతున్నాయి. **పోలీసుల తీరుపై విమర్శలు** శాంతియుతంగా నిరసన తెలిపే యువతీ యువకులపై పోలీసుల కఠిన వైఖరి, ముఖ్యంగా మహిళా నిరసనకారుల పట్ల వ్యవహరిస్తున్న తీరు విమర్శలకు దారితీస్తోంది. నిరసనలపై అణచివేత చర్యలకు బదులుగా ప్రజల సందేహాలకు సమాధానాలు చెప్పాలని ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించడం పౌరుల హక్కు అని, ఆ హక్కును నిర్బంధాలతో అడ్డుకోలేరని స్పష్టం చేస్తున్నారు. **ప్రభుత్వ ప్రకటనలపై వ్యంగ్యాస్త్రాలు** కేంద్ర హోంమంత్రి అమిత్ షా మరో 30 ఏళ్ల పాటు బీజేపీనే అధికారంలో ఉంటుందని చేసిన వ్యాఖ్యలు కూడా రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. ఒకవైపు ప్రజాస్వామ్య హక్కుల కోసం నిరసనలు జరుగుతుంటే, మరోవైపు సుదీర్ఘకాలం అధికారంలో ఉంటామనే ప్రకటనలు చేయడం విమర్శలకు తావిచ్చింది. నిరసనకారుల ఆరోపణలకు సమాధానాలు ఇవ్వకుండా వారిని దేశ వ్యతిరేకులుగా చిత్రీకరించడం సమస్యను పరిష్కరించదని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. **ప్రజాస్వామ్య పరిరక్షణే అసలు లక్ష్యం** ఓటు హక్కు అనేది కేవలం ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం మాత్రమే కాదు. ప్రభుత్వాలను ఎన్నుకోవడం, ప్రశ్నించడం, అవసరమైతే అధికార మార్పునకు అవకాశం కల్పించడం వంటి ప్రజాస్వామ్య వ్యవస్థకు అది పునాది. ఆ పునాదినే బలహీనపరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయన్న భావన ప్రజల్లో ఏర్పడితే ప్రజాస్వామ్య సంస్థలపై విశ్వాసం దెబ్బతింటుంది. అందుకే ఓటర్ల జాబితా సవరణలో పారదర్శకత, ఎన్నికల సంఘం స్వతంత్రత, ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించడం అత్యంత అవసరం. ప్రజల ఆందోళనలను నిర్బంధాలతో అణచివేయడం సాధ్యం కాదు. సమస్యలకు సమాధానాలు చెప్పడం, ఆరోపణలపై నిష్పక్షపాత విచారణ జరిపించడం, ప్రజల్లో విశ్వాసం కల్పించడం ద్వారానే నిరసనలకు ముగింపు పలకగలరు. ప్రజాస్వామ్యంలో అధికార పక్షాన్ని ప్రశ్నించే గొంతుకలకు స్థానం ఉండాలి. నిరసన ప్రదేశాలను మూసివేయవచ్చు.. నాయకులను నిర్బంధించవచ్చు.. కానీ ప్రజల్లో పుట్టిన అసంతృప్తిని, హక్కుల కోసం పోరాడాలన్న సంకల్పాన్ని ఆపడం అంత సులభం కాదు. అందుకే ప్రశ్న ఒక్కటే.. ఎవరు ఆర్పగలరు ఈ నిరసన జ్వాలను!

ఈ నెల 19 నుంచి ఉచిత చీరల పంపిణీ - రేషన్ కార్డుంటే చాలు - ఈసారి రంగు మారింది



హైదరాబాద్:తెలంగాణలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద మహిళలకు ఉచిత చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 19న నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. దీనిని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, రాజధాని శివార్లలోని మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారు.చీరల పంపిణీ పథకానికి రూ.334 కోట్లు కేటాయింపు

రాష్ట్రంలో 2026 సంవత్సరానికి ఉచిత చీరల పంపిణీ పథకం కోసం ప్రభుత్వం రూ.334 కోట్లను కేటాయించింది. గతంలో చీరలు పాల పిట్ట రంగులో ఉండగా, ఈసారి ఎరుపు జరీ అంచుతో కూడిన చిలక పచ్చ రంగును ఎంపిక చేశారు. ఏప్రిల్ నుంచి సిరిసిల్లతో పాటు మరో 13 కేంద్రాల్లో చీరల ఉత్పత్తి ప్రారంభమైంది. మొత్తం 95 లక్షల మందికి పంపిణీ చేయాలన్న లక్ష్యంతో, ఇప్పటి వరకు 65 లక్షల చీరలను తయారు చేశారు.ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొనిఈ చీరలను ఇప్పటికే జిల్లాలకు పంపారు. దాదాపు 2 నెలల క్రితమే సగానికి పైగా చీరలు సిద్ధమైనప్పటికీ, దివంగత ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 19న చీరలను పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. గురువారం జరిగిన మంత్రిమండలి సమావేశంలో దీనికి ఆమోదం తెలిపారు.చీరల పంపిణీ కోసం ప్రత్యేక యాప్‌ెల్ల రేషన్?కార్డులు ఉన్న కుటుంబాల్లోని మహిళలకు వారం రోజుల పాటు ఈ చీరలను పంపిణీ చేయనున్నారు. చీరల పంపిణీ కోసం ఓ ప్రత్యేక యాప్‌ను సిద్ధం చేశారు. మహిళలు పంపిణీ కేంద్రాలు లేదా ఇళ్ల వద్ద పంచాయతీ అధికారులకు తమ ఆధార్ కార్డులను చూపించాలి. యాప్ ద్వారా ఫొటో తీసి, వివరాలను ధ్రువీకరించిన తర్వాత చీరలను పంపిణీ చేస్తారు. పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బంది, సెర్ప్? ఉద్యోగులకు ప్రభుత్వం పంపిణీ బాధ్యతలను అప్పగించింది.అధికారులకు సూచనలు ఇందిరమ్మ చీరల పంపిణీపై ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి పలు సూచనలు చేశారు. అర్హులైన మహిళందరికీ ఇందిరమ్మ చీరను అందించాలని అధికారులకు తెలిపారు. మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడొద్దని స్పష్టం చేశారు. సాంకేతికతను మహిళలకు ఇచ్చే చీరల నాణ్యత విషయంలో వినియోగించుకుని ఇందిరమ్మ చీరల పంపిణీ పారదర్శకంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

పాత గుడ్డలతో తయారు చేసిన బెడ్ షీట్స్‌ను రేవంత్ రెడ్డి మనవడు కప్పుకుంటాడా..?



హైదరాబాద్ :గురుకుల టెండర్లను టెస్కో ద్వారానే ఇవ్వాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. ప్రభుత్వం నిర్లజ్జగా, నిస్సిగ్గుగా ఒక దోపిడీ వ్యవస్థను ఎట్ల నడుపుతుందనడానికి సోదాహరణంగా మీకు పత్రికా సమక్షంలో ఇవన్నీ ముందు పెట్టామన్నారు.మన చేనేత కార్మికులు తయారు చేసిన వస్త్రం (కార్పెట్). మరమగ్గాల మీద పాత వస్త్రాలను రీసైకిల్ చేసి తద్వారా యార్‌ను తయారు చేసిన వస్త్రం. దాదాపు ఇది రాష్ట్రంలో ఉన్న లక్షలాది మంది పేదింటి బిడ్డలకు కార్పెట్లుగా ఇచ్చే పథకం ద్వారా అటు చేనేత కార్మికుల నుంచి ఇటు మఫత్‌లాల్ గుజరాత్‌కు చెందిన కంపెనీ, రకరకాల కంపెనీల దగ్గర నుండి తీసుకున్నారు. వాళ్లేమో సిల్క్ మిక్స్‌డ్ రీసైకిల్డ్‌తో తయారు చేసిన కార్పెట్ ఒకటి.. మన తెలంగాణ చేనేత కార్మికులు కష్టించి సాంచల మీద గంటల తరబడి కాళ్లు, చేతులు ఆడిస్తూ వాళ్లకున్న సృజనా తృకత, మేథా శక్తిని మొత్తం కలగలిపి తయారు చేసిన కార్పెట్ ఇంకోటి.. ఇంకోటేమో బొచ్చు అంటుకుంటదని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ కుమార్ వివరించారు.

రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్‌రెడ్డికి మెమొరీ లాస్.



హైదరాబాద్ : రేవంత్ రెడ్డి తమ్ముళ్లకు ఇంత ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చినయ్ బీఆర్ ఎస్ నాయకులు మన్నె క్రిశాంక్ ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి తమ్ముళ్ల ఆస్తుల గురించి అసలు విషయం చెప్తా మీకు.. 2023లో బిజినెస్ స్టాండర్డ్ పేపర్‌లో వచ్చిన జాబితా ఇది.. హెచ్ డీఎఫ్‌సీ బ్యాంక్ ఒక నోటీస్ ఇచ్చింది. పేపర్‌లో ఎగవేతదారులది నోటీస్ ఎప్పుడొస్తది.. మొదట సమాచారమిస్తరు.. ఒకసారి ,రెండుసార్లు ఫోన్ చేస్తరు బ్యాంకుల వాళ్లు నువ్వు అప్పు తీసుకున్నవ్.. పైసలు కట్టు అంటరు. తర్వాత మెయిల్స్ వస్తది.. ఆ తర్వాత మనుషులను పంపుతరు.. ఆ తర్వాత ఇట్లా పేపర్లు వస్తయన్నారు.అనుముల కొండల్ రెడ్డి ఇంటికి నోటీస్ పెట్టారు.. రూ.2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. గచ్చిబౌలి, శేరిలింగంపల్లిలోని 300 గజాల జాగా తనఖా పెట్టి రూ.2.89 కోట్లు అప్పు తీసుకున్నవ్.. ఎప్పుడిస్తవ్ వాపస్ అని హెచ్‌డీఎఫ్‌సీ ఇంత పెద్ద అడ్వర్టైజ్‌మెంట్ వేసిందని మన్నె క్రిశాంక్ తెలిపారు. 2023లో మీరు తీసుకున్న రూ.2.89 కోట్లు అప్పు తీర్చడానికి డబ్బులు లేవు కానీ.. ఇవాళ మీరు 50 వేల కోట్ల ఆస్తులు ఎట్లా నిర్మాణం చేస్తరు.. ఎట్లా రక్షణ వైమానిక శాఖ చైర్మన్ అయిపోతవు.. ఎట్లా నీకు రూ.200 కోట్ల జాగాను ప్రభుత్వం ఇస్తది.. ఇంకా దారుణమేంటంటే.. ఇది 2025 కోర్టు డాక్యుమెంట్.. అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఇన్‌కమ్ ట్యాక్స్ వర్సెస్ అనుముల కొండల్ రెడ్డి బ్రదర్ ఆఫ్ చీఫ్ మినిస్టర్ రేవంత్ రెడ్డి. ఈ ఆర్డర్ వచ్చింది 2025 నవంబర్ 26. ఈ కేసు ఏంటంటే..రేవంత్ రెడ్డి తమ్ముడు కొండల్ రెడ్డి ఇన్‌కం ట్యాక్స్ ఎగ్గొట్టేసి.. ఇన్‌కం ట్యాక్స్ కట్టకుండా కొన్ని సంవత్సరాలు దాటవేస్తుంటే.. ఆస్తులు పెరుగుతుంటే ఇన్‌కం ట్యాక్స్ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్ కేసు వేశారు.

ధరణి అక్రమాలపై సీఐడీ కీలక ఆపరేషన్ - 9 మంది అరెస్ట్



హైదరాబాద్:తెలంగాణలో ధరణి పోర్టల్ భూ రికార్డుల అక్రమాల వ్యవహారంపై సీఐడీ తన దర్యాప్తును వేగవంతం చేసింది. ఈ కేసులో తాజాగా మరో ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. తొలుత నలుగురిని అరెస్ట్ చేసిన సీఐడీ, తాజా చర్యలతో ఈ కేసులో ఇప్పటివరకు బాధ్యులైన తొమ్మిది మందిపై చట్టరీత్యా చర్యలు తీసుకున్నట్లయింది. ధరణి అక్రమాల గుట్టు రట్టు చేసేందుకు సీఐడీ అధికారులు రెండు రోజుల పాటు (గురువారం రాత్రి, శుక్రవారం) రాష్ట్రవ్యాప్తంగా భారీ ఆపరేషన్ నిర్వహించారు. ఇందుకోసం 15 ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి ఏకకాలంలో విస్తృత తనిఖీలు చేపట్టారు.ధరణి పోర్టల? అక్రమాలపై ఆరా!రాజధాని హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, మేడ్చల్, భువనగిరి, గజ్వేల్ తదితర కీలక ప్రాంతాల్లో ఈ సోదాలు సాగాయి. ధరణి పోర్టల్ రోజువారీ నిర్వహణలో కీలకంగా వ్యవహరించిన ఆపరేటర్లను, డేటా ఎంట్రీ సిబ్బందిని లక్ష్యంగా చేసుకుని సీఐడీ అధికారులు క్షుణ్ణంగా విచారించారు. పోర్టల్‌లోకి అక్రమంగా లాగిన్ అయి, విలువైన భూముల యాజమాన్య హక్కులను మార్చినట్లు సీఐడీ ప్రాథమికంగా ఆధారాలు సేకరించింది. సీఐడీ ప్రాథమిక విచారణ అనంతరం వీరిలో నలుగరి పాత్రపై స్పష్టత రావడంతో వారిని అరెస్ట్ చేసింది.ముఖ్యంగా న్యాయస్థానాల్లో ఉన్న కోర్టు కేసులు, కోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ఆసరాగా చేసుకుని రికార్డుల్లో అక్రమ మార్పులు చేసినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి తోడు అత్యంత విలువైన భూదాన్ భూములకు అక్రమంగా బై నంబర్లు సృష్టించి, వాటి యాజమాన్య హక్కులను ఇతరులకు కట్టబెట్టిన ఉదంతాలపై సీఐడీ దర్యాప్తు బృందాలు ప్రత్యేకంగా దృష్టి సారించాయి. అయితే ఈ ఆపరేషన్ గురించి సీఐడీ ఉన్నతాధికారులు గోప్యతను పాటిస్తున్నారు. మరో ఒకటి రెండు రోజుల్లో ఈ అంశానికి సంబంధించి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.దర్యాప్తు వేగవంతం చేసిన సీఐడీఈ భారీ కుంభకోణంపై సమగ్ర విచారణ కోసం సీఐడీ డీజీ చారుసిన్హా నేతృత్వంలో ఏడుగురు ఉన్నతాధికారులతో కూడిన ప్రత్యేక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఫోరెన్సిక్ ఆడిట్‌లో వెలుగు చూసిన డిజిటల్ ఆధారాలు, ఐపీ అడ్రస్‌లు, పోర్టల్ లాగిన్ హిస్టరీ ఆధారంగా ఈ కమిటీ దర్యాప్తును వేగవంతం చేసింది. రికార్డుల మార్పు వెనక ఉన్న అసలు సూత్రధారులు, పాత్రధారుల చిట్టాను బయటకు తీసేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారు.సీఐడీ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుండటంతో ఈ వ్యవహారంలో మరిన్ని కీలక విషయాలు, అక్రమార్కుల పేర్లు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. చేశారనే విషయంలో డిజిటల్ ఫుట్‌ప్రింట్స్‌ను ఫోరెన్సిక్ ఆడిట్‌లో కనుగొన్నట్లుగా తెలిసింది. ఈ క్రమంలోనే సీఐడీ తాజా ఆపరేషన్ నిర్వహించినట్లు సమాచారం.

ఫుట్‌పాత్ జీవనం నుంచి ముఠా నాయకుడిగా - సంపన్న కాలనీలే 'బ్రూస్‌లీ' టార్గెట్



హైదరాబాద్ పనికోసమని నగరానికి వచ్చిన అ తనికి ఏ ఉపాధి దొరకలేదు. దీంతో ఫుట్ పాత్‌లపై జీవిస్తూ పని కోసం పగలంతా వివిధ ప్రాంతాల్లో తిరిగేవాడు. అలా తిరుగుతూ పలు ప్రాంతాల రూట్‌మ్యాప్‌పై పట్టు సాధించాడు. అలా ఎక్కువగా అతని చూపు సంపన్నులుండే కాలనీలను ఆకర్షించింది. ఒకరి కింద పని చేయడం ఇష్టం లేని అతను సొంతంగా ఓ ముఠాను ఏర్పాటు చేసుకున్నాడు. అంతే ఇక అతను పట్టిందల్లా బంగారమే అయ్యింది. జేబులు రూ.లక్షల కట్టలతో నిండాయి. అలా తన చేతివాటంతో ముఠా నాయకుడిగా చలా మణీ అవుతూ పోలీసులకు కొరకరాని కొయ్యగా తయారయ్యాడు. ఎన్నిసార్లు జైలుకెళ్లొచ్చినా బుద్ధి మార్చుకోకుండా పదే పదే దొంగతనాలకు పాల్పడుతున్నాడు. అలా తన చేతివాటంతో మరోసారి పోలీస్ రికార్డుల్లో తన పేరు ఎక్కించుకున్నాడు. పోలీసులకు కొరకరాని కొయ్యగా మారిన ఆ కేటుగాడు ఎవరు? అతగాడి గురించి పోలీసులు ఏం చెబుతున్నారుతాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా దొంగతనాలుఉపాధి వేట కోసం కర్ణాటక నుంచి హైదరాబాద్‌కు వచ్చిన అతను చేతివాటానికి అలవాటు పడ్డాడు. ఓసారి తప్పు చేసి జైలుకెళ్లినా, బుద్ధి మార్చుకుని సక్రమంగా ఉంటాడనుకుంటే జైలునే తన అడ్డగా మార్చుకుని ముఠా ఏర్పాటు చేసుకున్నాడు. తాళాలు వేసిన ఇళ్లే లక్ష్యంగా రూ.లక్షల సొమ్ము కాజేశాడు. దారి దోపిడీలతో చెలరేగిపోయాడు. పీడీ యాక్ట్ కింద శిక్ష అనుభవించాక కూడా బయటకు వచ్చి మళ్లీ అదే తీరుతో పోలీసులకు కొరకరాని కొయ్యగా మారాడు. బ్రూస్‌లీ గ్యాంగ్ పేరుతో అంతర్రాష్ట్ర దొంగల ముఠాగా మారాడు. సరిగ్గా మూడు నెలల క్రితం ఓ దారిదోపిడీ కేసులో పట్టుబడ్డ బ్రూస్‌లీ అలియాస్ దార్ల నెహెమ్యా మరోసారి హైదరాబాద్ నగరంలో చోరీకి పాల్పడి పోలీసులకు సవాల్ విసిరాడు.బంగారు ఆభరణాలు, లక్షన్నర నగదు మాయంఅక్టోబర్ 31న సికింద్రాబాద్ అల్వాల్‌లోని జానకీనగర్ కాలనీలో నివాసముండే నరసింహమూర్తి తన కుటుంబంతో కలిసి దమ్మాయిగూడలోని తమ బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లాడు. ఉదయాన్నే ఇంటి తలుపులు తెరిచి ఉండటంతో స్థానికుడు అతనికి సమాచారమిచ్చాడు. తిరిగొచ్చిన నరసింహమూర్తి ఇంటి పరిస్థితిని చూసి నిర్ఘాంతపోయాడు.ఇంట్లో వస్తువులన్నీ చిందరవందరగా పడి ఉన్నాయి. బీరువాలో బంగారు ఆభరణాలు, రూ.లక్షన్నర నగదు మాయమయ్యాయి. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇంటి సమీపంలోని సీసీ కెమెరాల ఆధారంగా ఇది బ్రూస్‌లీ గ్యాంగ్ పనేనని నిర్ధారించారు. బ్రూస్‌లీ మరో ఎపాల్పడి పోలీసులను ఆశ్చర్యపరిచాడు. ఇతనిపై దాదాపు 60కి పైగా కేసులున్నాయి.

డిఫెన్స్ మద్యం అక్రమ దందాలో భార్యాభర్తలు.. ఆల్వాల్‌లో గుట్టురట్టు



హైదరాబాద్, నవంబర్ 7: నగరంలోని ఆల్వాల్‌లో డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాల గుట్టును పోలీసులు రట్టు చేశారు. మాజీ సైనికుల కోటా మద్యం బాటిళ్లను అక్రమంగా విక్రయిస్తున్న వైనం వెలుగులోకి వచ్చింది. డిఫెన్స్ క్యాంటీన్ల నుంచి తక్కువ ధరకు మద్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయాలు జరుగుతున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. ఈరోజు(శనివారం) ఆల్వాల్‌లోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ రెండు కేసుల్లో మొత్తం 163 డిఫెన్స్ మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన మద్యం విలువ సుమారు రూ.2.11 లక్షలు ఉంటుందని అంచనా.మొదటి కేసులో సరస్వతీనగర్ లోతుకుంటలో మన్యం నాగప్రసన్న, రామాంజనేయులు ఇంట్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. డిఫెన్స్ మద్యం అక్రమ విక్రయాలపై సమాచారంతో ఈ దాడులు చేపట్టారు. ఇంట్లో నుంచి దాదాపు 96 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. భర్త రామాంజనేయులు డిఫెన్స్ క్యాంటీన్ నుంచి మద్యం తీసుకొస్తుండగా.. వాటిని భార్య నాగప్రసన్న విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ అధికారులు గుర్తించారు. భార్య నాగప్రసన్నను అరెస్ట్ చేసి... మద్యం అక్రమంగా విక్రయిస్తున్న మహిళను అరెస్ట్ చేశారు. రెండు కేసుల్లో నిందితులను ఆల్వాల్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌కు అధికారులు అప్పగించారు. కేసు నమోదు చేసిన ఎక్సైజ్ అధికారులు.. డిఫెన్స్ కోటా మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

భార్యను హత్య చేసి గోదావరిలో పడేసిన ఏఆర్ కానిస్టేబుల్.. అరెస్ట్



భద్రాద్రి కొత్తగూడెం, నవంబర్ 7:

భార్యను అతికిరాతకంగా హత్య చేసిన ఏఆర్ కానిస్టేబుల్‌ను కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఎస్పీ రోహిత్ రాజు (శనివారం) మీడియాకు వెల్లడించారు. కొత్తగూడెం ప్రగతినగర్‌లో నివాసముంటున్న ఏఆర్ కానిస్టేబుల్ బొడా నరేందర్ ఈనెల 3న భార్య భవానిని హత్య చేసినట్లు ఎస్పీ తెలిపారు. ఆపై మృతదేహాన్ని గోదావరి నదిలో పడేసినట్లు చెప్పారు. అతడు ఉంటున్న అద్దె ఇంట్లో భార్య గొంతును చున్నీతో బిగించి చంపేశారని అన్నారు. తండ్రి బొడా హరిలాల్ సహాయంతో ద్విచక్ర వాహనంపై డెడ్‌బాడీని తీసుకెళ్లి భద్రాచలం బ్రిడ్జి వద్ద గోదావరిలో పడేసినట్లు వెల్లడించారు.మృతదేహాన్ని తీసుకెళ్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజ్‌లో రికార్డ్ అయినట్లు ఎస్పీ తెలిపారు. ఈ హత్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని అన్నారు. గోదావరిలో భవాని మృతదేహాన్ని గుర్తించి శవ పరీక్ష నిమిత్తం భద్రాచలం ప్రభుత్వాసుపత్రికి తరలించామన్నారు. అలాగే నిందితుడు నరేందర్‌ను అరెస్ట్ చేసి రిమాండ్ తరలించినట్లు తెలిపారు. ప్రస్తుతం నిందితుడి తండ్రి బొడా హరిలాల్ పరారీలో ఉన్నాడని.. అతడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ రోహిత్ రాజు పేర్కొన్నారు.ఈ కేసు వేసినప్పుడు ఎందుకు కట్టలేదు.. ఎందుకు అప్పీలు చేయలేదని అంటే కారణం ఏం చెప్పారో తెలుసా..? రేవంత్ రెడ్డి తమ్ముడు రక్షణ వైమానిక శాఖ చైర్మన్, టెసరాక్ట్ కంపెనీ చైర్మన్, కొండల్

ఇంటర్ విద్యార్థులకు గుడ్‌న్యూస్ - ఈసారి ఒక్కో పరీక్షకు 2 రోజుల వ్యవధి!



హైదరాబాద్:ఈ ఏడాది నుంచి ఇంటర్మీడియట్? విద్యార్థుల్లో ఒత్తిడి తగ్గించే దిశగా వార్షిక పరీక్షల మధ్య వ్యవధి పెంచాలని సర్కారు ప్రాథమికంగా నిర్ణయించింది. ప్రస్తుతం ఒకరోజు ప్రథమ, మరో రోజు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహిస్తుండడంతో ప్రతి ఎగ్జామ్?కు కనీసం ఒకరోజు వ్యవధి లభిస్తోంది. అయితే దీన్ని 2 రోజులకు పెంచాలన్నది ప్రభుత్వ యోచన.

ఈ మేరకు సాధారణ పద్ధతిలో ఒక టైమ్? టేబుల్, ఒక్కో పరీక్షకు 2 రోజుల వ్యవధితో మరో షెడ్యూల్?ను ఇంటర్? బోర్డ్? ప్రతిపాదించింది. దీనివల్ల పాఠ్యాంశాల పునశ్చరణకు సమయం లభిస్తుందని, విద్యార్థులు ఒత్తిడి లేకుండా పరీక్షలు రాస్తారని విద్యాశాఖ కార్యదర్శి యోగితా రాణా తెలిపారు. ఈ మేరకు వ్యవధి ఉండే టైమ్? టేబుల్?కు ఆమోదం లభించవచ్చని సమాచారం. వచ్చే ఏడాది ఫిబ్రవరి 24న పరీక్షలు ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.ఎక్కువ వ్యవధి వల్లే ఫలితాల్లో ఉత్తీర్ణతగత విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షలు మార్చి 14న ప్రారంభమై ఏప్రిల్ 13న ముగిశాయి. నెల రోజుల సమయం తీసుకున్నారు. పండుగలు రావడంతో ఒకటి రెండు సబ్జెక్టులకు నాలుగైదు రోజుల వ్యవధి కూడా లభించింది. పదో తరగతికి అంత వ్యవధి అవసరం లేదన్న విమర్శలు, ఉపాధ్యాయ సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమైనా విద్యాశాఖ వెనక్కి తగ్గలేదు. దాని కారణంగానే 95.15 శాతం మంది ఉత్తీర్ణుల య్యారని, అంతకు ముందు సంవత్సరంతో పోల్చుకుంటే ఉత్తీర్ణత 2.37 శాతం విద్యాశాఖ సమర్థించుకుంది.ఇప్పుడు రాయబోయే ఇంటర్?లోనూ పరీక్షల వ్యవధి పెంచాలన్నది విద్యాశాఖ ఆలోచన. ఇంటర్ విద్యార్థుల్లో ఎక్కువ మంది డిసెంబర్ లేదా సంక్రాంతి పండుగ వరకు జేఈఈ, నీట్? పరీక్షలకు సిద్ధమవుతుంటారు. వార్షిక పరీక్షల మధ్య వ్యవధి ఉండటం వల్ల విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమయ్యేందుకు సులభమవుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. మరోవైపు పదో తరగతి పరీక్షల మధ్య వ్యవధిని కుదించాలని టీచర్లు కోరుతున్నారు. విద్యార్థులకు నిపుణుల సూచనలివేవిద్యార్థులు పరీక్షలకు ముందు ఆందోళనకర విషయాలకు ప్రాధాన్యం ఇవ్వొద్దు. ఒత్తిడికి గురికావొద్దు. పరీక్షలను సులువుగా రాస్తామనే భావనతో ముందుకు సాగాలి. ముందుగా కఠిన అంశాలపై దృష్టి పెట్టాలి. పునశ్చరణకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఏయే పాఠ్యాంశాలు చదివితే ఎక్కువ మార్కులు వస్తాయో వాటిపై దృష్టి పెట్టాలని అధ్యాపకులు సూచిస్తున్నారు. లక్ష్యం మరవకుండా నిత్యం సాధన చేస్తే శతశాతం ఫలితాలు వస్తాయని చెబుతున్నారు.

పాంటింగ్ రికార్డు బద్దలు కొట్టిన విరాట్ కోహ్లీ!

న్యూజిలాండ్‌పై వన్డేల్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు.. ఏడడుగుల ఇన్నింగ్స్‌తోనే చరిత్ర సృష్టించిన రన్‌మెషీన్



న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో వన్డేలో టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ మరో అరుదైన ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ పేరిట ఉన్న రికార్డును అధిగమించి, వన్డే క్రికెట్‌లో న్యూజిలాండ్‌పై అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. వెల్లింగ్టన్ వేదికగా శనివారం జరిగిన రెండో వన్డేలో కోహ్లీ కేవలం 7 పరుగులే చేసినప్పటికీ చారిత్రక ఘనత సాధించాడు. **1,978 పరుగులతో అగ్రస్థానం**ఈ మ్యాచ్‌కు ముందు కోహ్లీ, రికీ పాంటింగ్ చెరో 1,971 పరుగులతో సమానంగా ఉన్నారు. రెండో వన్డేలో కోహ్లీ ఒక పరుగు సాధించగానే పాంటింగ్ రికార్డును అధిగమించాడు. న్యూజిలాండ్‌పై ఇప్పటివరకు 38 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 1,978 పరుగులు సాధించాడు. ఇందులో ఏడు సెంచరీలు, 11 అర్ధసెంచరీలు ఉన్నాయి. 56.51 సగటుతో అద్భుతమైన ప్రదర్శన కొనసాగిస్తున్నాడు. **పాంటింగ్, సచిన్‌ను వెనక్కి నెట్టి..**న్యూజిలాండ్‌పై అత్యధిక వన్డే పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కోహ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. రికీ పాంటింగ్ 1,971 పరుగులతో రెండో స్థానంలో ఉండగా, భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ 1,750 పరుగులతో మూడో స్థానంలో ఉన్నాడు. కుమార సంగక్కర (1,568), సనత్ జయసూర్య (1,519), జాక్వెస్ కలిస్ (1,449) తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు. **రికార్డు సాధించినా.. స్వల్ప స్కోరుకే ఔట్** రెండో వన్డేలో భారత్ 135 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగింది. కోహ్లీ క్రీజులోకి వచ్చిన వెంటనే బౌండరీ బాది రికార్డు అందుకున్నాడు. అయితే ఎక్కువసేపు నిలవలేక ఏడు బంతుల్లో ఒక ఫోర్‌తో ఏడు పరుగులు చేసి జాకబ్ డఫీ బౌలింగ్‌లో విల్ యంగ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అంతకుముందు తొలి వన్డేలో కోహ్లీ 51 బంతుల్లో 74 పరుగులు చేసి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. **మరో రికార్డుపై కోహ్లీ కన్ను** న్యూజిలాండ్‌పై అత్యధిక వన్డే పరుగుల రికార్డుతో పాటు అత్యధిక సెంచరీల ఘనత కూడా కోహ్లీ పేరిటే ఉంది. ఈ జట్టుపై ఇప్పటికే ఏడు వన్డే శతకాలు సాధించాడు. రాబోయే మ్యాచ్‌ల్లో మరిన్ని పరుగులు సాధించి తన రికార్డును మరింత మెరుగుపరుచుకునే అవకాశం ఉంది. మరోసారి తన అసాధారణ ప్రతిభతో ప్రపంచ క్రికెట్‌లో ప్రత్యేక స్థానాన్ని చాటుకున్నాడు విరాట్ కోహ్లీ.

చెలరేగుతున్న భారత పేసర్లు.. విజయ రహస్యం చెప్పిన మోర్నీ మోర్కెల్!



ప్రతి బౌలర్‌కు ప్రత్యేక శిక్షణ.. వ్యక్తిగత సూచనలతో అద్భుత ఫలితాలు..

న్యూజిలాండ్ పర్యటనపై ప్రత్యేక వ్యూహాలు

భారత క్రికెట్ జట్టు పేస్ బౌలింగ్ విభాగం అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంటోంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత పేసర్లు ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేస్తూ జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ విజయాల వెనుక ఉన్న అసలు రహస్యాన్ని భారత బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ వెల్లడించాడు. జట్టులోని ప్రతి బౌలర్‌కు ప్రత్యేకమైన నైపుణ్యాలు ఉంటాయని, అందుకే అందరికీ ఒకే విధమైన సూచనలు ఇవ్వకుండా వ్యక్తిగతంగా మాట్లాడి అవసరమైన సలహాలు ఇస్తున్నామని తెలిపాడు. **ప్రతి బౌలర్‌కు ప్రత్యేక ప్రణాళిక**శిక్షణ సమయంలో, వార్మప్ సెషన్లలో ఒక్కో బౌలర్‌తో విడివిడిగా మాట్లాడటానికి ప్రాధాన్యం ఇస్తానని మోర్కెల్ వివరించాడు. జట్టుగా సమావేశమై మ్యాచ్‌లో ఎదురయ్యే పరిస్థితులపై చర్చిస్తామని, అనంతరం ప్రతి ఆటగాడి సామర్థ్యానికి అనుగుణంగా సూచనలు అందిస్తామని చెప్పాడు. బౌలర్లకు తమ ఆటపై మంచి అవగాహన ఉందని, చిన్న చిన్న అంశాలను సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లడమే తమ బాధ్యతని పేర్కొన్నాడు. **సుదీర్ఘ పర్యటనకు పక్కా ప్రణాళిక**ఒక నెల వ్యవధిలోనే భారత జట్టు 12 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడాల్సి ఉందని మోర్కెల్ తెలిపాడు. ఇందులో 10 పరిమిత ఓవర్ల మ్యాచ్‌లు, రెండు టెస్టులు ఉన్నాయి. ఇలాంటి సుదీర్ఘ పర్యటనల్లో బౌలర్లను సమర్థంగా ఉపయోగించుకోవడం చాలా ముఖ్యమని పేర్కొన్నాడు. విదేశీ గడ్డపై భారత్ పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆశించిన స్థాయిలో ఆడలేకపోయిందని, న్యూజిలాండ్ పర్యటనలో మెరుగైన ప్రదర్శన చేయడంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు వెల్లడించాడు. **పరిస్థితులకు అనుగుణంగా బౌలింగ్** న్యూజిలాండ్‌లోని ఆక్లాండ్ ఈడెన్ పార్క్ మైదానంలో బౌండరీల కొలతలు ప్రత్యేకంగా ఉంటాయి. అలాంటి పరిస్థితుల్లో బౌలర్లు మైదాన కొలతల గురించి ఆందోళన చెందకుండా తమ ప్రణాళికలపై దృష్టి పెట్టాలని సూచించినట్లు మోర్కెల్ చెప్పాడు. పిచ్, వాతావరణం, ఫీల్డింగ్ అమరికలను అంచనా వేసి సరైన ప్రాంతాల్లో బంతులు వేయడం విజయానికి కీలకమని వివరించాడు. భారత బౌలర్లు పరిస్థితులకు చక్కగా అలవాటు పడి తమ వ్యూహాలను సమర్థంగా అమలు చేస్తున్నారని ప్రశంసించాడు. సమష్టి కృషి, వ్యక్తిగత శిక్షణ, పక్కా ప్రణాళికలే భారత పేస్ బౌలింగ్ విజయానికి ప్రధాన కారణాలని మోర్కెల్ అభిప్రాయపడ్డాడు.

బాల్ ట్యాంపరింగ్ వివాదంపై ఉస్మాన్ ఖవాజా సంచలన వ్యాఖ్యలు!

- 2018 శాండ్‌పేపర్ ఉదంతంలో జట్టు మొత్తానికి తెలుసు.. ముగ్గురిపైనే నింద మోపారని వెల్లడి



ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 శాండ్‌పేపర్ వివాదంపై మాజీ క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా సంచలన ఆరోపణలు చేశాడు. దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన టెస్టులో బంతి ఆకారాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్ ఉపయోగించిన ఘటనలో ఆస్ట్రేలియా జట్టు మొత్తానికి తెలిసిన విషయమేనని పేర్కొన్నాడు. కేవలం బ్యాటర్లు, బౌలర్లు మాత్రమే కాకుండా సహాయక సిబ్బందికి కూడా ఈ విషయం తెలుసని తన తాజా ఆత్మకథ లిసబ్రిలిలో వెల్లడించినట్లు తెలిపాడు. **ముందు టెస్టులోనూ శాండ్‌పేపర్ వాడకం!**2018లో దక్షిణాఫ్రికా పర్యటన సందర్భంగా పోర్ట్ ఎలిజబెత్‌లో జరిగిన రెండో టెస్టులోనే బంతి స్వభావాన్ని మార్చేందుకు శాండ్‌పేపర్ ఉపయోగించాలనే చర్చ జరిగిందని ఖవాజా వెల్లడించాడు. ఆ సమయంలో బంతిని స్వింగ్ చేయించేందుకు వివిధ మార్గాలపై జట్టు సభ్యులు చర్చించారని, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్ స్వయంగా శాండ్‌పేపర్ ఉపయోగించేందుకు ముందుకొచ్చాడని పేర్కొన్నాడు. అనంతరం కేప్‌టౌన్ టెస్టులో బెన్‌క్రాఫ్ట్ శాండ్‌పేపర్‌తో బంతిని రుద్దుతున్న దృశ్యాలు కెమెరాలకు చిక్కడంతో ఈ వివాదం ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. **ముగ్గురిపైనే చర్యలు.. ఖవాజా ప్రశ్నలు**ఈ ఘటనపై క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించిన విచారణలో అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్, కామెరూన్ బెన్‌క్రాఫ్ట్‌లకే ప్రధాన బాధ్యత ఉందని తేల్చింది. స్మిత్, వార్నర్‌లపై ఏడాది నిషేధం విధించగా, బెన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిది నెలల నిషేధం విధించింది. అయితే జట్టు మొత్తానికి బాధ్యత ఉందని తాను అప్పుడే చెప్పానని ఖవాజా పేర్కొన్నాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో అందరూ సమష్టిగా బాధ్యత తీసుకోవాలని సూచించినా, చివరకు ముగ్గురిపైనే నింద పడిందని ఆవేదన వ్యక్తం చేశాడు. **విచారణలో తనను ఎందుకు పిలవలేదు?**కేప్‌టౌన్ టెస్టులో బెన్‌క్రాఫ్ట్ పక్కనే కూర్చున్నప్పటికీ క్రికెట్ ఆస్ట్రేలియా విచారణ అధికారులు తనను ఒక్కసారి కూడా ప్రశ్నించలేదని ఖవాజా వెల్లడించాడు. తనకు తెలిసిన విషయాలు చెప్పేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విచారణకు పిలవకుండానే శిక్షలు ఖరారు చేశారని పేర్కొన్నాడు. ఎనిమిదేళ్ల తర్వాత కూడా అసలు విషయాలు బయటకు రాకపోవడంతో ఇప్పుడు మాట్లాడాల్సి వచ్చిందని తెలిపాడు. **క్రికెట్ ఆస్ట్రేలియా స్పందన**ఖవాజా ఆరోపణలపై క్రికెట్ ఆస్ట్రేలియా స్పందిస్తూ, 2018లో నిర్వహించిన విచారణ ఫలితాలపై తమకు ఇప్పటికీ విశ్వాసం ఉందని ప్రకటించింది. అందుబాటులోకి వచ్చిన సమాచారాన్ని పరిశీలించామని, కొత్త ఆధారాలు అందితే వాటిని కూడా పరిగణనలోకి తీసుకుంటామని స్పష్టం చేసింది. మరోవైపు అప్పటి ఆస్ట్రేలియా కోచ్ డారెన్ లెమన్ కూడా జట్టులోని అందరికీ ఈ విషయం తెలుసన్న ఖవాజా వాదనతో విభేదించాడు. ఎనిమిదేళ్ల క్రితం ముగిసినట్లు భావించిన శాండ్‌పేపర్ వివాదం ఖవాజా తాజా వ్యాఖ్యలతో మరోసారి క్రికెట్ ప్రపంచంలో చర్చనీయాంశంగా మారింది. అసలు ఆ ఘటనలో ఎంతమందికి భాగస్వామ్యం ఉంది? విచారణలో అన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయా? అన్న ప్రశ్నలు మళ్లీ తెరపైకి వచ్చాయి.

న్యూజిలాండ్‌తో టెస్టుకు రిషభ్ పంత్ రెడీ!

- గాయం నుంచి కోలుకున్న టీమిండియా వికెట్ కీపర్.. తొలి టెస్టుకు అందుబాటులోకి వచ్చే అవకాశం



టీమిండియా స్టార్ వికెట్ కీపర్, బ్యాటర్ రిషభ్ పంత్ న్యూజిలాండ్‌తో జరగనున్న టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. ఇటీవల ఇరానీ కప్ సందర్భంగా ఎడమ వైపు కండరాల గాయానికి గురైన పంత్ బెంగళూరులోని బీసీసీఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో చికిత్స, పునరావాస శిక్షణ పొందుతున్నాడు. **నెట్స్‌లో బ్యాటింగ్ సాధన**గాయం నుంచి కోలుకుంటున్న పంత్ ఇటీవల నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఎలాంటి అసౌకర్యం లేకుండా బ్యాటింగ్ చేస్తూ కనిపించాడు. దీంతో అతడు త్వరలోనే పూర్తి ఫిట్‌నెస్ సాధిస్తాడనే ఆశలు వ్యక్తమవుతున్నాయి. నవంబర్ 9న ఫిట్‌నెస్ పరీక్షకు హాజరుకానున్నట్లు సమాచారం. అందులో ఉత్తీర్ణుడైతే న్యూజిలాండ్‌కు బయలుదేరనున్నాడు. **నవంబర్ 19 నుంచి తొలి టెస్టు**భారత్, న్యూజిలాండ్ మధ్య రెండు టెస్టుల సిరీస్ జరగనుంది. తొలి టెస్టు నవంబర్ 19 నుంచి వెల్లింగ్టన్‌లో ప్రారంభం కానుంది. పంత్ అందుబాటులోకి వస్తే భారత జట్టు బ్యాటింగ్‌తోపాటు వికెట్ కీపింగ్ విభాగానికి బలం చేకూరనుంది. అయితే తుది నిర్ణయం ఫిట్‌నెస్ పరీక్ష అనంతరమే వెలువడనుంది.

జనవరి 23న నీరజ్‌పెటిస్ బాక్సింగ్ సమరం



భారత్ వేదికగా వచ్చే ఏడాది జనవరి 23న స్టార్ బాక్సర్ నీరజ్ గోయట్, యూఎఫ్‌సీ మాజీ ఛాంపియన్ ఆంథోనీ 'షోటైమ్' పెటిస్ తలపడనున్నారు. ఆరు రౌండ్ల సూపర్ వెల్టర్‌వెయిట్ విభాగంలో ఈ పోటీ జరగనుంది. హైదరాబాద్, విశాఖపట్నం, చెన్నై నగరాలు ఆతిథ్యం కోసం పోటీలో ఉన్నాయి. శుక్రవారం హైదరాబాద్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఇద్దరు బాక్సర్లు తొలిసారి ముఖాముఖిగా కలుసుకున్నారు. ఎంవీపీ సహ వ్యవస్థాపకుడు జేక్ పాల్ వీడియో సందేశంలో చెన్నైలో పోటీ నిర్వహించాలని ఆకాంక్షించారు.

న్యూజిలాండ్ 134 పరుగులకే ఆలౌట్

• గుర్నూర్ బ్రార్‌కు నాలుగు వికెట్లు • వర్షం కారణంగా డీఎల్ఎస్ పద్ధతిలో భారత్‌కు 4 పరుగుల విజయం





హైదరాబాద్: న్యూజిలాండ్‌తో వెల్లింగ్టన్‌లో జరిగిన రెండో వన్డేలో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ (డీఎల్ఎస్) పద్ధతిలో నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. వర్షం కారణంగా ఆలస్యంగా ప్రారంభమైన ఈ మ్యాచ్ 47 ఓవర్లకు కుదించారు. తొలుత టాస్ గెలిచిన భారత్ బౌలింగ్ ఎంచుకోగా, భారత బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేసి కివీస్‌ను 41 ఓవర్లలో 134 పరుగులకే కట్టడి చేశారు. డారిల్ మిచెల్ (55) అర్ధశతకంతో రాణించగా, మిగతా బ్యాటర్లు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. భారత బౌలర్లలో గుర్నూర్ బ్రార్ నాలుగు వికెట్లతో సత్తా చాటగా, అర్ష్‌దీప్ సింగ్, ఆకిబ్ నబీ కీలక వికెట్లు పడగొట్టారు. 135 పరుగుల స్వల్ప లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్‌కు ఆరంభం నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. శుభ్‌మన్ గిల్ పరుగులేమీ చేయకుండా వెనుదిరగగా, విరాట్ కోహ్లీ ఏడు పరుగులకే ఔటయ్యాడు. రోహిత్ శర్మ 23 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. వరుసగా వికెట్లు పడటంతో భారత్ కష్టాల్లో పడింది. ఈ సమయంలో కేఎల్ రాహుల్ (26) జట్టును ఆదుకునే ప్రయత్నం చేశాడు. అయితే 26 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసిన దశలో వర్షం మళ్లీ అంతరాయం కలిగించింది. అప్పటికి భారత్ డీఎల్ఎస్ పద్ధతిలో నిర్దేశిత పార స్కోరు 109 పరుగులకంటే నాలుగు పరుగులు ముందుంది. వర్షం తగ్గకపోవడంతో మ్యాచ్ కొనసాగించడం సాధ్యం కాలేదు. దీంతో డీఎల్ఎస్ నిబంధనల ప్రకారం భారత్ నాలుగు పరుగుల తేడాతో విజేతగా నిలిచింది

చిరంజీవి 'కాకా'పై పుకార్లకు చెక్..

సంక్రాంతికి రిలీజ్ పక్కా: కోన వెంకట్



మెగాస్టార్ చిరంజీవి కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం 'కాకా' విడుదలపై గత కొద్దిరోజులుగా నెలకొన్న సందిగ్ధతకు ప్రముఖ రచయిత కోన వెంకట్ తనదైన శైలిలో తెరదించారు. సినిమా సంక్రాంతికి రావడం లేదంటూ వస్తున్న వదంతులను ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఓ ఘాటైన పోస్ట్ చేశారు."'కాకా' సినిమాపై వస్తున్న అన్ని పుకార్లకు, నిరాధార కథనాలకు ఇక సెలవు. మిమ్మల్ని నిరాశపరుస్తున్నందుకు క్షమించండి, కానీ మేము జనవరి 13న ల్యాండ్ అవుతున్నాం. సంక్రాంతికి 'కాకా' వస్తున్నాడు, అసలైన పండగ తెస్తున్నాడు" అని కోన వెంకట్ తన పోస్టులో పేర్కొన్నారు. ఈ ఒక్క ప్రకటనతో సినిమా విడుదల తేదీపై ఉన్న అనుమానాలకు ఆయన పూర్తిస్థాయిలో చెక్ పెట్టారు. చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ సారథ్యంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంలో అనశ్వర రాజన్, నివేదా పేతురాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. చిత్రబృందం ఒకేసారి చిత్రీకరణ, డబ్బింగ్ పనులను సమాంతరంగా జరుపుతూ సినిమాను వేగంగా పూర్తి చేస్తోంది. ఇందుకు సంబంధించిన ఓ వీడియోను కూడా పంచుకుని, పనులు ఎంత వేగంగా సాగుతున్నాయో తెలియజేసింది.

వచ్చే ఏడాది సంక్రాంతి బరి హోరాహోరీగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయి. ఇప్పటికే వెంకటేశ్, కల్యాణ్ రామ్ నటిస్తున్న చిత్రాన్ని అనిల్ రావిపూడి దర్శకత్వంలో జనవరి 12న విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు సూపర్ స్టార్ రజినీకాంత్ 'ధర్మన్' సినిమాతో పాటు మరికొన్ని చిత్రాలు కూడా ఇదే పండక్కి పోటీ పడనున్నాయి. ఈ నేపథ్యంలో 'కాకా' రాకను చిత్రబృందం ధృవీకరించడం ఇండస్ట్రీలో ఆసక్తిని రేకెత్తిస్తోంది

కీరవాణి ఇంట శుభకార్యం..

ఘనంగా కుమారుడి నిశ్చితార్థం!



టాలీవుడ్‌లో మరోసారి పెళ్లి బాజాలు మోగబోతున్నాయి. ఆస్కార్ విజేత, ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం. కీరవాణి కుటుంబంలో శుభకార్యం జరిగింది. ఆయన పెద్ద కుమారుడు, యువ గాయకుడు, సంగీత దర్శకుడు కాలభైరవ వైవాహిక జీవితంలోకి అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. 'బలగం' సినిమాతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ హీరోయిన్ కావ్య కల్యాణ్‌రామ్‌తో ఆయన నిశ్చితార్థం జరిగింది. అత్యంత సన్నిహితులు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ వేడుకను నిరాడంబరంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.ఈ నిశ్చితార్థ వేడుకకు ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి, ఆయన భార్య రమా రాజమౌళి హాజరై కాబోయే వధూవరులను ఆశీర్వదించారు. సంప్రదాయ దుస్తుల్లో కాలభైరవ, కావ్య ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఎంతో ప్రైవేట్‌గా జరిగిన ఈ వేడుకకు సంబంధించిన చిత్రాలు బయటకు రావడంతో అభిమానులు, సినీ ప్రముఖులు నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.కాలభైరవ తన తండ్రి బాటలో సంగీత ప్రపంచంలోకి అడుగుపెట్టి గాయకుడిగా, సంగీత దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. మరోవైపు కావ్య కల్యాణ్‌రామ్ బాలనటిగా కెరీర్ ప్రారంభించి, 'మసూద', 'బలగం' వంటి చిత్రాలతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. ముఖ్యంగా 'బలగం' చిత్రంలోని ఆమె నటనకు మంచి ప్రశంసలు దక్కాయి. ఇరు కుటుంబాల అంగీకారంతో జరగనున్న వీరి వివాహాన్ని డిసెంబర్‌లో ఘనంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పెళ్లి తేదీ, వేదిక వంటి పూర్తి వివరాలు త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. కాగా, ఇటీవలే సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ తన ప్రేయసితో నిశ్చితార్థం చేసుకున్నారు. హీరో తేజ సజ్జా కూడా త్వరలో పెళ్లి చేసుకోబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు కాలభైరవ, కావ్యల పెళ్లి వార్తతో టాలీవుడ్‌లో పెళ్లిళ్ల సందడి నెలకొంది.



'రామాయణ'పై రకుల్ ప్రీత్ సింగ్ భావోద్వేగం

బాలీవుడ్ దర్శకుడు నితీశ్ తివారీ ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించిన 'రామాయణ' చిత్రం నవంబర్ 6న విడుదలై మంచి ప్రేక్షకాదరణ పొందుతోంది. ఈ సినిమాలో కీలకమైన శూర్పణఖ పాత్రను నటి రకుల్ ప్రీత్ సింగ్ పోషించారు. తాజాగా ఈ పాత్రలో నటించడంపై తన అనుభవాలను, సంతోషాన్ని ఆమె సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు."శూర్పణఖ పాత్ర పోషించడం నా జీవితంలో ఒక ప్రత్యేకమైన ప్రయాణం. భారతీయ సంస్కృతిలో భాగమైన రామాయణాన్ని ఇంత భారీ స్థాయిలో వెండితెరపై ఆవిష్కరించడం అద్భుతమైన అనుభూతినిచ్చింది" అని రకుల్ పేర్కొన్నారు. ఈ గొప్ప ఆలోచనను కార్యరూపంలో పెట్టిన దర్శకుడు నితీశ్ తివారీ, నిర్మాత నమిత్ మల్హోత్రాకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచానికి భారత్ నుంచి ఓ అద్భుతమైన చిత్రాన్ని అందించాలన్న వారి తపన తనకు స్ఫూర్తినిచ్చిందని వివరించారు.ఈ సినిమాలో తన సహనటులైన రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్, రవిదూబే, కాజల్ అగర్వాల్‌తో పాటు చిత్ర యూనిట్ మొత్తానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా, రోజూ నాలుగు గంటల పాటు శ్రమించి తనను శూర్పణఖగా సిద్ధం చేసిన కాస్ట్యూమ్ బృందాల కృషిని ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇది కేవలం ఒక సినిమా మాత్రమే కాదని, ఒక భారతీయురాలిగా తాను ఎంతో గర్వపడే క్షణం అని రకుల్ తన పోస్టులో ఉద్వేగంగా రాసుకొచ్చారు.

సురేఖ వాణి ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ హ్యాక్..

ప్రైవేట్ కంటెంట్ వైరల్ కావడంతో నటి ఆగ్రహం!



ప్రముఖ తెలుగు నటి సురేఖ వాణి సోషల్ మీడియా ఖాతా హ్యాకింగ్‌కు గురైంది. ఆమె ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌ను హ్యాక్ చేసిన కొందరు దుండగులు, ఆమెకు సంబంధించిన వ్యక్తిగత కంటెంట్‌ను అన్‌లైన్‌లో సర్క్యులేట్ చేయడంతో ఈ విషయం కలకలం రేపింది. ఈ అనూహ్య పరిణామంపై సురేఖ వాణి తీవ్రంగా స్పందిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.తన సోషల్ మీడియా ఖాతా హ్యాక్ అయిందని, దీన్ని ఆసరాగా చేసుకుని కొందరు తన ప్రైవేట్ కంటెంట్‌ను దుర్వినియోగం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం వ్యూస్, లైక్స్ కోసం బాధ్యతారహితంగా ప్రవర్తించవద్దని మీడియా సంస్థలకు, యూట్యూబ్ ఛానెళ్లకు, మీమ్ పేజీలకు ఆమె సూచించారు. తన వ్యక్తిగత కంటెంట్‌ను షేర్ చేయడం లేదా రీపోస్ట్ చేయడం వెంటనే ఆపేయాలని స్పష్టం చేశారు.ఇది తన వ్యక్తిగత గౌరవానికి సంబంధించిన సున్నితమైన విషయమని, దీన్ని ఉపేక్షించే ప్రసక్తే లేదని సురేఖ వాణి స్పష్టం చేశారు. తన హెచ్చరికలను బేఖాతరు చేసి ఎవరైనా ప్రైవేట్ కంటెంట్‌ను ప్రచారం చేస్తే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ మేరకు సదరు కంటెంట్‌ను తక్షణమే తొలగించాలని, తన ప్రైవసీని గౌరవించాలని ఆమె అందరికీ విజ్ఞప్తి చేశారు.

పదేళ్ల వయసులోనే గొప్పగా ఊహించుకున్నా..



ప్రముఖ మలయాళీ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్ గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు. అందం, అభినయంతో.. అద్భుతమైన నటనతో ఆడియన్స్ ను ఆకట్టుకుంటూ విపరీతమైన ప్రజాధారణ సొంతం చేసుకుంది . మలయాళం ప్రేమమ్ సినిమాతో ఇటు తెలుగు ప్రేక్షకులను కూడా పలకరించిన ఈమె.. తొలిసారి త్రివిక్రమ్ దర్శకత్వంలో సమంత, నితిన్ కాంబినేషన్లో వచ్చిన 'అ ఆ' చిత్రంలో సెకండ్ హీరోయిన్ గా నటించి, తన అద్భుతమైన నటనతో ఆడియన్స్ లో అటెన్షన్ క్రియేట్ చేసింది. ఆ తర్వాత శర్వానంద్ హీరోగా నటించిన 'శతమానం భవతి' సినిమాతో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది అనుపమ. ూశ్రీంశీ =ష్ణఎ – 'వారణాసి' చేస్తూ ఈ ప్రయోగం ఎందుకు పీసీ? ఆ తర్వాత పలు చిత్రాలు చేసినా ఈమెకు పెద్దగా సక్సెస్ రాకపోవడంతో కొంతకాలం ఇండస్ట్రీకి బ్రేక్ ఇచ్చి.. మళ్లీ రీ ఎంట్రీ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే రీ ఎంట్రీలో భాగంగా గ్లామర్ తో ఆకట్టుకోవడమే కాకుండా బోల్డ్ పాత్రలు కూడా చేసి మెప్పించింది అనుపమ. అలాంటి ఈమె ఇటీవల కిష్కింధపురి, పరదా, బైసన్ వంటి చిత్రాలలో నటించింది. సాధారణంగా ఇన్ని రోజులు రూమర్స్ కి దూరంగా ఉన్న అనుపమ పరమేశ్వరన్.. బైసన్ సినిమా సమయంలోనే ఆ చిత్ర హీరో, ప్రముఖ హీరో కొడుకు, యంగ్ హీరోతో ప్రేమలో పడినట్లు, ఆ తర్వాత ఏమైందో తెలియదు కానీ ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వార్తలు వినిపించిన విషయం తెలిసిందే. అయితే ఆ రూమర్లపై అనుపమ పరమేశ్వరన్ స్పందించలేదు. కానీ తన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా రెండేళ్ల పాటు తాను టాక్సిక్ రిలేషన్ లో ఉన్నాను అని చెప్పి అందరిని ఆశ్చర్యపరిచింది. ప్రేమ అంటే ఒకరి స్వతంత్రాన్ని లాగేసుకోవడం కాదు అని చెప్పిన అనుపమ.. రెండేళ్లపాటు తాను నరకం చూసానని చెప్పుకొచ్చింది. అంతేకాదు తాను ప్రేమలో పడకముందు పెళ్లి చేసుకొని,చాలామంది పిల్లలను కణాలని కలలు కన్నట్లు చెప్పుకొచ్చిన ఈమె.. అతడితో రిలేషన్ బ్రేకప్ తర్వాత అసలు ప్రేమ, పెళ్లి , పిల్లలు అంటేనే భయమేస్తోంది అంటూ ఆవేదన వ్యక్తం చేసింది. మె.. ఇటీవలే క్రేజీ కల్యాణం సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే ఇప్పుడు మరోసారి శర్వానంద్ తో కలిసి భోగి సినిమాలో నటిస్తోంది. ఇదిలా ఉండగా.. అనుపమ సోషల్ మీడియాలో ఎంత యాక్టివ్ గా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం తన సినిమా షూటింగ్ లతో బిజీగా ఉంటూనే .. ఇటు ఖాళీ సమయం దొరికితే చాలు పలు రీల్స్ చేస్తూ సందడి చేస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా షేర్ చేసిన ఒక వీడియో సోషల్ మీడియాలో ఆకట్టుకుంటుంది. అద్భుతం ఆవిష్కారం సూర్య, భూమిక కాంబినేషన్లో వచ్చిన నువ్వు నేను ప్రేమ సినిమాలోని "ప్రేమించే ప్రేమవా" అనే మ్యూజిక్ ను షేర్ చేస్తూ.. ఒక గేటు పట్టుకొని సరదాగా ఆ మ్యూజిక్ ని ఫీల్ అవుతున్నట్లు ఆ వీడియోని షేర్ చేసింది. పైగా ఈ వీడియోకి క్యాప్షన్ గా.."పదేళ్ల వయసులోనే నేను, సన్ మ్యూజిక్ కి అతుక్కుపోయి.. ఈ పాటను పదేపదే వింటూ ప్రేమ, శృంగారం ఎలా ఉంటాయో ఊహించుకొనే దాన్ని" అంటూ చెప్పుకొచ్చింది . మొత్తానికైతే ఈ క్యాప్షన్ కాస్త వైరల్ కావడంతో ఇది చూసిన నెటిజన్స్.. పదేళ్ల వయసులోనే ఎన్నో ఊహించుకున్న ఈమె.. ఇప్పుడు యుక్త వయసుకు వచ్చాక అతడి కారణంగా ప్రేమ అంటేనే భయపడే స్టేజ్ కి చేరుకుందా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అనుపమ షేర్ చేసిన ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at SRI VENKATESWARA PRINTING SOLUTIONS, peerzadi guda, GHMC, medchal malkaj giri AND PUBLICATIONS, , Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONSContact No : 9440032006. MAIL ID : prajavaani006@gmail.comepaper.prajavaani.net